Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్


## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. రిపోర్టర్లుగా అపాయింట్మెంట్ అయిన తర్వాత వారికి లైన్ అకౌంట్ కూడా ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9959479375



సంపుటి : 01 సంచిక : 65 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 05-3-2025 పేజీలు : 12 వెల : 2/-


## ఫైనల్ చేరిన భారత్.. సెమీస్‌లో




# ఆస్ట్రేలియాపై ఘన విజయం

**ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీఫైనల్లో టీమిండియా ఆస్ట్రేలియాపై ఘన విజయం సాధించింది. 265 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత జట్టు 48 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. విరాట్ కోహ్లీ 84 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో బెన్ ద్వార్షిస్‌కు క్యాచ్ ఇచ్చాడు. విరాట్ కాకుండా అక్షర్ పటేల్ 27, శ్రేయాస్ అయ్యర్ 45, కెప్టెన్ రోహిత్ శర్మ 28 పరుగులు చేయగా, శుభ్మాన్ గిల్ 8 పరుగులు చేసి ఔటయ్యాడు. ఛాంపియన్స్ ట్రోఫీ తొలి సెమీఫైనల్లో టీమిండియా ఆస్ట్రేలియాపై 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో ఆదివారం జరగనున్న ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 ఫైనల్‌కు చేరుకుంది. 265 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత జట్టు 48 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. విరాట్ కోహ్లీ 84 పరుగులు చేసి ఔటయ్యాడు. ఆడమ్ జంపా బౌలింగ్‌లో బెన్ ద్వార్షిస్‌కు క్యాచ్ ఇచ్చాడు. విరాట్ కాకుండా కేఎల్ రాహుల్ 42, హార్దిక్ పాండ్యా 28, అక్షర్ పటేల్ 27, శ్రేయాస్ అయ్యర్ 45, కెప్టెన్ రోహిత్ శర్మ 28 పరుగులు చేయగా, శుభ్మాన్ గిల్ 8 పరుగులు చేసి ఔటయ్యాడు. అక్షర్ ను నాథన్ ఎల్లిస్ బౌలింగ్ లో బౌల్డ్ చేయగా, శ్రేయాస్ ను ఆడమ్ జంపా బౌలింగ్ లో బౌల్డ్ చేశాడు. కొన్నోలీ బౌలింగ్‌లో రోహిత్ కూపర్ ఎల్బీగా వెనుదిరిగాడు.**

అంతకుముందు ఈ మ్యాచ్‌లో ఆస్ట్రేలియా టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. ఆ జట్టు 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్ అయింది. కెప్టెన్ స్టీవ్ స్మిత్ 96 బంతుల్లో 73 పరుగులు చేశాడు. అలెక్స్ కారీ 61 పరుగులు, ట్రావిస్ హెడ్ 39 పరుగులు చేశారు. భారత్ తరపున మహ్మద్ షమీ 3 వికెట్లు పడగొట్టాడు. రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి చెరో 2-2 వికెట్లు పడగొట్టారు. దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో, భారత జట్టు 14 సంవత్సరాల తర్వాత ఐసీసీ టోర్నమెంట్ నాకౌట్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాను ఓడించడంలో విజయం సాధించింది. 2011 ప్రపంచ కప్ క్వార్టర్ ఫైనల్స్‌లో, టీం ఇండియా ఆస్ట్రేలియాను ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఆ తర్వాత టైటిల్‌ను కూడా గెలుచుకుంది. ఈసారి టీం ఇండియా టైటిల్ కు దగ్గరగా వచ్చి సెమీఫైనల్లో ఆస్ట్రేలియాను టోర్నమెంట్ నుంచి బయటకు పంపింది.మార్చి 4, మంగళవారం జరిగిన ఈ తొలి సెమీ-ఫైనల్‌లో, ఆస్ట్రేలియా తన బలంలో సగం ఉన్నప్పటికీ బలమైన ప్రదర్శన ఇచ్చింది. ఇప్పటికే చాలా మంది ఆటగాళ్లను కోల్పోయిన ఆస్ట్రేలియా జట్టు, 21 ఏళ్ల కొత్త ఆల్ రౌండర్ కూపర్ కొన్నోలీతో వచ్చింది. కానీ, అతను ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. కానీ మరోవైపు, భారతదేశానికి అతిపెద్ద ముప్పుగా నిరూపించుకుంటున్న ట్రావిస్ హెడ్, దూకుడుగా బ్యాటింగ్ చేయడంతో మళ్ళీ ఇబ్బందుల్లోకి నెట్టాడు. కానీ, వరుణ్ చక్రవర్తి ఇక్కడ కూడా తన మాయాజాలం చూపించి అతన్ని తిరిగి పెవిలియన్‌కు పంపాడు.ఆ తర్వాత, కెప్టెన్ స్టీవ్ స్మిత్ అద్భుతమైన హాఫ్ సెంచరీ ఇన్నింగ్స్ ఆడాడు. కానీ, అతను సెంచరీ సాధించకముందే షమీ అతనిని బౌల్డ్ చేసి భారత్‌ను తిరిగి జట్టులోకి తీసుకొచ్చాడు. ఆస్ట్రేలియా భారీ స్కోరు ఆశలను దెబ్బతీశాడు. చివరికి, అలెక్స్ కారీ మరోసారి వేగవంతమైన ఇన్నింగ్స్ ఆడి 61 పరుగులు చేశాడు. కానీ 48వ ఓవర్లో, శ్రేయాస్ అయ్యర్ అతన్ని రనౌట్ చేశాడు. తద్వారా ఆస్ట్రేలియా స్కోరుకు 15-20 అదనపు పరుగులు జోడించబడే అవకాశం ముగిసింది. టీం ఇండియా తరపున షమీ 3 వికెట్లు పడగొట్టగా, రవీంద్ర జడేజా, వరుణ్ చక్రవర్తి తలా 2 వికెట్లు పడగొట్టారు. కెప్టెన్ రోహిత్ శర్మ కూడా టీం ఇండియా తరపున త్వరగా ఆరంభించాడు. కానీ, ఆస్ట్రేలియా వరుసగా రెండు ఓవర్లలో

మిగతా 2లో

# ఈ నెల 6న రాష్ట్ర మంత్రివర్గ సమావేశం



**హైదరాబాద్:** రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 6వ తేదీన జరుగనుంది. సచివాలయంలో మధ్యాహ్నం 2 గంటలకు సిఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశం కానుంది. బిసి రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. రెండో దశ సమగ్ర కులగణనకు మంత్రిమండలి ఆమోదించను న్నట్టుగా సమాచారం. బిసిలకు విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చే అంశంపై చర్చించి నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. జస్టిస్ షమీమ్ అఖ్తర్ కమి షన్ సిఫార్సుల్లో మూడింటిని ఇప్పటికే ఆమోదించిన కేబినెట్ ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి చర్చించనుంది. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం బిల్లుపై చర్చించే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. బిసి రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు జరపాలి, బడ్జెట్ సమావేశాల్లో ఏయే బిల్లులు ప్రవేశపెట్టాలా అన్న విషయంపై ఈ కేబినెట్‌లో స్పష్టత రానుంది. వీటితో పాటు ఇటీవల ముఖ్యమంత్రి ఢిల్లీలో ప్రధానితో సమావేశం, ఎపితో ఉన్న నీటి వివాదంపై అనుసరించాల్సిన వ్యూహం కూడా చర్చకు వచ్చే అవకాశం ఉన్నట్టుగా తెలిసింది. అదే విధంగా ఈనెల 8వ తేదీన మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు లబ్ధి చేకూరేలా మరిన్ని కొత్త పథకాలు తీసుకు రానున్నట్టు గా తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఆయా పథకాలపై కూడా ఈ భేటీలో చర్చించనున్నట్టుగా సమాచారం.

# ఆ ఇద్దరూ రెండో ప్రాధాన్యత ఓటు అవసరం లేకుండా గెలిచారు: సీఎం చంద్రబాబు

- రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లోనూ కూటమి అభ్యర్థుల విజయం
- టీడీపీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సభ
- మరోసారి చరిత్ర సృష్టించామన్న చంద్రబాబు
- ఇంత మెజారిటీ తానెప్పుడూ చూడలేదని వెల్లడి
- కలిసి పనిచేస్తే ఇలాంటి అనూహ్య ఫలితాలే వస్తాయని స్పష్టీకరణ



**అమరావతి:** ఏపీలో ఇటీవల నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో రెండు చోట్ల కూటమి బలపరిచిన అభ్యర్థులే గెలిచారు. ఈ నేపథ్యంలో, మంగళగిరిలోని టీడీపీ ప్రధాన కార్యాలయంలో విజయోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, ఇతర కూటమి నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు ప్రసంగిస్తూ, ఐకమత్యంతో పనిచేస్తే ఎలాంటి ఫలితాలు వస్తాయో చెప్పడానికి ఈ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఫలితాలే నిదర్శనం అని చెప్పారు. "ఇవాళ ఎన్డీయే తరపున విజయోత్సవాలు చేసుకుంటున్నాం. ఏ ఎన్నికలకు ఆ ఎన్నికలే చరిత్ర తిరగరాస్తున్నాం. 2024 ఎన్నికలే చూసుకుంటే... 57 శాతం ఓట్లతో 93 శాతం స్ట్రయిక్ రేట్ సాధించాం... అదొక చరిత్ర. 9 నెలల తర్వాత ఇవాళ చూస్తే... రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాల్లో మనం పోటీ చేస్తే... రెండూ గెలిచాం... ఇది కూడా ఒక చరిత్ర.

మిగతా 2లో




# గ్రాడ్యుయేట్స్ ఫెయిల్యూర్! విద్యావంతుల ఓట్లన్నీ ఫసక్

- సరిగ్గా ఓటు వేయలేని పట్టభద్రులు, ఉపాధ్యాయులు
- బాక్స్‌ల నుంచి పది శాతానికి పైగా చెల్లని ఓట్లు
- గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 27,671 చెల్లని ఓట్లు
- కరీంనగర్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 879 ఫెయిల్
- నల్లగొండలో టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 492 వేస్ట్

# బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిరాయింపు కేసు... తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు



- అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు నోటీసులు
- మార్చి 22లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశం
- తదుపరి విచారణ మార్చి 25కి వాయిదా

**హైదరాబాద్:** పార్టీ ఫిరాయించి కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్ ను ఈరోజు సుప్రీంకోర్టు విచారించింది. రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. మార్చి 22లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. తదుపరి విచారణను మార్చి 25కి వాయిదా వేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం ఈ పిటిషన్ ను విచారించింది. విచారణ సందర్భంగా జస్టిస్ గవాయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్య విధానాలకు సరైన సమయం అవసరమని వ్యాఖ్యానించారు. మీరు నిర్ణయం తీసుకోవడానికి ఎంత సమయం కావాలో చెప్పాలని అన్నారు. రీజనబుల్ టైమ్ అంటే ప్రస్తుత అసెంబ్లీ కాల పరిమితి ముగిసేంతవరకా? అని ప్రశ్నించారు.




# పని ప్రదేశాల్లో పాలివ్వడాన్ని అవమానంగా చూడొద్దు : సుప్రీం కోర్టు

**న్యూఢిల్లీ :** పని ప్రదేశాల్లో తల్లి తన బిడ్డకు పాలివ్వడం తప్పేమీ కాదని సుప్రీం కోర్టు పేర్కొంది. మహిళల గౌరవానికి భంగం కలిగించే పద్ధతులను త్యజించాలని స్పష్టం చేసింది. పాలిచ్చే తల్లులకు తమ బిడ్డ సంరక్షణలో అది భాగమని, దాన్ని అందరూ గౌరవించాలని పేర్కొంది. అది వారి హక్కు కూడా కాబట్టి బహిరంగ ప్రదేశాల్లో , పని ప్రదేశాల్లో తల్లి బిడ్డకు పాలివ్వడాన్ని తప్పు పట్టొద్దని ధర్మాసనం వెల్లడించింది. ఈమేరకు ప్రభుత్వ స్థలాల్లో, భవనాల్లో చైల్డ్‌కేర్ గదుల ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సలహాలపై చర్యలు తీసుకోవాలని రాష్ట్రాలను కేంద్ర పాలిత ప్రాంతాలను కోరుతూ దాఖలైన పిటిసన్లపై జస్టిస్‌లు బివి నాగరత్న, పీబీ వరలే లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పుని వెలువరించింది. అంతేకాదు ఇలా బహిరంగ ప్రదేశాల్లోనూ, పని ప్రదేశాల్లోనూ తల్లి పాలివ్వ డాన్ని అవమానకరంగా చూస్తే మహిళలు అనవసరమైన ఒత్తిడి లేదా బెదిరింపులకు గురవుతారంటూ యూఎన్ నివేదికను వెల్లడించింది. అలాగే తల్లిపాలిచ్చే హక్కును గురించి కూడా స్పష్టం చేసింది. ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21

మిగతా 2లో

## ప్రముఖ సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం




## సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని చూసి ఊసరవెల్లి సైతం ఉరేసుకునే పరిస్థితి

- హరీశ్‌రావు

## ఈనెల 20వ తేదీలోగా నామినేటెడ్ పోస్టుల భర్తీ



# గ్రాడ్యుయేట్స్ ఫెయిల్యూర్! విద్యావంతుల ఓట్లన్నీ ఫసక్

**కరీంనగర్ :** పెద్దల సభకు సభ్యులను ఎన్నుకోవడానికి రాజ్యాంగం విద్యావంతులకు, ఉపాధ్యాయులకు ప్రత్యేక అవకాశం ఇచ్చింది. అందులో భాగంగా ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలను ఏర్పాటు చేసి ఆయా నియోజకవర్గాల నుంచి ఎమ్మెల్సీలను ఎన్నుకుంటారు. పట్టభద్రుల నియోజకవర్గం నుంచి డిగ్రీ పూర్తయిన వారు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి ఉపాధ్యాయులు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారు. అయితే.. ఈమధ్య కాలంలో ఈ రెండు నియోజకవర్గాల నుంచి చెల్లని ఓట్లు అధికంగా కనిపించడంతో పలువురు ఆశ్చర్యపోతున్నారు. వీళ్లు విద్యావంతులా? అని ముక్కు మీద వేళ్లు వేసుకుంటున్నారు. నిజంగా డిగ్రీ పాస్ అయ్యారా? అనే సందేహాలు చాలా మంది నుంచి వినిపిస్తున్నాయి. అలాగే.. కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లో 879 చెల్లని ఓట్లున్నాయి. నల్లగొండ-వరంగల్-మెదక్ టీచర్ ఎమ్మెల్సీ కౌంటింగ్‌లోనూ 492 ఓట్లు ఫెయిల్ అయ్యాయి. కొంతమంది ఉపాధ్యాయులు కూడా అవగాహన లోపంతో ఓటేసినట్లు తెలుస్తోంది.

**సాధారణ ఓటింగ్ కంటే డిఫారెంట్..** శాసనసభ ఎన్నికల్లో ఈవీఎం వినియోగిస్తుంటారు. కాబట్టి పెద్ద సమస్య లేదు. మండలి ఎన్నికల్లో ఓటింగ్ వేయడం డిఫారెంట్. కౌంటింగ్ కేంద్రంలో ఉన్న పెన్ను తీసుకుని అభ్యర్థికి ఎదురుగా ఉన్న బాక్సులో 1, 2, 3 అంకెలు వేయాలి. ఒకవేళ రోమన్ అంకెలు వేసినా.. బ్యాలెట్‌పై ఏమైనా రాసినా ఆ ఓటు చెల్లదు. ఈ ఓటింగ్ ఎలా వేయాలనేదానిపై అభ్యర్థులు ఒకవైపు, అధికారులు మరోవైపు ప్రచారం చేస్తునే ఉన్నారు.

**పెద్ద మొత్తంలో చెల్లని ఓట్లు..** ఈ సారి జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో పెద్ద మొత్తంలో చెల్లని ఓట్లు నమోదయ్యాయి. దీంతో గెలుపు బాట పట్టాల్సిన అభ్యర్థుల లెక్కలు తారుమారుకావడంతో తలలు పట్టుకుంటున్నారు. దేశంలో ఎన్నికలను ఓ పండుగలా చూస్తారు. భవిష్యత్తు నిర్మాణానికి మంచి నాయకులను ఎన్నుకోవడం కీలకమని నమ్ముతారు. అందుకే ఊరూ వాడా అందరూ దండుగా కదిలొచ్చి ఓటు హక్కు వినియోగించుకుంటారు.

అక్షర జ్ఞానం లేని నిరక్షరాస్యులు కూడా ఓటు ఎలా వేయాలో తెలుసుకొని మరీ తమ హక్కు కాపాడుకుంటారు. తమకు నచ్చిన అభ్యర్థులకు ఓట్లు వేస్తుంటారు. అయితే.. నిరక్షరాస్యులు ఇంత సులువుగా చేసిన పని గ్రాడ్యుయేట్లు చేయలేకపోతున్నారని చాలామంది కామెంట్స్ చేస్తున్నారు. సరిగ్గా ఓటు వేయకుండా గందరగోళం నెలకొనేలా చేస్తున్నారు. కొందరు బ్యాలెట్ పేపర్ల మీద రైట్ గుర్తుపెట్టగా.. ఇంకొందరు బ్యాలెట్ పేపర్ తిరగేసి అంకెలు వేశారు. చెల్లని ఓట్ల ఇష్యూతో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కౌంటింగ్ లేట్ అవుతోందని సమాచారం.

ఫలితాల్లో ఒక్కో ఓటు కీలకమైన నేపథ్యంలో ఏకంగా వేలకు వేలు ఓట్లు చెల్లనివిగా తేలడంతో అభ్యర్థులకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. చదువుకున్న వారు ఓటు సరిగ్గా వేయకపోవడం ఏంటి అసలు వీళ్లను ఏమనాలి అంటూ ఈ విషయంపై సోషల్ మీడియాలో నెటిజన్స్ సీరియస్ అవుతున్నారు.

**తెలంగాణలో..** తెలంగాణలో కరీంనగర్-మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొత్తం 3,55,159 ఓట్లకు గాను 2,50,106 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 1,62,561 మంది పురుషులు కాగా, 87544మంది మహిళా ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు. పట్టభద్రుల స్థానానికి 56 మంది అభ్యర్థులు పోటీపడ్డారు. ఓట్ల లెక్కింపులో ఇప్పటి వరకు సుమారు 27,671 చెల్లని ఓట్లను అధికారులు గుర్తించారు.

**ఆంధ్రప్రదేశ్‌లో..** ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, కృష్ణా గ్రాడ్యుయేట్ స్థానంలోనూ మొత్తం 2,41,774 ఓట్లు పోలయ్యాయి. వాటిలో మొత్తం 26,909 ఓట్లు చెల్లలేదు. ఉభయ గోదావరి జిల్లాల స్థానంలో మొత్తం 2,18,902 ఓట్లు పోలవ్వగా వాటిలో 31, 202 ఓట్లు చెల్లుబాటు కాలేదు.

# సీఎం రేవంత్ రెడ్డి వైఖరిని చూసి ఊసరవెల్లి సైతం ఉరేసుకునే పరిస్థితి : హరీశ్‌రావు

**హైదరాబాద్ :** ప్రతీ అంశం లో ప్లేటు ఫిరాయిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల అమ్మకంపై కూడా తన నాలుకను మడత పెట్టి నిస్సిగ్గుగా నిధుల సమీకరణ కోసం వేలాల బాట పట్టిండు అని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ప్రతీ అంశం లో ప్లేటు ఫిరాయిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ భూముల అమ్మకంపై కూడా తన నాలుకను మడత పెట్టి నిస్సిగ్గుగా నిధుల సమీకరణ కోసం వేలాల బాట పట్టిండు అని మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజమెత్తారు. భూముల వేలంపై మారిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని చూసి ఊసరవెల్లి సైతం ఉరి వేసుకునే పరిస్థితి నెలకొన్నది అని విమర్శించారు. "ప్రభుత్వ భూములంటే పెద్దలిచ్చిన ఆస్తి అని, తెలంగాణ జాతి సంపద అని, ఆ భూములను అమ్మితే భవిష్యత్తులో స్మశానాలు నిర్మించాలంటే కూడా భూమి లేకుండా పోతుందని" నాడు పీసీసీ అధ్యక్షుడి హోదాలో రేవంత్ రెడ్డి మొసలి కన్నీరు కార్చిండు. తాము అధికారంలోకి వస్తే ఇంచు ప్రభుత్వ భూమిని కూడా అమ్మబోము అంటూ ఎన్నికల సమయంలో వాగ్దానాలు చేసి ఇపుడు వేల కోట్ల విలువైన భూములను అగ్రాస్ వేసేందుకు తెరలేపిండు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

**విలువైన ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర**

ప్రభుత్వ భూములను అమ్మబోమని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించి మూడు నెలలైనా గడవక ముందే విలువైన ఆస్తులను కొల్లగొట్టేందుకు కుట్ర పన్నారు. పవిత్ర అసెంబ్లీ సాక్షిగా చెప్పిన మాటలను నీటి మూటలు చేస్తూ, నిధుల సమీకరణ పేరుతో ఇప్పుడు నిస్సిగ్గుగా భూములను అడ్డికి పావుశేరుకు అమ్ముతుండటం కాంగ్రెస్ ద్వంద్వ ప్రమాణాలకు అద్దం పడుతున్నది.

మాస్టర్ ప్లాన్ పేరిట వేలం పాట నిర్వహించేందుకు కన్సల్టెంట్ నియమకానికి (ఆర్ఎఫ్‌పీ) గత నెల 28న టెండర్లు పిలవడం దిగజారుడు తనానికి పరాకాష్ట అని హరీశ్‌రావు మండిపడ్డారు.

**భూములను అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం..**

కంచ గచ్చిబౌలి గ్రామం సర్వే నంబర్ 25 పరిధిలోని 400 ఎకరాలను బ్యాంకర్లకు తనఖా పెట్టిన సమయంలో ప్రభుత్వం 25 కోట్లకు ఎకరం చొప్పున రూ.10వేల కోట్లు ఇప్పటికే సమీకరించింది. ఇప్పుడు ఇదే భూమిని వేలం వేసి దాదాపు రూ.30వేల కోట్లను సమీకరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నది. ఒకవైపు బ్యాంకులో తనఖా పెట్టడం, మరోవైపు తనఖా పెట్టిన అవే భూములను వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం కపట బుద్ధిని ఆధారాలతో సహా బయటపెట్టాను అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

**అసెంబ్లీలో నిలదీస్తే.. భూ బదలాయింపు మాత్రమేనని బుకాయించారు..**

జూన్ 26, 2024 నాడు విడుదల చేసిన జీవో ఎంఎస్ 54తో ఎకరానికి 75 కోట్ల చొప్పున మొత్తం 30వేల కోట్ల విలువైన భూములను అమ్ముతున్నారని నేను అసెంబ్లీలో నిలదీస్తే.. అలాంటిదేమి లేదని, టీజీఐఐసీకి చేస్తున్న భూ బదలాయింపు మాత్రమేనని బుకాయించారు. నిండు సభలో ముఖ్యమంత్రి సహా మంత్రులు తప్పుడు సమాధానం చెప్పి, సభను, సభ్యులను తప్పుదోవ పట్టించారు. అసెంబ్లీ అయ్యిందో, లేదో వెంటనే అదే భూమిని తనఖా పెట్టి రూ. 10వేల కోట్ల రుణం తెచ్చుకున్నరు. మల్లా అసెంబ్లీ మొదలయ్యే లోపే ఇప్పుడు అదే భూమిని అమ్మకానికి టెండర్లు పిలుస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు.

**బ్రహ్మాండంగా ఉన్న రాష్ట్ర పరపతిని బజారు కీడ్చారు..**

అధికారంలోకి రాగానే దివ్యమైన రాష్ట్రాన్ని దివాలా దివాలా అని దిగజారుడు రాజకీయాలు చేశారు. బ్రహ్మాండంగా ఉన్న రాష్ట్ర పరపతిని, ప్రతిష్టను బజారు కీడ్చారు. మూసీ సుందరీకరణ, హైడ్రా అంటూ లేనిపోని భయాందోళనలు సృష్టించి హైదరాబాద్ బ్రాండ్‌ను దెబ్బతీశారు. మొత్తంగా బీఆర్ఎస్ పాలనలో అద్భుతమైన ప్రగతి సాధించిన తెలంగాణను మీ 14నెలల పాలనలో తిరోగమనం బాట పట్టించారు. తలాతోకలేని విధానాలు, నిర్ణయాల వల్ల రాష్ట్ర రాబడి తగ్గడం వల్ల చివరకు ప్రభుత్వ భూములను అమ్ముకొని ఆదాయం సమకూర్చుకునే స్థాయికి దిగజారారు. ఆ భూములను అమ్ముకోవాలన్నా మీకు, మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ పదేళ్ల కాలంలో సాధించిన అభివృద్ధిని ప్రచారం చేసుకోకతప్పడం లేదని హరీశ్‌రావు పేర్కొన్నారు.

బహిరంగంగా ఎందుకు ఒప్పుకోవడం లేదు రేవంత్ రెడ్డి గారూ.. ఒకవైపు తెలంగాణ దివాలా తీసిందంటూనే, మరోవైపు మీరు రూపొందించిన రిక్వెస్ట్ ఫర్ ప్రపోసల్ (ఆర్ఎఫ్‌పీ)లో ఆర్థిక, సామాజిక రంగాల అభివృద్ధిలో తెలంగాణ రోల్ మోడల్ అయ్యిందని, ఇండస్ట్రియల్ పాలసీ దేశానికే తలమానికం అని పేర్కొన్నారు. 2011-12 లో 3.6లక్షల కోట్లుగా ఉన్న జీఎస్డీపీ, 2020-21 నాటికి 11.5 కోట్లకు చేరిందని, దేశంలోనే అత్యధిక ఎకనమిక్ గ్రోత్ నమోదు చేసిందని స్పష్టంగా తెలిపారు. భూములు అమ్ముకోవడానికి డాక్యుమెంట్ల రూపంలో చెబుతున్న తెలంగాణ అభివృద్ధి గణాంకాలను, బహిరంగంగా ఎందుకు ఒప్పుకోవడం లేదు రేవంత్ రెడ్డి గారూ అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

**యావత్ తెలంగాణకు క్షమాపణలు చెప్పాలి..**

కేసీఆర్ చేసిన అభివృద్ధి మీరు ఎంత ప్రయత్నం చేసి దాచినా దాగదు. అసత్యాలు ప్రచారం చేయడం, ప్రతిపక్షాలను బుకాయిం చడం వంటివి ఇకనైనా మానుకోవాలని హితవు పలుకుతున్నా. భూములు అమ్మబోమని ప్రజలను, అసెంబ్లీని సైతం తప్పుదోవ పట్టించినందుకు యావత్ తెలంగాణకు క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ పక్షాన ప్రభుత్వాన్నిడిమాండ్ చేస్తున్నాం. ప్రభుత్వ భూములు అమ్మితే స్మశానానికి కూడా జాగ ఉండదన్న రేవంత్ రెడ్డి.. ఇప్పుడు స్మశానాలకు భూములు ఎక్కడ పుట్టిస్తారో చెప్పాలని హరీశ్‌రావు

# రాష్ట్రాల వైఫల్యం వల్లే ఔషధ ధరలు పెరిగాయి : సుప్రీం కోర్టు


**న్యూఢిల్లీ :** అందుబాటు ధరల్లో వైద్య సంరక్షణ, సదుపాయాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యమే ప్రైవేట్ ఆస్పత్రులకు ప్రోత్సాహకంగా మారిందని వ్యాఖ్యానించింది. ప్రైవేట్ ఆస్పత్రులన్నీ రోగులు, వారి బంధువులతో బలవంతంగా అధికధరలతో కూడిన మందులను కొనుగోలు చేయిస్తున్నాయని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై తాజాగా, సుప్రీంలో విచారణ జరిగింది. తమ ఫార్మసీల నుంచే ఔషధాలు కొనుగోలు చేయాలని రోగులను బలవంతం చేయకుండా ప్రైవేట్ ఆస్పత్రులకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు.

నియంత్రణ చర్యలు తీసుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని, దానివల్ల రోగులు దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. పిటిసనర్ వాదనతో సుప్రీం ధర్మాసనం ఏకీభవించింది. రోగులకు సూచించిన ఔషధం వేరే చోట తక్కువ ధరకు లభిస్తున్నప్పుడు దానిని తమ ఫార్మసీ లోనే కొనుగోలు చేయాలని ప్రైవేట్ ఆస్పత్రులు బలవంతం చేయకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ముఖ్యంగా సమాజం లోని పేద వర్గాలకు ప్రాణాధార ఔసధాలు అందుబాటు ధరల్లో లభించడం కష్టమై పోయిందని వ్యాఖ్యానించింది. పౌరులు ఈ రకమైన దోపిడీకి గురికాకుండా రక్షించేందుకు తగిన మార్గదర్శకాలు రూపొందించాలని కేంద్రాన్ని ఆదేశించింది.



ఇదే విషయమై గతంలో సుప్రీం కోర్టు రాష్ట్రాలకు నోటీసులు ఇచ్చింది. వాటికి ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, బీహార్, తమిళనాడు, హిమాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు స్పందించాయి. కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ధరల నియంత్రణ ఆదేశాల పైనే తాము ఆధారపడతామని పేర్కొన్నాయి. అత్యవసర ఔషధాలు అందుబాటు రేటుల్లో అభ్యమయ్యేలా చూసేందుకు వాటి ధరలను నిర్ణయించినట్టు తెలిపాయి. ఆస్పత్రి లోని ఫార్మసీ లోని మందులు కొనుగోలు చేయాలనే ఒత్తిడి ఏదీ లేదని కేంద్రం కోర్టుకు సమాధానమిచ్చింది.

# ఆరోగ్యానికి చిన్నపరీక్ష!



జెస్టేషనల్ డయాబెటిస్.. మహిళల్లో గర్భధారణ సమయంలో కనిపిస్తుంది. చాలామందిలో ప్రసవం తర్వాత తగ్గిపోతుంది. కానీ, మూడింట ఒకవంతు మంది మహిళలు.. డెలివరీ తర్వాత కూడా షుగర్ వ్యాధితో బాధపడుతున్నారట. ఈ క్రమంలో కాన్పు తర్వాత 'గ్లూకోజ్ టాలరెన్స్ టెస్ట్' చేయించుకోవాలని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు. కానీ, చాలామంది మహిళలు ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఆసక్తి చూపడం లేదు. ప్రసవం తర్వాత పిల్లల కోసమే పూర్తి సమయాన్ని కేటాయిస్తూ.. తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదు.'టాలరెన్స్ షుగర్ పరీక్ష'కు చాలామంది మహిళలు విముఖత చూపుతున్నారని తాజా పరిశోధన ఒకటి తేల్చింది. కెనడాకు చెందిన లునెన్‌ఫీల్డ్ %-% టానెన్‌బామ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ చేపట్టిన ఈ పరిశోధన వివరాలను 'డయాబెటిస్ కేర్' ప్రచురించింది. ఇందులో పేర్కొన్న వివరాల ప్రకారం.. 'గ్లూకోజ్ టాలరెన్స్' పరీక్ష చేయించుకోవాలంటే.. బాలింతలు రాత్రిపూట ఉపవాసం ఉండి, మరుసటి రోజు ఉదయం పరీక్షకు రావాల్సి ఉంటుంది. శాంపిల్ ఇచ్చిన తర్వాత.. ఆహారం తీసుకొని, మళ్లీ రెండు గంటలపాటు వేచి ఉండి, మరోసారి రక్తం శాంపిల్ ఇవ్వాల్సి ఉంటుంది. దీంతో, ఎక్కువ సమయంపాటు వేచి చూడటం, రాత్రిపూట ఉపవాసం.. ఇలాంటి కారణాలతో మహిళలు ఈ పరీక్ష చేయించుకోవడానికి విముఖత చూపుతున్నారట.

ఈ సమస్యను గుర్తించిన అంతర్జాతీయ డయాబెటిస్ సమాఖ్య.. ఈ పరీక్ష వ్యవధిని ఒక గంటకు తగ్గించాలని సిఫార్సు చేసింది. ఇలా, ఒక గంటలో పూర్తిచేసే పరీక్ష.. రక్తంలో చక్కెర స్థాయిలను కచ్చితంగా అంచనా వేస్తుందని పరిశోధనలో తేలింది. ఇందులో భాగంగా.. 369 మంది మహిళలను ఎంపికచేసింది. వీరిలో కొందరికి ప్రసవానంతరం రెండు గంటల టాలరెన్స్ టెస్ట్ చేయగా.. మరికొందరికి గంటలో పూర్తయ్యే పరీక్ష నిర్వహించారు. ఆశ్చర్యకరంగా.. రెండు రకాల పరీక్షల ఫలితాలు సరిపోలినట్టు పరిశోధకులు వెల్లడించారు. ఈ చిన్న పరీక్షతో భవిష్యత్తులో షుగర్ వ్యాధి ముప్పు నుంచి తప్పించుకోవచ్చని చెబుతున్నారు.

# ఫైనల్ చేరిన భారత్.. సెమీస్‌లో ఆస్ట్రేలియాపై ఘన విజయం

రెండుసార్లు క్యాచ్‌లు వదులుకోవడం ద్వారా ప్రారంభ ఒత్తిడిని పెంచే అవకాశాన్ని కోల్పోయింది. అయితే, త్వరలోనే శుభ్‌మాన్ గిల్‌ను బెన్ ద్వార్షుయిస్ బౌలింగ్‌లో బౌల్డ్ చేసి మొదటి బ్రేక్‌త్రూ సాధించాడు. ఆ తర్వాత రోహిత్ క్యాచ్‌ను వదిలివేసిన కొన్నోలీ, తన తొలి ఓవర్‌లోనే అతనిని అవుట్ చేయడం ద్వారా తప్పును సరిదిద్దుకున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, పాకిస్థాన్‌పై ఛేజింగ్‌లో సెంచరీ చేసి జట్టును విజయపథంలో నడిపించిన విరాట్ కోహ్లీపై అందరి దృష్టి ఉంది.

**ఆస్ట్రేలియా (ప్లేయింగ్):** కూపర్ కొన్నోలీ, ట్రావిస్ హెడ్, స్టీవెన్ స్మిత్ (కెప్టెన్), మార్నస్ లాబుస్చాగ్నే, జోష్ ఇంగ్లిస్ (కీపర్), అలెక్స్ కారీ, గ్లెన్ మాక్స్వెల్, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, ఆడమ్ జంపా, తన్వీర్ సంఘ.

**భారత్ (ప్లేయింగ్):** రోహిత్ శర్మ(కెప్టెన్), శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, శ్రేయాస్ అయ్యర్, అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్(కీపర్), హార్దిక్ పాండ్యా, రవీంద్ర జడేజా, మహ్మద్ షమీ, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తి.

# ఆ ఇద్దరూ రెండో ప్రాధాన్యత ఓటు అవసరం లేకుండా గెలిచారు: సీఎం చంద్రబాబు

ఇంతకుముందు మూడు గ్రాడ్యుయేట్ స్థానాలు గెలుచుకున్నాం. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ కూటమి పార్టీలు ఇద్దరు అభ్యర్థులకు సహకరించాయి. మొదట ప్రాధాన్యత ఓటు, రెండో ప్రాధాన్యత ఓటు ప్రాతిపదికన మద్దతు పలికాం. గ్రాడ్యుయేట్ ఎన్నికలే నాకు చాలా సంతోషం కలిగించాయి. ఇద్దరు అభ్యర్థులు కూడా రెండో ప్రాధాన్యత ఓటు అవసరం లేకుండా గెలిచారు. నాకు తెలిసినంతవరకు ఇంత పెద్ద మెజారిటీలు ఇంతకుముందెప్పుడూ రాలేదు. అందరూ కలిసి పనిచేసినప్పుడు ఫలితాలు అనూహ్యంగా ఉంటాయి. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా అందరూ కలిసి పనిచేయాలి. కూటమి గెలుపు ఏపీ పునర్ నిర్మాణానికి సంజీవనిగా పనిచేస్తుంది. అసాధ్యమనుకున్న విశాఖ స్టీల్ ప్లాంటు సుసాధ్యమైంది... విశాఖ రైల్వే జోన్ పూర్తి చేసుకున్నాం... రాష్ట్రానికి రూ.6.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి... రాష్ట్రంలో యువతకు 5 లక్షల ఉద్యోగాలు వస్తాయి... గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ కు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు... రూ.1.9 లక్షల కోట్లతో ఎన్టీపీసీ, జెన్ కో ప్లాంట్ ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.దరాష్ట్ర పునర్ నిర్మాణం కోసమే మూడు పార్టీలు కలిశాయి... ఇందులో ఎలాంటి స్వప్రయోజనాలు లేవు" అంటూ చంద్రబాబు తన ప్రసంగంలో పేర్కొన్నారు.

# పని ప్రదేశాల్లో పాలివ్వడాన్ని అవమానంగా చూడొద్దు : సుప్రీం కోర్టు

అంతర్జాతీయ చట్టంలో పొందుపరిచిన పిల్లల ప్రయోజనాలు, అనే ప్రాథమిక సూత్రం , 2015 జువెనైల్ జస్టిస్ (పిల్లల సంరక్షణ) చట్టంలో నుంచి ఈ హక్కు ఉద్భవించిందని తెలియజేసింది. అంటే అందుకు తగిన సౌకర్యాలు, వాతావరణాన్ని అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలపై ఉందని దీని అర్థం అని కూడా స్పష్టం చేసింది. ఈ విషయంలో ఫిబ్రవరి 27, 2024న కేంద్ర మహిళా శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ కార్యదర్శి, కార్మిక ఉపాధి మంత్రిత్వశాఖతో కలిసి ప్రభుత్వ భవనాల్లో ఫీడింగ్ గదులు, క్రెచ్లు వంటి వాటి కోసం స్థలాలు కేటాయించాలని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరుతూ ఆదేశించిన సలహాను ధర్మాసనం పరిగణన లోకి తీసుకొని ఇలా తీర్పు వెల్లడించింది. ఇది తల్లుల గోప్యత, శిశువుల ప్రయోజనార్థం సూచించిన సలహాగా పేర్కొంది. ఆ దిశగా ప్రభుత్వాలు చర్య తీసుకుంటే తల్లీబిడ్డల గోప్యతకు భంగం వాటిల్లకుండా చేయడం సులభమవుతుందని తెలిపింది.

# ప్రముఖ సింగర్ కల్పన ఆత్మహత్యాయత్నం


**హైదరాబాద్:** ప్రముఖ గాయని కల్పన నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నం చేసినట్లు సమాచారం. ఈ ఘటన అనంతరం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి, ప్రస్తుతం ఆమెకు చికిత్స అందిస్తున్నారు. అయితే ఆమె ఈ నిర్ణయం తీసుకోవడానికి గల కార ణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. హైదరాబాద్‌లోని నిజాంపేట్ వ్రైక్స్ ప్రీవీలేజ్ గేటెడ్ కమ్యూనిటీలో కల్పన నివసిస్తున్నారు. గత రెండు రోజు లుగా ఇంటి గేట్లు తెరుచుకోకపోవడంతో సెక్యూరిటీ గార్డులకు అనుమానం వచ్చింది. వెంటనే అసోసియేషన్‌కు సమాచారం అందించగా, సభ్యులు ఆమెకు ఫోన్ చేయడానికి ప్రయత్నించారు. కానీ కల్పన స్పందించకపోవడంతో భర్తకు సమాచారం ఇచ్చారు. కల్పన భర్త చెన్నై నుంచి ఆమెతో మాట్లాడేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. దీంతో అసోసియేషన్ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఇంటికి చేరుకుని తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లారు. అపస్మారక స్థితిలో ఉన్న కల్పనను హుటాహుటిన సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. కల్పన భర్త తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ చెన్నై నుంచి హైదరాబా ద్‌కు బయలుదేరినట్లు సమాచారం.

# ఈనెల 20వ తేదీలోగా నామినేటెడ్ పోస్టుల భర్తీ

**హైదరాబాద్:** అన్ని నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని కాంగ్రెస్ అధిష్టానం పిసిసిని ఆదేశించినట్టుగా తెలుస్తోంది. త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో అసంతృప్తితో ఉన్న కేడర్‌ను సంతృప్తి పరిచేలా చర్యలు చేపట్టాలని పిసిసికి సూచించినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే ఈనెల 20వ తేదీలోపు అన్ని నామినేటెడ్ పదవుల భర్తీని చేపట్టాలని పిసిసి నిర్ణయించినట్టుగా తెలిసింది. ఈ నేపథ్యంలోనే దీనికి సంబంధించి పేర్లను కూడా ఏఐసిసికి పిసిసి పంపించినట్టుగా తెలిసింది. ఢిల్లీ నుంచి గ్రీన్‌సిగ్నల్ రాగానే ఈ పదవులను పిసిసి భర్తీ చేయనున్నట్టుగా సమాచారం.

దీంతోపాటు ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఎమ్మెల్యే బలంతో నాలుగు ఎమ్మెల్సీ సీట్లను గెలుచుకునే అవకాశం ఉంది. దీంతో అందులో నుంచి ఒక సీటును సిపిఐకి ఇచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. దీంతో మిగిలిన మూడు సీట్ల అభ్యర్థుల పేర్లను ఏఐసిసి నుంచి గ్రీన్‌సిగ్నల్ రాగానే ఈనెల 08వ తేదీ లోగా పిసిసి ప్రకటించే అవకాశం ఉన్నట్టుగా సమాచారం. ముగ్గురు అభ్యర్థులను కూడా ఆయా సామాజిక వర్గాల ప్రాతిపదికన పేర్లను ప్రకటించే అవకాశం ఉందని తెలిసింది.

# ఉల్లి, వెల్లుల్లి కలిపితింటే



ఏం జరుగుతుంది? ఏమైనా సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయా? దీనికి నిపుణులు చెబుతున్న సమాధానాలు ఇవిగో%ొ%రెండిట్లో పోషకాలు: ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం ఆరోగ్యానికి మంచిది. రెండిట్లోనూ యాంటి ఫంగల్, యాంటి బ్యాక్టీరియల్, యాంటి వైరల్ గుణాలు ఉంటాయి. కాబట్టి, వీటిని కలిపి తీసుకోవడం వల్ల మన రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. పదేపదే జబ్బు పడకుండా ఉంటాం.

మైగ్రెయిన్ నుంచి ఉపశమనం: అధిక రక్తపోటు (హైపర్ టెన్షన్) ఉన్నవాళ్లు ఉల్లి, వెల్లుల్లిని కలిపి తినాలి. ఇలా చేస్తే కొంతకాలానికి ఈ సమస్య నుంచి విముక్తి లభిస్తుందంటున్నారు నిపుణులు. అంతేకాదు, పార్శ్వపు నొప్పి (మైగ్రెయిన్)తో బాధపడుతున్న వారికి కూడా ఈ రెండు మంచి ఔషధాలుగా పనిచేస్తాయి. అయితే, ఇలా కలిపి తినడానికి ముందు డాక్టర్ సలహా తీసుకుని ఆచరించడం మంచిది. కొలెస్ట్రాల్‌కు బై బై: శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరిగినప్పుడు కూడా ఉల్లి, వెల్లుల్లి కలిపి తినడం మంచిది. ఇవి కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతాయి. శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా చేస్తాయి. ఉల్లి, వెల్లుల్లిలో విటమిన్ బి, సి, పొటాషియం పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తాయి.

సత్యమేవ జయతే




## ఘనంగా నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు జన్మదిన వేడుకలు



**సత్యమేవజయతేనారాయణఖేడ్**నారాయణఖేడ్ మున్సిపల్ లోని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ స్వగృహంలో జితేంద్రనాథ్ షెట్కార్, యువనేత సాగర్ షెట్కార్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు గైని సాయిలు చే కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు


ఈ కార్యక్రమం లో నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహిర్ అలీ,నారాయణఖేడ్ నియోజికవర్గ బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ నాయక్ ,నాగల్గిద్దా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాణిక్ రావు పటేల్,నారాయణ రెడ్డి,పిఏసియస్ డైరెక్టర్ బస్వరాజ్,రహీమ్, పండరి,జ్ఞాన్ రెడ్డి, భూపాల్,బుసి రెడ్డి, కృష్ణా, సురేష్ తదితరులు కలరు

## సర్పంచ్ హత్య కేసులో మహారాష్ట్ర మంత్రి పై ఆరోపణలు



**సత్యమేవజయతే నారాయణఖేడ్**మహారాష్ట్ర బీడ్ జిల్లాలోని మసాజోగ్ గ్రామ సర్పంచ్ సంతోష్ దేశముఖ్ హత్య కేసులో మంత్రి ధనంజయ్‌పై ఆరోపణలు రావడంతో పౌరసరఫరాల శాఖ మంత్రి పదవి నుంచి తప్పుకున్న ధనంజయ్ ముండే .

## వివాహ వేడుకలో పాల్గొన్న డీసీసీ ప్రధాన కార్యదర్శి



సత్యమేవజయతేమనూర్ నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం తుమ్నూర్ గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ సన్నాయిల పీరయ్య కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్న డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ముందుగా నూతన వధూవరులను ఆశీర్వదించి పీరయ్య కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. వారితోపాటు గ్రామ నాయకులు తాజా మాజీ సర్పంచ్ బ్రహ్మానంద రెడ్డి,సంజీవరెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,శేరి అంజిరెడ్డి,రమేష్, నర్సప్ప, రామప్ప,రామచంద్ర రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు

## దుర్గామాత ఆలయంలో పూజలు నిర్వహించిన మాజీ శాసనసభ్యులు





సత్యమేవజయతే నారాయణఖేడ్ కల్హేర్ మండలం మాసన్ పల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన దుర్గామాత ఆలయంలో దుర్గమాత విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ దిలీప్ కుమార్,వైస్ ఎంపీపీ నారాయణ్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు నారాయణ్ రావు మాజీ ఎంపీటీసీ మొగులయ్య,నిజాంపేట్ మాజీ కాంగ్రెస్ ఎంపీటీసీ లింగరెడ్డి నాయకులు కుర్మ సాయిలు, పోతి రెడ్డి, విట్టల్ రెడ్డి, చిన్న సాయిలు, పోచయ్య,సంగారెడ్డి,నాగరాజు,రవి రమేష్, బాలయ్య, సుధాకర్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాష మరపురానిదని ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ ఆచార్యులు డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి

**సత్యమేవజయతే నారాయణఖేడ్**మాతృభాషను మరువకూడదని ఉస్మానియా యూనివర్సిటీ పూర్వ ఆచార్యులు డాక్టర్ కసిరెడ్డి వెంకటరెడ్డి గారు అన్నారు.మంగళవారం మండల పరిధిలోని చాప్ట కె ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నరసింహులు అధ్యక్షతన అష్టావధానం, పద్య కవి,పాఠశాల తెలుగు అధ్యాపకులు,భూమయ్య రచించిన శ్రీరామ రావ భాషాభిమాని,కవులను ప్రోత్సహిస్తున్న శ్రీ కంది శంకరయ్య రసగీతి సాహితి సంస్థ వ్యవస్థాపకులు మైపాల్ రెడ్డి , అవధాని భాను ప్రకాష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆచార్య కసిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో కూడా సాహిత్య సమావేశం నిర్వహించడం ఆనందదాయకం అన్నారు. యువ అవధాని 44వ అవధానం నిర్వహించడం అభినందనీయం అన్నారు.వందల మంది విద్యార్థుల విద్యార్థుల మధ్య కరతాల ధ్వనులతో అవధానం అద్భుతంగా సాగింది. ఈ సందర్భంగా అవధాన సంచాలకు శ్రీ కంది శంకరయ్య మాట్లాడుతూ అవధాన అవధానం అంటే ఏమిటి దాని పుట్టుపూర్వోత్తరాలను విద్యార్థులకు కూలంకొషంగా వివరించారు ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్రాంత ఇంజనీర్ విద్యుత్ శాఖ యేషాల రాఘవులు పృక్షకులుగా వడ్ల రాజయ్య, ఈశ్వరయ్య ,మారుతి, పద్మాకర్, మారుతి నర్వ,



పండరి,రేణుక, శోభ పాఠశాల ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, కృష్ణ, శ్రీనివాస్, రాజారాం, శ్రీనివాస్ రెడ్డి ,గంగారం, మారుతి, గంగామణి,ఖుర్షీద్, ప్రహ్లాద్, తెలుగు ఉపాధ్యాయులు నీరజ,గౌరమ్మ,నాగభూషణం,మహేందర్, సాయిబాబా చాప్టర్ గ్రామస్తులు ,సాహితి అభిమానులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వాన్ని హెచ్చరించిన వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ . విద్యా శాఖకు మంత్రి లేని తెలంగాణ.

**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్....**వికారాబాద్ జిల్లా కేంద్రంలో కొత్తగడి గురుకుల పాఠశాలలో టీచర్ల వేధింపులు భరించలేక 10వ తరగతి విద్యార్థిని ఆత్మహత్యయత్నానికి యత్నించింది. తరచూ టీచర్ వేధింపులతో మనోవేదనకు గురైన తబిత అనే విద్యార్థిని పాఠశాల మొదటి అంతస్తు నుంచి దూకడంతో ఎడమ కాలుకు ఫ్రాక్చర్ అయ్యింది. వికారాబాద్ జిల్లా నవాబుపేటమండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో 250 మందికిపైగా విద్యార్థినులు ఉన్నారు. ఇక్కడ ఫిబ్రవరి 24వ తేదీన నలుగురిని ఎలుకలు కరువగా 27వ తేదీన మరో నలుగురిని కరిచాయి. విద్యార్థినుల సంఖ్యకు తగినట్లుగా పాఠశాలలో స్థలం లేకపోవడంతో ఇరుకు గదుల్లో నిద్రిస్తున్న విద్యార్థినులను ఎలుకలు కరిచాయి.

ఈ సందర్బంగా వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ స్పందిచారు.

రాష్ట్రంలో ఇలాంటి సంఘటనలు సర్వసాధారణమైపోయాయి.

క వసతి గృహంలో విద్యార్థి ఆత్మహత్యాయత్నానికి పాల్పడడం అంటే అక్కడ ఉన్న పరిస్థితి మనం అర్థం చేసుకోవచ్చు, ఇలాంటి సంఘటనలు మిగతా విద్యార్థుల మీద తీవ్ర ప్రభావం చూపిస్తాయి.

తరచూ విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం వార్తలు వినిపిస్తూనే ఉన్నా... ప్రభుత్వ వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు విద్యార్థుల మానసిక స్థితిని గమనించడానికి, సరైన సమయంలో సరైన దిశా నిర్దేశం చేయడానికి కౌన్సిలర్లను నియమించి కౌన్సిలింగ్ ఇప్పిస్తే ఇలాంటి సంఘటనలు దాదాపు అరికట్టవచ్చు.రాష్ట్రంలో కల్తీ లేని ఆహారం కోసం విద్యార్థులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నా ..

కొన్ని ప్రదేశాల్లోని వసతి గృహాల్లో పిల్లలు పాములు, తేల్లు, ఎలుకల కాటుకు గురవుతూనే ఉన్నా....

అన్నం కోసం కిలోమీటర్ల దూరం నడుస్తున్నా...




ఇలాంటి ఎన్ని సంఘటనలు చూసినా ప్రభుత్వంలో చలనం మాత్రం రావడం లేదు రాష్ట్రంలోని పలు హాస్టల్ లలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు ఆసుపత్రి పాలైన ఘటన లాంటి ఎన్నో సంఘటనలు మళ్లీ మళ్లీ జరుగుతూనే ఉన్నాయి.ప్రధాన ప్రతిపక్ష పార్టీగా బి ఆర్ ఎస్ నాయకులు ఎన్ని సార్లు విద్యార్థుల సమస్యలను లేవనెత్తిన....

విద్యార్థుల తల్లిదండ్రులు సైతం ప్రభుత్వానికి ఎన్నిసార్లు పిల్లల సమస్యల మీద తమ గోడు వినిపించినా...

పత్రికలు మరియు మీడియా ఎన్నిసార్లు విద్యార్థుల సమస్యలపై గళం వినిపించినా.. ఈ ప్రభుత్వంపై దున్నపోతు మీద వర్షం పడినట్లే అయింది ప్రస్తుతం విద్యా వ్యవస్థలో పర్యవేక్షణ లోపించింది

విద్యార్థినులను ఇబ్బంది పెడుతున్న కొంతమంది ఉపాధ్యాయులపై చర్యలు ఏవి?

రాష్ట్రంలో వరుసగా ఇలాంటి ఎన్ని ఘటనలు జరిగిన, ఎంత మంది విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నా ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తుంది.

ఇకనైనా ఈ ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రంలో విద్యావ్యవస్థ మొత్తం నిర్వీర్యం అయిపోతుందిఇకనైనా ప్రభుత్వం మొద్దునిద్ర వీడి విద్యార్థుల మీద ప్రత్యేక శ్రద్ధ వహించాలని లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని ప్రధాన ప్రతిపక్షంగా వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులుగా హెచ్చరిస్తున్నాను...

## అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయం లో పూజలు .



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్. వికారాబాద్ మున్సిపల్ లోని న్యూ గాంధీ గంజ్ లో శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వేశ్వర ఆలయంలో వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ఆలయ ధర్మకర్త శ్రీ అర్ధ.సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రెండవ రోజు వివిధ పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈరోజు పూజల్లో భాగంగా అవహిత దేవత పూజ, రుద్ర హోమం, బలి, పూర్ణహుతి,అనంతరం అన్నప్రసాద వితరణ చేయడం జరిగింది అదేవిదంగా బుధవారం చివరిరోజు సహస్ర కళాశాభిషేకం, అలంకారం మరియు బుధవారం పూజ కార్యక్రమనికి విశిష్ట అతిథిగా బ్రహ్మ శ్రీ మాధవానంద సరస్వతి స్వామి వారు అదేవిదంగా ముఖ్య అతిథిగా తెలంగాణ శాసనసభ సభాపతి శ్రీ. గడ్డం. ప్రసాద్ కుమార్ అదేవిదంగా జిల్లాకు సంబందించిన శాసనసభ్యులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో రానున్నారని ఆలయ కమిటీ సభ్యులు తెలపడం జరిగింది ఈ మహోత్తర కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనవలసినదిగా సుధాకర్ రెడ్డి అన్నారు..

## కొత్రేపల్లి వార్డ్ లో మిషన్ భగీరథ త్రాగే నీరు పెండింగ్ బిల్లులు కట్ట లేము...



**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్....** వికారాబాద్ మున్సిపల్ పరిది లోని కొత్రేపల్లి లో నీళ్ల బిల్లులు కట్టలని మున్సిపల్ అధికారుల వేదింపులు భరించలేక కలెక్టర్ కార్యాలయ నికి మహిళ లు భారీ గా చేరుకొని అందోళన చేశారు గత కేసీఆర్ ప్రభుత్వం 10 సంవత్సరాల ఒక రూపాయి అడుగా లేదని అన్నారు. వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ కు మొర పెట్టుకున్నారు.

## రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వాలి: బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండారి సునంద్



**సత్యమేవ జయతే – జోగులాంబ గద్వాల్**జోగులాంబ గద్వాల్ : జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు బండారి సునంద్ గారు విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ గద్వాల జిల్లా ప్రాంతంలో కరెంటు అన్ని మండలాలలో 12 గంటలు మాత్రమే వస్తుంది కానీ వేసవికాలం కాబట్టి రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వడం వలన రైతులు పంటకు నీళ్లు అందే అవకాశం ఉంది.కాబట్టి 24 గంటలు కరెంటు వెంటనే రైతుకు అందజేయాల్సిందే ఈ ప్రభుత్వంలో ఈ రైతు గోస ఏందో ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి తెలియాల్సిందే ఎందుకనగా కాలువల కైతే నీళ్లు ఎలానో లేవు మరి కరెంటు కూడా లేకపోతే బోర్లులో నుండి ఏ విధంగా నీళ్లు వస్తాయో ఒకసారి పునర్ ఆలోచన చేసుకోవాలి. వెంటనే రైతుకు 24 గంటల తక్షణమే కరెంటు ఇవ్వవలసిందిగా బీఆర్ఎస్ జిల్లా నాయకులు బండారి సునంద్ గారు డిమాండ్ చేస్తా ఉన్నారు.ఈ వేసవి కాలంలో నీళ్లు ఇబ్బంది ఉన్నది కావున వెంటనే రైతులకు 24 గంటలు కరెంటు ఇవ్వాల్సిందే అని అన్నారు.గత ప్రభుత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ గారు 24 గంటల కరెంటు ఇచ్చేవారు కాబట్టి రైతు మూడు సీజన్లో పంట సులభంగా పండించుకునేవాడు ఇప్పుడు రెండు సీజన్ల కంటే ఎక్కువ పండించలేక పోతున్నాడు ప్రజాపాలనలో రైతుకు గోసనే మిగిల్చింది కానీ రైతు రాజుగా కావడం చూడలేదు.రేవంత్ రెడ్డి గారు ప్రభుత్వం ప్రజా పాలన కాదు రైతు ఆత్మహత్య చేసుకునే పాలన అని అన్నారు..

# ఎన్నికల సరళి పై సామాన్య ఉపాధ్యాయ వాణి

**సత్యమేవజయతేతెలంగాణ**ఉపాధ్యాయ సమాజం ఏమి ఆశించింది? లక్షల్లో జీతాలు , సమాజంలో గౌరవం , హుందాతనం , ఆదర్శ జీవనం , బలమైన సంఘాలు , పోరాడి సాధించుకునే తెగువ ఉన్న వారు ,వారు తమ ఉపాధ్యాయ ఎన్నికలలో తమకు ముప్పుగా ఉన్న కార్పోరేట్ రంగానికి ఓటు వేసి వారి ఉనికిని తాకట్టు పెట్టినారు,తమ ప్రభుత్వ వ్యవస్థను ప్రమాదం లో పడేశారా? సమాజంలో కార్పోరేట్ నాయకులు దొడ్డి దారిన ఉపాధ్యాయులను కొంటుంటే వారు వారి ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టి, కార్పొరేట్ శక్తులకు ఓట్లు వేసి గెలిపించిన ఉపాధ్యాయ లోకం పోతమ ఉనికిని కోల్పోయారేమో ? ? లేదా ఏమైన పర్వాలేదని భావించారా ! ప్రభుత్వ పాఠశాలలో పిల్లలు లేక కొనఊపిరితో కొట్టుమిట్టాడుతున్న ప్రభుత్వ వ్యవస్థను కాపాడుకోవాల్సినది పోయి , రాజకీయ,ధన, మత,ప్రలోభాల్లో పడిపోయారా?కార్పొరేట్ వారి వల్ల ప్రమాదం అని తెల్సుకొలేకపోయారా? వారి ఉద్యోగ జీవితానికి , ఉనికికి ప్రమాదం ఏర్పడుతుంది అని తెల్సి కూడా ఈలాంటి తన వర్గం తో సంబందం లేని శక్తులకు బలం చేకూర్చారు .ఓట్లను టీచర్లు అమ్ముకున్నారని సమాజం లో చులకన భావం ఏర్పడుతుందని తెలిసి కూడా,ఆలోచించకుండా, ఉపాధ్యాయులు తమకు తెలియకుండానే తమ ఉనికికి ప్రమాదంలో పడేశారా? అర్థం కావడం లేదు .ఉపాధ్యాయుల తో సంబందం లేని వ్యక్తి మనకోసం పనిచేస్తారా,? అని సామాన్య ఉపాధ్యాయల ఆవేదన చెందుతున్నారు. అన్ని,సంఘాలు మద్దతు గా ఉన్నా పీఆర్టీయు ఎందుకు ఓడి పోయింది.ఉపాధ్యాయుల లో కొంత నైన బలం లేని వ్యక్తి ఎలా గెలిచారు,అంటే ధన ప్రభావానికి దాసోహం అయ్యారనే కదా ? ఇక్కడ ఓడిపోయింది పీఆర్టీయు కానే కాదు,మద్దతుగా నిలిచిన జూనియర్ కాలేజి ల లెక్చరర్స్ సంఘం ,డిగ్రీ లెక్చరర్స్,మోడల్ స్కూల్స్ సంఘం,గురుకులాల సంఘం కేజీబి, మైనారిటీ,వికలాంగులు , దళిత సంఘాలు, గిరిజన ఉపాధ్యాయ సంఘం,ఇలా ఓటు ఉన్న ప్రతి సంఘాలు మద్దతు ఉన్నా ! ఎలా ఓటమి చెందింది? సంఘాల పైన నమ్మకం లేదా ?లేకుంటే సామాన్య ఓటర్ లాగా డబ్బిస్తే చాలనుకున్నరో అర్థం కావడం లేదని సామాన్య ఉపాధ్యాయుడు ఆవేదనలో కనిపించాడు. ఇది పీఆర్టీయు ఓటమి అనేదాని కన్నా,దనదాసోహం గా భావించాలేమో?ఇకనుండి సామాన్య ఉపాధ్యాయ వర్గం ఎమ్మెల్సీ గా కాలేరని, రాజకీయ నాయకులు,కుభేరులు మాత్రమే,వారి బలహీనతను ఆసరాగా చేసుకుని ఎమ్మెల్సీ స్వంతం చేసుకుంటారని,అర్థమౌతుంది. ఏది ఏమైనా నూతన ఎమ్మెల్సీ కొమరయ్యకి అభినందనలు ,ఉపాధ్యాయ లోకం మిమ్మల్ని అందలం ఎక్కించింది.ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యల సాధనలో మీరు కీలక పాత్ర పోషిస్తారని ఆశిస్తున్న ఓటర్ కానీ ఉపాధ్యాయ వర్గం.




# మండుతున్న ఎండలు.. పీహెచ్‌సీలలో స్పెషల్ డ్రైవ్

**సత్యమేవ జయతే – హైదరాబాద్**

హైదరాబాద్ : హైదరాబాద్‌లో రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతున్నది. దీంతో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని శ్రీరామ్ నగర్ క్లస్టర్ పరిధిలో ఉన్న అన్ని పీహెచ్‌సీలలో స్పెషల్ డ్రైవ్ చేపడుతున్నారు. మండుతున్న ఎండలకు ముందస్తు జాగ్రత్తలే ముఖ్యమని భావించి ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేశారు. సమ్మర్ స్ట్రోక్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వేసవిలో ఎండల వేడిమిని తట్టుకునెందుకు స్వచ్ఛంద సంస్థల సహకారంతో జనసమ్మర్ధం ఉండే ప్రాంతాలలో తాగునీరు అందుబాటులో వుండేలా చర్యలు తీసుకోవడంతో పాటు సన్‌స్ట్రోక్‌కు గురయ్యే వారిని కాపాడేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. రోజువారీ పనుల కోసం లేబర్ అడ్డాలలో వేచి వుండే కార్మికులపై ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నారు. మార్చి నుంచి జూన్ నెలాఖరు వరకు భవన నిర్మాణ పనులు మధ్యాహ్నం పూట చేయకూడదని ఆయా అడ్డాలలో అవగాహన కల్పించేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. ఇందులో భాగంగా లేబర్ అడ్డాలతో పాటు బస్ స్టాప్‌లు, పోలీస్ స్టేషన్లు, కూడళ్లలో ఓఆర్ఎస్ కార్నర్‌లు ఏర్పాటు చేయనున్నట్లు శ్రీరామ్ నగర్ ఎస్‌పీహెచ్‌ఓ బీ.విజయ నిర్మల తెలిపారు. జూబ్లీహిల్స్ పీ హెచ్ సీ పరిధిలో 13, శ్రీరామ్ నగర్ లో 40, వినాయక్ నగర్ 26, బోరబండలో 59 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో సమ్మర్ స్పెషల్ డ్రైవ్ చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు.



శ్రీరామ్‌నగర్‌లో..
భవన నిర్మాణ ప్రాంతాలు- 20
లేబర్ అడ్డా లు- 2
అంగన్వాడి సెంటర్ లు- 87
మార్కెట్లు- 14
మసీదులు- 20
మందిరాలు- 19
మదర్సాలు-7
గుడిసె ప్రాంతాలు- 3

# విప్లవం ఎలా ఉంటుందని అడిగే వాళ్లకు ఇదిగో..

విప్లవం ఎలా ఉంటుందని అడిగే వాళ్లకు ఇదిగో..
ఇలా ఉంటుందని నిలువెత్తు రూపం చూపించండి....
సత్యమేవ జయతే – లైఫ్ స్టోరీస్
పోరాడితే వచ్చేదేంటనే వారికి తను సాధించిన విజ యాన్ని, క్యూబన్లు అనుభవిస్తున్న ఫలాలనూ చూపండి
ఉద్యమం వల్ల ఒరిగేదేంటని అడిగేవారికి.. నేలకొరిగిన దోపిడీ దారుల కోటల గురించి చెప్పండి. వెలిసిన సమసమాజాన్ని కళ్లకు కట్టండి
ఒక్క తట్ట మోసి లక్షల రూపాయలు సంపాదించిన దొంగ కూలీలకూ, వేడుక చూసిన పిచ్చి జనాలకూ
మంత్రిగా 'చే' మోసిన బస్తాల గురించి చెప్పండి



అధికారమంటే అనుభవించడమే అనుకునేవారికి..
చే వదిలేసిన పదవుల గురించి చెప్పండి
ఈ ప్రపంచం మొత్తానికి స్వేచ్ఛ కావాలన్న ఆయన నినాదాన్ని చెవులు మారుమోగేలా వినిపించండి
నా ఇల్లు, నా ఊరు, నా ప్రాంతం, నా మతం అనేవారికి.. ఈ ప్రపంచమే నాది అన్న విశాల హృదయుడి గురించి వివరించండి
ఎక్కడ పుట్టాడు..? ఎవరి తరఫున పోరాటం చేశాడు..? ఎవరికోసం ప్రాణమిచ్చాడు..?
సర్వకాల.. సర్వప్రాంత.. సర్వావస్థల్లో.. వెల్లువెత్తే ప్రజా ఉద్యమానికి దారిచూపే సూరీడు..

చేగువేర.....

# పథకాల పేరుతో పైస వాసులు ఐతే పని ఖతమే ఇది ప్రజా ప్రభుత్వం



## ఇందిరమ్మ ఇళ్ళలో అవకతవకలు జరిగితే చర్యలు తప్పవు నిజమైన అర్హులను గుర్తించండి



**వరంగల్ బ్యూరో, మార్చి 4 (సత్యమేవ జయతే)**ఇదిరమ్మ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పథకాల అమలులో లీడర్ అయినా క్యాడర్ అయినా పాసై వసూలు చేస్తే ఉపేక్షించేది లేదని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హెచ్చరించారు మంగళవారం రోజున జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు ఎన్నికల నియమావళి ముగుస్తున్న క్రమంలో నియోజకవర్గానికి 3500 ఇళ్ల మంజూరు జరిగాయాని మంజూరు కొరకు లబ్ధిదారులను ఎంపిక చేయాలని ఎమ్మెల్యే నాయిని తెలిపారు ఇందిరమ్మ ఇళ్లు ప్రతి ఒక్క పేదా కుటుంబానికి అందేలా చూడాలి 14 నెలలో అభివృద్ధి జరిగింది రాబోయే రోజుల్లో చేపట్టబోయే అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నాయకులు కృషి చేయాలి గత పాలకూలను చూసి ప్రజలు విసిగిపోయారని అన్నారు నాయకులు ప్రజలను ఇబ్బందుల గురిచేసిన భూతగాదాల్లో జోక్యం చేసుకున్న నా దృష్టికి వస్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు కార్పొరేటర్లు పోతుల శ్రీమన్ మామిండ్ల రాజు సయ్యద్ విజయ శ్రీ రాజాలి మానస రాంప్రసాద్ నెక్కొండ కవిత కిషన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి అంబేద్కర్ రాజు జిల్లా ఓ బి సి ఉపాధ్యక్షుడు జనార్దన్ జిల్లా ఆర్ టి ఏ సభ్యులు పల్లకొండ సతీష్ మరియు మాజీ కార్పొరేటర్లు డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు మహిళా నేతలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల పరిసరాల్లో గుంపులుగా ఉండటం నిషేధం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 4 (సత్యమేవ జయతే) వరంగల్ పోలీస్ కమిషనరెట్ పరిధిలో బుధవారం నుండి ఈ నెల 25వ తేది వరకు నిర్వహించే ఇంటర్మీడియట్ పరీక్షలు సదా సజావుగా నిర్వహించేందుకు పరీక్షలు నిర్వహించే పరీక్షా కేంద్రాల నుండి 500 మీటర్ల పరిధిలో 163 బి ఎన్ ఎన్ ఎస్ చట్టం అమలు అవుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు అనుసరించి రేపటి గుంపులు ఉండడం ర్యాలీలు సభలు ధర్నాలు సమావేశాలు నిర్వహించడం ఊరేగింపులు చేయడం నిషేధించబడ్డాయి అలాగే పరీక్ష సమయాల్లో జిరాక్స్ సెంటర్లను మూసి వేయాలని ఎవరైనా ఈ ఉత్తర్వులు అతిక్రమించినచో వారిపై చట్టం చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేశారు

# పుచ్చకాయ వల్ల కలిగే లాభాలు:



- ▶ పుచ్చకాయ రక్తపోటు, గుండెపోటును నివారిస్తుంది.
- ▶ మధుమేహం ఉన్నవారికి మంచి ఔషధంగా పని చేస్తుంది.
- ▶ క్యాన్సర్ వ్యాధిని తగ్గించే గుణం పుచ్చకాయలు ఉంది
- ▶ గర్భిణీ మహిళలకు తింటే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉంటారు
- ▶ కిడ్నీ వ్యాధులతో బాధపడేవారు, తేనెలో కలిపి పుచ్చకాయ తింటే ఎంతో మంచిది.
- ▶ డీహైడ్రేషన్ సమస్యను నివారించవచ్చు.
- ▶ ఎండ వల్ల వచ్చే టాన్, దద్దుర్లను తగ్గిస్తుంధి.
- ▶ బీపీ ని కంట్రోల్ చేస్తుంది. రక్త సరఫరా మెరుగుపరుస్తుంది.
- ▶ శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపిస్తుంది.
- ▶ నాడీ వ్యవస్థ పని తీరుని మెరుగుపరుస్తుంది. దాని వల్ల ▶ మనసుకు శరీరానికి ప్రశాంతతను చేకూరుస్తుంది. ఒత్తిడిని తగ్గిస్తుంది .
- ▶ కిడ్నీలో రాళ్లు ఉన్నవారు, మలబద్ధకంతో బాధపడేవారికి పుచ్చకాయ ఎంతో మంచిది.
- ▶ కాల్షియం అధికంగా ఉన్న పుచ్చకాయ తింటే కీళ్లనొప్పులు, వాతం లాంటి రోగాలు నయమవుతాయి.

# నర్సాపూర్ పట్టణం లో డంప్ యార్డ్ కి వ్యతిరేకంగా చేపట్టిన రిలే నిరహార దీక్షలో నర్సాపూర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్.







**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్** ఆద్వర్యంలో నర్సాపూర్ పట్టణ 1వ వార్డ్ ప్రజలతో పాల్గొని డంప్ యార్డ్ ఏర్పాటు వలన జరిగే అనర్థాలను వివరించి ప్రతి ఒక్కరూ ప్రజలకు చైతన్యం కలిగేలా కార్యాచరణ తీసుకుని ఈ యొక్క ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్ రమేష్ గౌడ్ రమణ అంజి గౌడ్ కొండి కుమార్ నాగేష్ 1వ వార్డ్ ప్రజలు నల్ల కృష్ణ వెంకటేష్ సంజీవ్ విజయ్ యాదగిరి రాజు గౌడ్ శేఖర్ శ్రీ కృష్ణ భాస్కర్ లఖాన్ నర్సింలు శ్రీనివాస్ పశు భాయ్ ఆంజాద్ పట్టణ యువ నాయకులు రాకేష్ గౌడ్ జాన్ నగా భూషణం మహ్మద్ అలీ ఫైజాన్ తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ ఎమ్మెల్సీ బిజెపి అభ్యర్థి కొమురయ్య విజయంతో బిజెపి శ్రేణులు సంబరాలు




**సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్**ఎన్నికల్లో మల్క కొమురయ్య విజయం సాధించిన నందున నర్సాపూర్ మండల బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఓబీసీ నాయకులు పెద్ద రమేష్ గౌడ్,చిన్న రమేష్ గౌడ్,గోడ రాజేందర్, బదే బలరాజ్,రమణారావు,రాంరెడ్డి, నారాయణ రెడ్డి,రాములు నాయక్,నాగేష్ గౌడ్,చంద్రయ్య సంఘసాని రాజు,వడ్ల శ్రీకాంత్ చారి,బాలరాజు.నర్సాపూర్ రూరల్ మండల అధ్యక్షులు నీలి నాగేష్ ముదిరాజ్ గారు పాల్గొన్నారు.

# పరామర్శించిన మాజీ శాసనసభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్‌నారాయణఖేడ్ మండలం సంజీవనరావుపేట్ గ్రామానికి చెందిన సత్య కుమారుడు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించి ధైర్యాన్ని చెప్పిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మాజీ మండల పార్టీ అధ్యక్షులు సాయి రెడ్డి,మాజీ ఎంపీటీసీ భూపాల్, నాయకులు సత్యం, భూపాల్ రెడ్డి,శ్రీను, భూమయ్య, సురేష్,విఠల్ తదితరులు ఉన్నారు.

## నవాబ్ పేట కేజీబీవీ పాఠశాలను సందర్శించిన చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్.



**సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్.......** నవాబ్ పేట్ మండలంలోని కేజీబీవి పాఠశాలలో ఎలుకల కాటు గురైన విద్యార్థులను ఈ రోజు భీమ్ భరత్ పరామర్శించడం జరిగింది. విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించాలని ఎంఈఓ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ గారికి చెప్పడం జరిగింది. ఏదైనా సమస్యలు ఉంటే చెప్పాలని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, సామ వెంకట్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , ఇక్బాల్ , సంజీవ్ రెడ్డి , కర్ణం రఘు, గణపురం ప్రసాద్,బందయ్య గౌడ్, శేఖర్, లక్ష్మణ్ ,అశోక్, శ్యామ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు....నవాబ్ పేట కేజీబీవి పాఠశాలను సందర్శించిన చేవెళ్ళ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్. సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్.......


నవాబ్ పేట్ మండలంలోని కేజీబీవి పాఠశాలలో ఎలుకల కాటు గురైన విద్యార్థులను ఈ రోజు భీమ్ భరత్ పరామర్శించడం జరిగింది. విద్యార్థుల పట్ల శ్రద్ధ చూపించాలని ఎంఈఓ మరియు పాఠశాల ప్రిన్సిపాల్ గారికి చెప్పడం జరిగింది. ఏదైనా సమస్యలు ఉంటే చెప్పాలని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరగా పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. మరొకసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వారికి చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడిపల్లి వెంకటయ్య, సామ వెంకట్ రెడ్డి , ప్రభాకర్ రెడ్డి , ఇక్బాల్ , సంజీవ్ రెడ్డి , కర్ణం రఘు, గణపురం ప్రసాద్,బందయ్య గౌడ్, శేఖర్, లక్ష్మణ్ ,అశోక్, శ్యామ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు....

## శ్రీ శివ సాయి విద్యాలయంలో ఘనంగా స్వయం పరిపాలన




**సత్యమేవ జయతే - మనూర్** మనూర్ మండల పరిధిలోని బెల్లాపూర్ లో గల శ్రీ శివ సాయి విద్యాలయం నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్.సంజీవరెడ్డి సార్ గారి ఆధ్వర్యంలో విద్యార్థులచే ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ఎల్. వివేక్ రెడ్డి మండల విద్యాధికారిగా జి. జస్వంత్ జిల్లా విద్యాధికారిగా ఎండి. సాబీర్ తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడం జరిగింది కార్యక్రమం లో పాఠశాల అధ్యాపక బృందం మరియు విద్యార్థిని విద్యార్థులుపాల్గొనడం జరిగింది విద్యార్థులకు బహుమతి ప్రధాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది

## పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపై కారులో చెలరేగిన మంటలు..




**సత్యమేవ జయతే - హైదరాబాద్** హైదరాబాద్ : అంబర్‌పేట ఫ్లై ఓవర్ వద్ద జరిగిన అగ్నిప్రమాద ఘటన మరువక ముందే.. మరో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వేపై మెహిదీపట్నం నుంచి ఆరాంఘర్ వైపు వెళ్తున్న ఓ కారులో ఆకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన కారు డ్రైవర్.. క్షణాల్లోనే కారులో నుంచి కిందకు దిగేశాడు. దీంతో డ్రైవర్ ప్రాణాలతో బయటపడ్డాడు. పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 211 వద్ద ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఘటనాస్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. అగ్నిప్రమాదానికి గురైన కారు నంబర్ %-% ఏపీ 28 డీవీ 3696. డ్రైవర్ ప్రాణాలతో బయటపడడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

### ఎల్ ఓ సి అందజేసిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.



సత్యమేవ జయతే వికారాబాద్ టౌన్ .అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామానికి చెందిన కె .శ్రీజ కు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి క్రింద 2,50,000 /- రూపాయల విలువ గల ఎల్ ఓ సీ అందచేసిన తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అందజేశారు ఈ కార్య క్రమంలో వికారాబాద్ ఆర్ టి ఎ మెంబర్ ఎర్రవల్లి జాఫర్ రఘుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య: సీఎం పదవి చేపట్టినా కులం పేరుతో అవమానాలు

**సత్యమేవ జయతే - లైఫ్ స్టోరీస్ ( హైదరాబాద్ )**

హైదరాబాద్ : అది బహుశా 1959వ సంవత్సరం.. హైదరాబాద్ నుంచి వస్తున్న ఓ కారు కర్నూలు పట్టణం దాటి దగ్గర్లోని పెద్దపాడు అనే గ్రామానికి వెళ్లింది. అక్కడ దళితవాడలో ఓ చిన్న ఇంటి ముందు ఆగింది.

ఓ పెద్ద బంగ్లాను ఊహించుకున్న ఆ కారులోని మనిషి ఆ చిన్న ఇంటిని చూసి కాస్త తికమక పడ్డారు. ఇంటి ముందు కట్టెలపొయ్యిపై వంట చేస్తూ కనిపించారో పెద్దావిడ. కారు దిగి ఆమెతో మాట్లాడి, తిరిగి హైదరాబాద్ వెళ్లిపోయారు.

ఆ ఇల్లు ఆంధ్రప్రదేశ్ పూర్వ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్యది. వంట చేస్తున్న పెద్దావిడ ఆయన తల్లి. దామోదరం సంజీవయ్యకు కాంగ్రెస్ పార్టీలో పెద్ద పదవులు ఇచ్చే క్రమంలో జరిగిందీ ఘటన.

ఆయనపై తీవ్రమైన అవినీతి ఆరోపణలు చేస్తూ, అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూకు ఫిర్యాదులు చేశారు కొందరు కాంగ్రెస్ నాయకులు.

దానిపై స్పందించిన నెహ్రూ రహస్యంగా ఒక వ్యక్తిని విచారణకు పంపారు. ఆ వ్యక్తి సంజీవయ్య వాళ్ల ఊరెళ్లి విచారించారు. తిరిగి దిల్లీ వెళ్లి ఆయన వాస్తవ ఆర్థిక పరిస్థితిని నెహ్రూకు వివరించారు. ఆ తర్వాత ఇంకెప్పుడూ సంజీవయ్యను శంకించలేదు నెహ్రూ.

- ఆ వ్యక్తిని సంజీవయ్య తల్లి కొన్ని ప్రశ్నలు అడిగారు.

దిల్లీ నుంచి కారులో వచ్చి ఆరా తీస్తున్నారంటే, తన కుమారుడికి "ఏదైనా పెద్ద ఉద్యోగం ఇస్తున్నారా?", "మా అబ్బాయి జీతం పెరుగుతుందా?" అని ఆశతో అడిగారామె.

దామోదరం సంజీవయ్య నిజాయితీని వివరిస్తూ చాలా మంది తరచూ చెప్పే సంఘటన ఇది.

తన కుమారుడికి జీతం పెరిగితే, కట్టెల పొయ్యి బదులు కిరోసిన్ పొయ్యి కొనుక్కోవచ్చని ఆ తల్లి ఆశగా అడిగినట్టు ఇంకొందరు చరిత్రకారులు చెబుతారు.

ఆ విచారణ కోసం కర్నూలు వచ్చిన వ్యక్తి, ఒకప్పటి హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి, నెహ్రూకి సన్నిహితుడైన యశ్వంత్ సింగ్ పర్మర్ అని కొందరు అధ్యయనకారులు చెబుతారు. కాదు, వేరే వ్యక్తి అని కొందరు అంటారు. మొత్తానికి రహస్య విచారణ జరిగింది అనేది వాస్తవమేనని అందరూ అంగీకరిస్తారు.

ఈ సంఘటన జరిగిన కొన్ని రోజుల్లోనే దామోదరం సంజీవయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. స్వతంత్ర భారతదేశంలో ఒక దళితుడు ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయిన సందర్భం అది. 1960 నుంచి 62 వరకూ ఆయన సీఎంగా ఉన్నారు

చిన్న వయసు వ్యక్తి సంజీవయ్యే అని చెబుతారు.

1952లో తొలిసారి ఎమ్మెల్యే అయిన దగ్గర నుంచి 1960లో సీఎం అయ్యే వరకూ మంత్రిగా కొనసాగారు. ఆంధ్ర రాష్ట్రంలో 1953లో ప్రకాశం కాబినెట్‌లో సాంఘిక సంక్షేమ, ఆరోగ్య శాఖలు, 1955 బెజవాడ గోపాల రెడ్డి కాబినెట్‌లో రవాణా, వాణిజ్య పన్నులు, స్థానిక సంస్థల పాలన శాఖలను నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1956లో నీలం సంజీవ రెడ్డి కాబినెట్‌లో కార్మిక, స్థానిక సంస్థల శాఖ నిర్వహించారు.

- అనుకోకుండా ముఖ్యమంత్రిగా..

1956 నుంచి 1960 ప్రారంభం వరకూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మొట్టమొదటి ముఖ్యమంత్రిగా నీలం సంజీవ రెడ్డి ఉన్నారు. ఆయన అనివార్య కారణాల వల్ల పదవి దిగిపోయినప్పుడు, ఆ స్థానంలో సంజీవయ్య నియమితులయ్యారు.

1960-62 మధ్య 27 నెలల పాటూ ముఖ్యమంత్రిగా వ్యవహరించారు. సంజీవయ్య ముఖ్యమంత్రి కావడం వెనుక పశ్చిమ గోదావరికి చెందిన కాంగ్రెస్ నాయకులు అల్లూరి సత్యనారాయణ రాజు పాత్ర ఉంది.

"అల్లూరి సత్యనారాయణ రాజు, సంజీవయ్య చాలా సన్నిహితంగా ఉండేవారు. అవసరమైతే ఒకరి కోసం ఒకరు పదవులు వదులుకునేట్టుగా ఉండేవారు" అని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ దాసరి మురళీ మనోహర్ బీబీసీతో చెప్పారు.

"అప్పుడు సంజీవ రెడ్డికి, సత్యనారాయణ రాజుకు మధ్య కోల్డ్ వార్ జరుగుతోంది. దీంతో అనూహ్యంగా సంజీవయ్య పేరు తెరపైకి తెచ్చారు సత్యనారాయణ రాజు" అని ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ జి.వెంకట రాజం బీబీసీకి చెప్పారు .

అధిష్ఠానం మధ్యేమార్గంగా, రెండు పెద్ద వర్గాల మధ్య రాజీకోసం ఎన్నుకున్న ముఖ్యమంత్రులు అంత చురుగ్గా కనిపించరు. కానీ సంజీవయ్య దానికి మినహాయింపు.

ముఖ్యమంత్రిగా చాలా పథకాలు ప్రారంభించారు. పరిపాలనలో చురుగ్గా వ్యవహరించారు. ప్రస్తుత అవినీతి నిరోధక శాఖ 'ఏసీబీ' ఆయన హయాంలోనే ప్రారంభం అయింది.

గవర్నమెంటు ఎంప్లాయిస్ తరహాలో, గవర్నమెంటు టీచర్లకు కూడా పెన్షన్ ప్రారంభించారు సంజీవయ్య. అంతకు ముందు టీచర్లకు పెన్షన్ లేదు.



- రిజర్వేషన్లు

రాయలసీమలోని బోయ కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చారు. కోస్తా ప్రాంత కాపు (తెలగ), రాయలసీమ బలిజలను బీసీ జాబితాలో చేర్చారు. మండల్ కమిషన్ కంటే ముందే బీసీలకు రిజర్వేషన్లు అమలు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఉద్యోగాలతో పాటూ, ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్లు అమలయ్యేలా 1961లో ఉత్తర్వులు ఇచ్చారు.

ముఖ్యమంత్రిగా 6 లక్షల ఎకరాలను పేదలకు పంచారు. ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల, గనుల కార్పొరేషన్ ఏర్పాటు చేశారు.

హంద్రీ నదిపై గాజులదిన్నె ప్రాజెక్టు (ఇప్పుడు సంజీవయ్య సాగర్), ఆత్మకూర్ అటవీ ప్రాంతంలో వరదరాజుల ప్రాజెక్టు మొదలుపెట్టారు. పులిచింతల ప్రాజెక్టు, వంశధార ప్రాజెక్టుల శంకుస్థాపన చేశారు.

"ఆయన సీఎంగా ఉన్నప్పుడు నాగార్జున సాగర్ నిర్మాణం సాగుతోంది. దాచేపల్లి నుంచి సిమెంట్ తొందరగా వచ్చేలా మానిటర్ చేశారు. నాగార్జున సాగర్ త్వరగా పూర్తయ్యేందుకు చాలా కృషి చేశారాయన" అన్నారు ప్రొఫెసర్ వెంకట రాజం.

"వ్యవసాయంతో పాటూ పరిశ్రమలపైనా శ్రద్ధ పెట్టారు. ఇప్పుడు హైదరాబాద్ చుట్టూ ఉన్న ఎన్నో కేంద్ర ప్రభుత్వ రంగ పరిశ్రమలు సంజీవయ్య కృషి వల్ల వచ్చినవే. దిల్లీలో లాబీ చేసి అవి హైదరాబాద్‌కు వచ్చేలా కృషి చేశారు. జిల్లాల్లో పారిశ్రామిక పార్కులు ప్రారంభించారు" అని వివరించారు రాధాకృష్ణమూర్తి.

- ప్రస్తుత ప్రభుత్వాలు పోటాపటీగా అమలు చేస్తోన్న వృద్ధాప్య పింఛన్లు ప్రారంభించింది ఈయనే.

"ఒకసారి ముఖ్యమంత్రి హోదాలో సొంతూరు వచ్చి, తిరిగి వెళుతూ తల్లికి వంద రూపాయలు ఇచ్చారు. ప్రతి నెలా, ప్రతి ఒక్కరికీ ఇలా ఎవరు డబ్బు ఇస్తారు అన్న తల్లి ప్రశ్నకు సమాధానంగా వృద్ధాప్య పింఛన్ ప్రారంభించారు. అప్పట్లో నెలకు 25 రూపాయల పింఛన్ ఇచ్చేవారు" అని రాధాకృష్ణ మూర్తి వివరించారు.

ఆంధ్ర, తెలంగాణల మధ్య కుదిరిన పెద్ద మనుషుల ఒప్పందంలో భాగంగా కేవీ రంగారెడ్డిని ఉప ముఖ్యమంత్రి చేశారు సంజీవయ్య.

- ముఖ్యమంత్రికీ కుల వివక్ష తప్పలేదు సంజీవయ్య మాల దాసరి కులానికి చెందిన వ్యక్తి.

అగ్ర కులాల వారిగా చెప్పుకొనే కేబినెట్ సహచరులు ఆయనకు తగినంత గౌరవం ఇచ్చేవారు కాదని అనేక సాక్ష్యాలు చెబుతున్నాయి.

"ఆయన వస్తే నిల్చునే వారు కాదు. కనీసం మర్యాదకు కూడా నమస్కారం పెట్టేవారు కాదు. కానీ ఇవన్నీ సంజీవయ్య పెద్దగా పట్టించుకునేవారు కాదు. ముఖ్యంగా నీలం సంజీవ రెడ్డి వర్గానికి చెందిన, నెల్లూరుకు చెందిన ప్రముఖ నాయకులు ఆనం చెంచు సుబ్బారెడ్డి, సంజీవయ్యను బాగా అవమానకరంగా చూశారు. అదను కోసం వేచి చూసిన సంజీవయ్య, సుబ్బారెడ్డిని కేబినెట్ నుంచి తొలగించారు. ఏసీ సుబ్బారెడ్డి ఒకసారి సంజీవయ్యకు రాజీనామా పత్రం పంపించారు. రాజకీయ పరిణామాలు ఆలోచించకుండా, తక్షణం ఆ లేఖను గవర్నర్‌కు పంపి, ఆమోదించేలా చేసి సుబ్బారెడ్డిని పక్కన పెట్టారు సంజీవయ్య" అని వివరించారు ప్రొఫెసర్ వెంకట రాజం.

అయితే ఏసీ సుబ్బారెడ్డి సంజీవయ్యను, కేబినెట్ సమావేశంలోనే కులం పేరుతో దూషించినట్టు కొందరు చరిత్ర పరిశోధకులు చెబుతారు.

సంజీవయ్య అన్న కుమారుడు కూడా ఆ విషయం చెప్పారు. అయితే, అలా నేరుగా కులం పేరుతో తిట్టలేదు కానీ, చాలా అవమానకరంగా వ్యవహరించే వారని ఇంకొందరు చరిత్రకారులు చెబుతారు.

1962లో ఆంధ్ర, తెలంగాణలకు కలపి మొదటిసారి అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. అంతకుముందు ఆంధ్రకు వేరుగా, తెలంగాణకు వేరుగా జరుగగా, ఉమ్మడిగా జరిగిన మొదటి ఎన్నికలు అవే. ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని సంజీవయ్య గెలిపించారు. కానీ ఆ తరువాత ఆయనను సీఎం చేయకుండా పక్కన పెట్టారు. తిరిగి నీలం సంజీవ రెడ్డిని ముఖ్యమంత్రిని చేశారు" అని ప్రముఖ పాత్రికేయులు ఎం.నాంచారయ్య బీబీసీతో చెప్పారు

- ఆ ఎన్నికల్లో సంజీవయ్య నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి 175 సీట్లు వచ్చాయి.

"సంజీవయ్యను తిరిగి ముఖ్యమంత్రి చేయకూడదంటూ తెలుగు రాష్ట్రాల్లోని అగ్ర కుల నాయకులంతా, మరీ ముఖ్యంగా నీలం సంజీవ రెడ్డి దిల్లీలో లాబీ చేశారు. ఒక దశలో నెహ్రూను.. మేం కావాలో అతను కావాలో తేల్చుకోమన్నారు. దాంతో నెహ్రూ వారి ఒత్తిడికి తలొగ్గారు" అన్నారు వెంకట రాజం.

"నిజానికి సంజీవయ్య తెలుగునాట ఎదుర్కొన్నంత కులవివక్ష దిల్లీలో కూడా ఎప్పుడూ ఎదుర్కోలేదు" అని వివరించారు ప్రొఫెసర్ మురళీ మనోహర్.

"సంజీవయ్యకు మొదట్లో కర్నూలు రెడ్లతో సఖ్యత ఉండేది. కానీ సంజీవయ్య ఎదిగే కొద్దీ శత్రుత్వంగా మారింది. ఆ క్రమంలో తనకంటూ కొందరు రెడ్లను చేరదీసి, ఒక వర్గం తయారు చేసుకున్నారు. అదే సమయంలో కర్నూలులో బీసీ నాయకత్వాన్నీ ప్రోత్సహించారు. కేఈ మాదన్నను (కేఈ కృష్ణమూర్తి తండ్రి) బీసీ నాయకుడిగా ప్రోత్సహించారు. ఆయన చివరి వరకూ సంజీవయ్యతో సఖ్యతతో ఉన్నారు. చివరకు 1967 ఎన్నికల్లో అగ్ర కులాల వారు పార్టీలకతీతంగా పనిచేసి, సంజీవయ్యను అసెంబ్లీ ఎన్నికల్లో ఓడించారు" అని వివరించారు రాధాకృష్ణమూర్తి.

- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షునిగా..

సంజీవయ్య నచ్చారో లేక ముఖ్యమంత్రి పదవి ఇవ్వలేనందుకు నష్టపరిహారంగానో కానీ సంజీవయ్యను దిల్లీ పిలిపించారు నెహ్రూ. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిని చేశారు.

1962-1964 వరకూ నెహ్రూ హయాంలో, 1971-72 మధ్య ఇందిర హయాంలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షునిగా రెండుసార్లు పనిచేశారు సంజీవయ్య. అలా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షునిగా పనిచేసిన తొలి దళితుడిగా కూడా రికార్డు సృష్టించారు.

"మొట్టమొదటిసారి కాంగ్రెస్ అధ్యక్షుడు అయినప్పుడు ప్రధాని నెహ్రూ లేచి సంజీవయ్యను పిలిచి, "సర్ మీ కుర్చీని అలంకరించండి అంటూ స్వాగతం చెప్పారు. నెహ్రూ అంతటి వారు లేచి తనను సర్ అని పిలిచి అధ్యక్ష స్థానం అలంకరించమనేసరికి ఆనందంతో కన్నీళు పెట్టుకున్నారు సంజీవయ్య" అన్నారు రాధాకృష్ణమూర్తి.

1964, 1970లలో రెండుసార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారాయన. నెహ్రూ, నందా, శాస్త్రి, ఇందిర కాబినెట్లలో కేంద్ర మంత్రిగా పరిశ్రమలు, కార్మిక శాఖలకు పనిచేశారు. కార్మిక శాఖ మంత్రిగా జెనీవాలో, ఐక్యారాజ్య సమితి అనుబంధ అంతర్జాతీయ కార్మిక సదస్సులో ప్రసంగించారు.

కంపెనీలు, ఫాక్టరీలు తమ సిబ్బందికి తప్పనిసరిగా ఒక నెల జీతం బోనస్‌గా ఇవ్వాలనే చట్టం తేవడం ద్వారా సంజీవయ్య పేరు దేశవ్యాప్తంగా మార్మోగింది.

అదే సమయంలో దిల్లీ కేంద్రంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను కలపి ఉంచే ఒక రాజకీయ వేదికగా 'సేవా స్థంబ్' అనే సంస్థ ప్రారంభించారు.

"తరువాత కాలంలో బీఎస్పీ ప్రారంభించిన కాన్షీరాం కూడా 'ఈ విషయంలో నాకు దామోదరం సంజీయవ్య స్ఫూర్తి' అని ఒక ఇంటర్వ్యూలో చెప్పారు" అన్నారు రాధాకృష్ణమూర్తి.

- సంజీవయ్య సాహిత్యం

సంజీవయ్యలో చాలా మందికి తెలియని కోణం సాహిత్యం, సంగీతం. తన జన్మవృత్తాంతంపై స్వయంగా సీస పద్యం రాసుకున్నారాయన.

'కనకాంతులీను కర్నూలు సీమలో%%' అంటూ సాగుతుందా పద్యం. తాను పూజలో పాడుకునేందుకు వినాయకుడు, సరస్వతీ దేవిలపై హంసధ్వని రాగంలో స్తోత్రం రాసుకుని, ట్యూన్ చేసుకున్నారు. భీష్మ జననం అనే హరికథ రాశారు.

ఆయన రాసిన మరికొన్ని సాహిత్య గ్రంథాలు అందుబాటులో లేవు. సీఎంగా మొదటిసారి 'అఖిల భారత తెలుగు రచయితల సంగీతి' నిర్వహించారు.

జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ సంజీవయ్య మిత్రులు. ఒక ప్రాచీన కావ్యంపై చర్చ మా ఇద్దరినీ మిత్రులుగా చేసిందని ఒక సందర్భంలో చెప్పారు భరద్వాజ. 'సంజీవయ్యకు మొక్కెద' అంటూ ఆయనపై కవిత్వం రాశారు దాశరథి.

"మాల దాసరి కులస్తులు స్వతహాగా వాద్యకారులు. పాటలు పాడతారు. అలా అనువంశికంగా వచ్చిన విద్య ఆయనకు రాజకీయంగా బాగా ఉపయోగపడింది. బహిరంగ సభల్లో భారత, భాగవత పద్యాలు పాడుతూ, ఛలోక్తులు విసురుతూ, పౌరాణిక, ఇతిహాస వృత్తాంతాలు చెబుతూ జనాన్ని తన వైపుకు తిప్పుకునేవారు. అందుకే ఆయన బహిరంగ సభలపై ప్రత్యేక ఆసక్తి ఉండేది. జనాన్ని కట్టిపడేసేవారు" అన్నారు ప్రొఫెసర్ మురళీ మనోహర్.

అందరికీ లెక్కల్లో వంద మార్కులు వస్తాయి. కానీ సంజీవయ్యకు అప్పట్లో తెలుగులో 99 మార్కులు వచ్చాయి" అని చెప్పారు రాధాకృష్ణమూర్తి.

సంజీవయ్యకు పిల్లలంటే చాలా ఇష్టం. ఆయనకు పిల్లలు లేరు. సావిత్రి అనే అమ్మాయిని దత్తత తీసుకున్నారు. ఆయన భార్య పేరు కృష్ణవేణి. మాజీ ఎంపీ కెఎస్ఆర్ మూర్తి సంజీవయ్యకు తోడల్లుడు.

సంజీవయ్య షుగర్ వ్యాధితో బాధపడేవారు. 51 ఏళ్ల వయసులో 1972 మే 5 న మరణించారు. 2006లో పార్లమెంటు సెంట్రల్ హాలులో సంజీవయ్య ఫోటో ఆవిష్కరించారు. ఆయన పేరుతో స్టాంప్ కూడా ఆవిష్కరించారు.

## అధిక వడ్డీ వ్యాపారుల మీద చర్యలు తీసుకోవాలి(3,5,10)



**సత్యమేవ జయతే - జోగులాంబ గద్వాలజోగులాంబ గద్వాల :** పేద ప్రజలకు అధికవడ్డీ వేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ ల మీద చర్యలు తీసుకోవాలిపేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని, చక్ర వడ్డీ, భూచక్ర వడ్డీ వసూలు చేస్తూ పేదల రక్తం త్రాగుతూ వారికున్న ఆస్తులను జాప్తు చేస్తూ తీవ్రంగా ఒత్తిడి తీసుకువచ్చి వారి ప్రాణాలు తీస్తున్నారు అధిక వడ్డీ వ్యాపారులు

మాచర్ల ప్రకాష్ ఆల్ ఇండియాఅంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు జోగులాంబ గద్వాలోగులాంబ గద్వాల జిల్లాలో పేద ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని అధిక వడ్డీ వ్యాపారులు అప్పుతీసుకున్న వారిని అనేక ఇబ్బందులకు గురి చేస్తూ చట్టం పరిధిలో ఉన్న పరిమితివడ్డీ ఒక్క రూపాయ వడ్డీ కాకుండా చక్రవడ్డీ, భూచక్ర వడ్డీ క్రింద పేదల ఆస్తులను జాప్తు చేస్తూ పేదల ప్రాణాలు తీస్తున్నారని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ అన్నారు. అధిక వడ్డీ వ్యాపారస్థుల మీద కేసులు నమోదు చేయాలనీ అన్నారు, వారి అధిక వడ్డీ వలన పెదాలు వారికున్న అర్ధ ఏకరో, ఎకరో అధిక వడ్డీ క్రింద భూములు కోల్పోవలసి వస్తుంది, వారి జీవితాన్నే కోల్పోతారనీ అప్పుతీసుకున్న వారిని రక్తం త్రాగుతున్నారని అన్నారు,, జిల్లాలో ప్రైవేట్ ఫైనాన్స్ లు వారి సంస్థ లాబాల కోసం టార్గెట్ పెట్టుకొని ప్రజలదగ్గరికి వచ్చి రుణాలు సులభంగా మంజూరు చేసిన తర్వాత అధిక వడ్డీ వేస్తూ వారి కస్టమర్ల ను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని అన్నారు రిజర్వ్ బ్యాంకు అఫ్ ఇండియా ఆదేశాలు బేకతారు చేసి, ప్రభుత్వ నియమాలు బ్రేక్ చేస్తూ అధిక వడ్డీకే పాల్పడుతూ ప్రజలను వేధింపులకు చేసి వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నారని అన్నారు జిల్లా ఉన్నతాధికారులు అధిక వడ్డీ వ్యాపారుల మీద అధిక వడ్డీ వేస్తున్న ప్రైవేటు ఫైనాన్స్ ల మీద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని వారి వేధింపులు పేదల ప్రాణాలు తీస్తున్నాయని అన్నారు, వడ్డీ ఒక్క రూపాయకంటే ఎక్కువ వడ్డీ తీసుకోరాదని అన్నారు.

### ఆల్ ది బెస్ట్..

### - ఆత్మవిశ్వాసంతో విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాయాలి...

### - జోగులాంబ గద్వాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### - బాసు హనుమంతు నాయుడు గారు




**జోగులాంబ గద్వాల్ : సత్యమేవ జాయతే - జోగులాంబ గద్వాల్** రేపటి నుంచి ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పరీక్షలు వ్రాసే గద్వాల నియోజకవర్గ విద్యార్థిని,విద్యార్థులకు బాసు హనుమంతు నాయుడు గారు ఆల్ ది బెస్ట్ చెప్పారు..

ఇంటర్మీడియట్ పరీక్షలు రాసే విద్యార్థిని విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో రాయాలని మీరు కష్టపడి చదివిన దాన్ని ఇష్టంతో రాసి మంచి ఉత్తీర్ణత సాధించాలని కోరుకుంటున్నాను అని మీ మంచి భవిష్యత్తు కి ఇది పునాది లాంటిదని పరీక్షలు బాగా రాసి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చి వారి కలలను నిజం చేయాలని ఆకాంక్షించారు.అదే విధంగా మంచి ఉత్తీర్ణత సాధించి మీ తల్లి తండ్రులకు,గద్వాల నియోజకవర్గానికి మంచి పేరు తీసుకరావాలన్నారు.ప్రభుత్వం నిర్ణయించిన నిర్ణత సమయానికి హాల్ టికెట్,పెన్నులు,పెన్సిల్,ప్యాడ్ లతో చేరుకోవాలని విద్యార్థులకు సూచించారు....

సత్యమేవ జయతే



## సామాజిక, ఆర్థిక అక్షరాస్యత సాధించుటకు

## కో ఆర్డినేటర్ లు శక్తివంచన లేకుండా కృషి చేయాలి

## - ప్రగతి సేవా సమితి

## వ్యవస్థాపకులు గద్దల జాన్



**సత్యమేవ జయతే – మహబూబాబాద్** మహబూబాబాద్ : పేద, నిరుపేదలు సామాజిక, ఆర్థిక అక్షరాస్యత సాధించుటకు గ్రామ కో ఆర్డినేటర్ లందరు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ పిలుపునిచ్చారు.మంగళవారం మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మున్సిపాలిటీలోని లయన్స్ క్లబ్ లో ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ మండల కో ఆర్డినేటర్ లు మరియు విలేజ్ కో ఆర్డినేటర్ లకు వివిధ సేవా కార్యక్రమాలపై ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకులు గద్దల జాన్ ఆయన కుమార్తె రీనా లతో కలిసి పాల్గొని వారు మాట్లాడుతూ పేద,నిరుపేద, మధ్యతరగతి కుటుంబంలో ఆర్థిక అక్షరాస్యత, మెడికల్ క్యాంపులు, యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ ఉపాధి అవకాశాలు, దేశ,విదేశాల్లో ఉన్నత చదువులకు, మెరిట్ స్కాలర్ షిప్ లు తదితర సేవా కార్యక్రమాలను అందించుటకు గ్రామాల్లో గ్రామ కో ఆర్డినేటర్ లు శక్తివంచన లేకుండా పనిచేయాలని దిశ దశ నిర్దేశించారు. అనంతరం తనకుమార్తె రీనా ను ప్రగతి సేవా సమితి వారసురాలిగా ప్రకటించారు. ఈసందర్భంగా రీనా మాట్లాడుతూ ప్రగతి సేవా సమితి కార్యక్రమాలను ప్రజల ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా ప్రణాళిక బద్దంగా పట్టణ,మారుమూల ప్రాంతాలవారికి కూడా సేవా కార్యక్రమాలు అందేవిధంగా, ప్రగతి సేవా సమితి అధికారులు, సిబ్బందిని కలుపుకొని కృషిచేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ గద్దల రామ్మూర్తి,మహబూబాబాద్ క్లస్టర్ కో ఆర్డినేటర్ ఐనాల పరశు రాములు, తొర్రూరు క్లస్టర్ కో ఆర్డినేటర్ చెడుపాక వెంకన్న, వివిధ మండలాల కో ఆర్డినేటర్ లు జినక సువార్త, ఉపేందర్,కొమ్మాలు,బర్పటి రాధ, చెడుపాక నరేష్,శివ, సుష్మిత, వివిధ గ్రామాల కో ఆర్డినేటర్ లు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లాలో అలుముకున్న కరువు

## ఛాయలు. నీటి ఎద్దడితో ఎండుతున్న పంట పొలాలు



**సత్యమేవ జయతే – రంగారెడ్డి**
రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లాలో కరువు ఛాయలు అలుముకున్నాయి. వేసవి ఆరంభంలోనే అన్నదాతలకు కష్టాలు మొదలైనవి. జిల్లాలో వేసిన వరి పంట పొలాలు నీరు సరిపోక నిండిపోతున్నాయి ఓవైపు రైతు భరోసా రాక అన్నదాతలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టి పంటలు సాగు చేశారు.. కానీ సాగునీరు లేక కళ్ల ముందు పంట పొలాలు ఎండిపోతుండటంతో రైతులు లబోదిబోమంటున్నారు.రంగారెడ్డి జిల్లాలోని 21 మండలాల్లో రైతులు వరి పంటను సాగు చేశారు. సుమారు 50 నుంచి 60 వేల ఎకరాలలో వరి పంటలను సాగు చేశారు. యాచారం మండలంలోని మొండిగౌరెల్లి, చింతకుంట్ల, మంచాల మండలంలోని దాదిపల్లి, బోడకొండ ఎల్లమ్మ తండా తదితర గ్రామాల్లో వరి పంటలు ఎండిపోతున్నాయి. సాగునీరు లేకపోవడం వలన పంటలు ఎండుతున్నాయని రైతులు వాపోతున్నారు. ప్రభుత్వం ఆర్థిక సాయం అందించకపోవడంతో అప్పులు చేసి పంటలు సాగు చేశామని పంటలు ఎండిపోవడంతో అప్పులు తీర్చే మార్గం లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముందు గౌరవెల్లి గ్రామంలో పిచ్చకుంట్ల సత్తయ్య అనే రైతు రెండెకరాల వరి నాటువేగా పూర్తిగా ఎండిపోయింది. అలాగే జాటోత్ కిషన్ వేసిన మూడెకరాలు కూడా సగం వరకు ఎండిపోయింది ఎండిపోయిన పంట పొలాల రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా కట్టమైసమ్మ ఆలయ ద్వితీయ వార్షికోత్సవం.. సురంగల్‌లో శతసప్త చండీయాగం




**సత్యమేవ జయతే – మొయినాబాద్**
మొయినాబాద్ : మొయినాబాద్ మున్సిపాలిటి పరిధిలోని సురంగల్ గ్రామంలో పెద్ద చెరువు కట్టమైసమ్మ దేవాలయం పునఃప్రతిష్టాపన ద్వితీయ వార్షిక మహోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని పునఃప్రతిష్టాపన చేసి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకుని మూడో ఏడాదిలోనికి అడుగుపెట్టిన సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారికి అర్చన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు వేదపండితులతో శత సప్త చండీయాగం నిర్వహించారు. అనంతరం మహిళలతో అమ్మవారికి కుంకుమార్చన కార్యక్రమాన్ని కన్నుల విందుగా నిర్వహించారు. వార్షికోవత్సంలో పాల్గొన్న భక్తులకు అన్నదానం నిర్వహించారు. హోమం కార్యక్రమాన్ని ఆదాయ పన్ను శాఖ మాజీ అధికారి రాములు, కె మల్లేశ్ గౌడ్ దంపతుల చేతులు మీదుగా నిర్వహించారు. కార్యక్రమంలో వ్యాపారవేత్త జైపాల్‌రెడ్డి, ఆలయ నిర్వాహకులు కె మల్లేశ్ గౌడ్, జి నర్సింహ్మారెడ్డి, మాజీ సర్పంచ్ ఏ లావణ్య భాస్కరాచారి, మాజీ ఎంపీటీసీ ఈగ రమాదేవి రవీందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గద్దం అంజిరెడ్డి, మాజీ వార్డు సభ్యులు గద్దం వెంకట్‌రెడ్డి, నిర్దుల మహేందర్‌రెడ్డి, మల్లేశ్, మైసయ్య, జి మహేందర్‌రెడ్డి, సీనియర్ నాయకులు కొంగరి నర్సింహ్మారెడ్డి, పెద్ద వెంకట్‌రెడ్డి, భాస్కరా చారి,ఈగ రవీందర్‌రెడ్డి, పోతుల ప్రభు యాదవ్, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు



**సత్యమేవ జయతే – న్యూఢిల్లీ**
న్యూఢిల్లీ : పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ఇప్పటి వరకు కోర్టు నుంచి తమకు నోటీసులు రాలేదని ప్రతివాదుల తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. ప్రతివాదుల వాదనలు పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ ధర్మాసనం.. రాష్ట్ర ప్రభుత్వం, అసెంబ్లీ కార్యదర్శి సహా ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. పిటిషన్‌పై తదుపరి విచారణను ఈ నెల 25వ తేదీకి ధర్మాసనం వాయిదా వేసింది. 22వ తేదీలోపు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ సందర్భంగా జస్టిస్ బీఆర్ గవాయి మాట్లాడుతూ.. రీజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే దాకా..? అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలి..? ఎంత సమయం కావాలో చెప్పండి. ఆపరేషన్ సక్సెస్ , పేషంట్ డెడ్ అనే తీరు సరికాదు అని మండిపడ్డారు.బీఆర్ఎస్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం వాదించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశామన్నారు. ఆ తర్వాత హైకోర్టులో విచారణ జరిగింది. సింగిల్ బెంచ్ ఇచ్చిన జడ్జిమెంట్‌ను డివిజన్ బెంచ్ రివర్స్ చేసింది. ఇప్పటికి ఏడాది పూర్తయింది. కావాలని ఆలస్యం చేస్తున్నారు అని సుందరం పేర్కొన్నారు.

## వికారాబాద్ జిల్లా కు చెందిన వివాహిత యువతి హైదరాబాద్ లో ఆత్మహత్య.



**సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా వికారాబాద్ టౌన్.** ఉన్నత చదువులు చదివి సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తూ ఏర్పడిన పరిచయం ప్రేమగా మారిన జంట ప్రేమించి, పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకున్నారు. పెళ్లయిన ఆరు నెలలు గడవకముందే ఇద్దరి మధ్య తరచూ గొడవలు ప్రారంభమై తీవ్ర మనస్థాపానికి గురైన భార్య ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు పోలీసుల కథనం ప్రకారం%వికారాబాద్ జిల్లా, తోర్ మామిడి కమలాపురం ప్రాంతానికి చెందిన దేవిక (25) పుణేలో ఎంబిఏ పూర్తి చేసి నగరంలోని ఓ సాఫ్ట్ వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నది. ఐఐటి ఖరగ్ పూర్ లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన మంచిర్యాలకు చెందిన సద్గుర్తి సతీష్ చంద్ర కూడా దేవిక పనిచేస్తున్న సాఫ్ట్ వేర్ సంస్థలోనే ఇంజనీర్ గా పనిచేస్తున్నాడు. ఒకే కార్యాలయం కావడంతో దేవిక, సతీష్ చంద్రల మధ్య పరిచయం ఏర్పడి, ప్రేమగా మారడంతో ఇద్దరు పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇరువైపుల పెద్దలను ఒప్పించి గత ఆగస్టు 23వ తేదీన గోవాలో వైభవంగా వివాహం చేసుకున్నారు.

వివాహం అనంతరం భార్య, భర్తలు రాయదుర్గం పరిధిలోని ప్రశాంతిహిల్స్ లో కాపురం పెట్టారు. పళ్లున కొద్దిరోజులకే భార్య, భర్తల మధ్య గొడవలు ప్రారంభమయ్యాయి. ఈ మధ్య కాలంలో ఇద్దరి మధ్య తరచూ గొడవలు చోటుచేసుకుంటున్నాయి. ఇదే క్రమంలో ఆదివారం రాత్రి 11 గంటల ప్రాంతంలో దేవిక, సతీష్ చంద్రలు ఇంట్లో గొడవ పడ్డారు. దీంతో మనస్థాపానికి గురైన దేవిక తన గదిలోకి వెళ్లి లోపలి నుంచి గడియ పెట్టుకుంది. శతీష్ చంద్ర సైతం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి అర్ధరాత్రి 12 గంటల తరువాత తిరిగి వచ్చాడు.అప్పటికీ దేవిక గది తలుపులు పెట్టి ఉండడంతో తలుపు తట్టి చూడగా, లోపలి నుంచి గడియపెట్టి ఉండడంతో నిద్రపోయిందని భావించి తనగదిలోకి వెళ్లి నిద్రపోయాడు. తెల్లవారు జామున లేచిన సతీష్ చంద్ర మరోసారి దేవిక గది తలుపుతట్టినా స్పందించలేదు. ఉదయం పనిమనిషి వచ్చి తలుపుకొట్టినా దేవిక తలుపు తీయలేదు. మరోవైపు ఉదయం 10 గంటలకు దేవిక ఆఫీసుకు వెళ్లాల్సి ఉండగా, అప్పటికీ తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చిన సతీష్ చంద్ర గది తలుపులు బద్దలుకొట్టి చూడగా, గదిలో ఉన్న సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని కనిపించింది.స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న రాయదుర్గం పోలీసులు సంఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు మృతురాలి తల్లి రామలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. కాగా కట్నం కోసం తరచూ శతీష్ చంద్ర వేదించడంతోనే తన కుమార్తె మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తల్లి పోలీసులకు పిర్యాదు చేసింది..

## మా నాన్నే నాకు గొప్ప అమ్మ!



**సత్యమేవ జయతే – లైఫ్ స్టోరీస్** "గంగాదాస్! నిన్ను ప్రిన్సిపాల్ మేడం పిలుస్తున్నారు!"
ఆయా వచ్చి చెప్పిన మాటలకు ఎండలో మొక్కలకు కుదురు తవ్వుతున్నగంగాదాస్ అదిరిపడ్డాడు.
"దేనికి?" అడిగాడు ఆయాను.
"ఏమో! నాకేమి తెలుసు?" అంటూ వెళ్లిపోయింది ఆమె.
చేతులకు ఉన్న మట్టిని గబగబా బకెట్ లోని నీళ్ళల్లో ముంచి కడిగేసుకున్నాడు. తలపాగా విప్పి చెమటలు కారుతున్న ముఖాన్ని తుడుచుకున్నాడు.
వడివడిగా అడుగులు వేస్తూ కారిడార్ చివరన ఉన్న ప్రిన్సిపాల్ రూమ్ వేపు వెడుతున్నాడు. అతని మనసులో ఆందోళన. ఏమి జరిగింది? మొక్కల గురించా? ఎక్కడైనా పొరపాటు చేశానా? లేక తన పిల్ల ఏమైనా తప్పు చేసిందా? ఎవరినయినా కొట్టిందా? అలా చెయ్యదే! ఏమి జరిగింది? ఇన్ని రోజులుగా ఒక్కసారీ ఎప్పుడూ తనను పిలవని ప్రిన్సిపాల్ మేడం ఎందుకు పిలిచారు?
అడుగులు తడబడుతున్నాయి. గుమ్మం దగ్గరకి వెళ్ళాడు. చిన్నగా స్ప్రింగ్ డోర్ మీద శబ్దం చేశాడు."అమ్మగారండీ!" లో గొంతుకతో పిలిచాడు.
"లోపలికి రా!" ప్రిన్సిపాల్ గొంతు అధికారికంగా వినిపించింది.
అతనిలో ఆందోళనపెరిగిపోయింది.
కళ్ళజోడు పెట్టుకుని, తెల్లని కాటన్ శారీ కట్టుకుని, తెల్లని జుట్టుతో ఉన్న ప్రిన్సిపాల్ ని చూడగానే వంగివంగి నమస్కరించాడు.
ఆమె తన టేబుల్ మీద ఉన్న ఒక కాగితం తీసి అతనికి ఇస్తూ "చదువు" అంది.
వణికిపోయాడు గంగాదాస్
"మేడం నేను చదువుకోలేదు. నాకు ఇంగ్లీష్ రాదు. తెలుగు కూడా రాదు. ఏదైనా పొరపాటు చేస్తే మన్నిచండమ్మా! తప్పు చేస్తే ఇంకొక్క అవకాశం ఇవ్వండమ్మా!దయగల మీరే పొమ్మంటేఎక్కడకిపోవాలమ్మా?"దీనంగా అన్నాడు గంగాదాస్.
అతడికళ్ళల్లోనీళ్ళుఆగడంలేదు.
"మీదయవలననేనునాకూతురినిఇక్కడచదివించుకుంటున్నాను.మీరుపొమ్మంటేదానికిఇలాంటి స్కూల్ లో నా జన్మలో చేర్చలేనుతల్లీపొమ్మనిఅనకండమ్మా,వణికిపోతున్నాడు.
"అరెరే! ఏదేదోఊహించేసుకోకు! మేము నీ పిల్లకి సీటు ఇచ్చింది ఆమె తెలివి తేటలు చూసి, నువ్వు మా సిన్సియర్ వర్కర్ వి కాబట్టి.ఈ కాగితం నీకు చదివి పెట్టడానికి టీచర్ గారిని పిలుస్తా ఉండు! ఇది నీ కూతురు రాసినదే! నీకు అది చదివి వినిపించాలి! అనిపించి నిన్ను పిలిపించాను. ఇది నువ్వు వినాలి!"
ప్రిన్సిపాల్ గారి పిలుపు విని సరోజ టీచర్ అక్కడకి వచ్చింది. ఆమె ఆ పేపర్ తీసుకుని చదవడం మొదలు పెట్టింది "ఈ రోజు మా క్లాసులో మాతృ దినోత్సవం గురించి వ్యాసం రాయమన్నారు.
'నేను ఒక పల్లెటూరిలో పుట్టాను.
అక్కడ ఇప్పటికీ విద్య,వైద్యం అనేవి రెండూ గగన కుసుమాలే పిల్లలను కనడం అంటే ఆడవాళ్ళకు మళ్ళీ పుట్టడమే
మా పల్లెటూళ్ళల్లో! పిల్లలను కనలేక పురిటిలోనే చనిపోయే తల్లులు ఎక్కువ మా ఊరిలో! అలాగే మా అమ్మకూడా నన్ను కంటూ తను కన్ను మూసింది.
నన్ను తన చేతుల్లోకి తీసుకోకుండానే, తన దగ్గర పాలు తాగకుండానే పురిటిలోనే చనిపోయింది.
నన్ను తన చేతులలోకి తీసుకున్నది అప్పటికీ ఇప్పటికీ మా నాన్న ఒక్కడే!
'తల్లిని చంపి పుట్టాను' అన్నారు– చాలామంది.
"శనిగొట్టుదానిని" అన్నారు. ఎవ్వరూ నన్ను కనీసం ఎత్తుకునేవారు కారు!
నాన్నను మళ్ళీ పెళ్లి చేసుకోమని అమ్మమ్మ, నాన్నమ్మా, తాతలూ అందరూ బలవంతం చేశారు.
కొడుకును కనమని ఎందరు ఎన్ని రకాలుగా చెప్పినా నాన్న వినలేదు. ఆ ఊళ్ళో ఉంటె వాళ్ళు అందరూ అలాగే బలవంతం చేస్తారని ఉన్న ఇంటినీ, అన్నిటినీ వదిలి నన్ను .. రోజుల పిల్లను ఎత్తుకుని నాకోసం నాకు అన్నీ తానే కావాలని, నా జీవిత ఔన్నత్యం కోసం తనకు అక్కడ ఉన్న అన్ని సౌకర్యాలనూ వదిలి వట్టి చేతులతో, నా మీద ప్రేమతో, నన్ను పెంచాలి అనే కసితో ఈ పట్టణం వచ్చేశాడు.
చిన్నప్పుడు నాకోసం ఎన్నెన్ని కష్టాలు పడి ఉంటాడో! ఇప్పుడు తలచుకుంటూ ఉంటె అనిపిస్తుంది. ఒక్కటే రొట్టె ఉంటె తనకు రొట్టెలు ఇష్టం ఉండవు అనేవాడు. నాకు ఇప్పుడు తెలుస్తోంది నా ఆకలి తీరితే తన ఆకలి తీరిపోయినట్లు నాన్న అనుకునేవాడు అని! తాను పస్తులు ఉంటూ నాకు తినిపించాడు అని ఇప్పుడు తెలుస్తోంది! తన శక్తికి మించి నాకు ఎన్నో సదుపాయాలూ నాన్న నాకు కల్పించాడు.
నన్ను ఈ స్కూల్ లో చదివించడం కోసం నాన్న ఇక్కడ తోటమాలిగా చేరాడు!
ప్రేమ ఆప్యాయత అనేవి అమ్మకు మారుపేర్లు అయితే అవి నేను పొందుతున్నది నాన్న నుండి!
సానుభూతి అనేది అమ్మకు నిర్వచనం అయితే మా నాన్నే నాకు అమ్మ!
అమ్మకు ప్రతిరూపం త్యాగం!!
అయితే మా నాన్న త్యాగం ముందు అది చాలా తక్కువ!
ప్రేమ,ఆప్యాయత,త్యాగం,సానుభూతి ఇలాంటి పదాలకు నిర్వచనం "అమ్మ" అయితే మా నాన్న అంతకన్నా ఎక్కువ నాకు!!
మా నాన్న ప్రపంచంలోని అందరి అమ్మల కన్నా గొప్ప అమ్మ!!!
ఈ మాతృదినోత్సవం సందర్భంగా నేను నా తండ్రికి ఈ ప్రపంచం లోని తల్లితండ్రులు అందరికన్నా గొప్పవాడిగా సెల్యూట్ చేస్తున్నా!
ఇంకా ఈ స్కూల్ లో ఉన్న తోటమాలి నా తండ్రి అని గర్వంగా చెప్పుకుంటాను!
ఈ వ్యాస రచనలో నేను ఫెయిల్ కావచ్చు. నాటీచర్ కి ఇది నచ్చకపోవచ్చు కానీ నిస్వార్ధ ప్రేమకు ప్రతిరూపం అయిన నా తండ్రికి ఇది నేను అర్పించే కృతజ్ఞత!
చదువుతున్న సరోజ టీచర్ గొంతులో కన్నీటి జీర!
వింటున్న ప్రిన్సిపాల్ చీర చెంగుతో కళ్ళను అద్దుకుంటోంది.
గంగాదాస్ వెక్కి వెక్కి ఏడుస్తూ ఏడుపు దిగమింగు కుంటున్నాడు.
ఆ ఎ.సి. గది నిశ్శబ్దంగా అతడి వెక్కిళ్ళ చప్పుడు వింటోంది.
ఆ పేపర్లను సరోజ టీచర్ చేతులలోనుండి తీసుకున్నాడు. గుండెలకు హత్తుకున్నాడు. నిలబడలేక పోతున్నాడు. ప్రిన్సిపాల్ మేడం అతడికి దగ్గరగా వచ్చింది. కుర్చీ దగ్గరకి తీసుకు వెళ్ళింది. కూర్చో బెట్టింది తన టేబుల్ మీద ఉన్న గ్లాసులో నీళ్ళను అతడి చేతికి ఇచ్చింది. ఆమె గొంతులో ఏదో తెలియని ఆర్ద్రత.
"గంగా దాస్! మీ అమ్మాయి రాసిన ఈ వ్యాసానికి మేము 10/10 మార్కులు ఇచ్చాము. 'మాతృదినోత్సవం' సందర్భంగా ఇంతకంటే గొప్ప వ్యాసం ఎవరూ రాయలేరు!ఎందుకంటే ఇది ఒక కూతురు తన తల్లి పట్ల చూపే అభిమానానికి వెయ్యి రెట్లు అభిమానాన్ని వ్యక్తపరుస్తున్న వ్యాసం!మేము రేపు మన స్కూల్ లో 'మాతృదినోత్సవం' జరపబోతున్నాము. దానికి ముఖ్య అతిథి నువ్వే!నిన్ను మించిన తల్లి ఇంతవరకూ మా స్కూల్ చరిత్రలో మాకు తెలీదు.
అందుకే నీకు సత్కారం చెయ్యాలనినిర్ణయించుకున్నాము. నీ అంగీకారం కోసమే నిన్ను పిలిపించాను." అంది.
"మేముఈసత్కారంచెయ్యడానికి ముఖ్య కారణం పిల్లలను తల్లులే కాదు తండ్రులు కూడా అమితంగా ప్రేమిస్తారు అనే విషయం అందరికీతెలియాలని!
నీవు చేసిన త్యాగానికి, నీవు నీ కుమార్తె పట్ల చూపిన ప్రేమకు గుర్తింపుగా ఈ సత్కారం చెయ్యాలనుకుంటున్నాము.ఇది ఎందరికో స్ఫూర్తిదాయకం కావాలి. నిన్ను గౌరవించడం ద్వారా మీ అమ్మాయి తన తండ్రి 'ప్రపంచంలో గొప్ప తల్లి' అన్న మాటలను నిజం చెయ్యాలి అనుకుంటున్నాము.మాస్కూల్ లోఒక గొప్ప తండ్రి ఉన్నాడు అని పిల్లల తల్లి తండ్రులకుచెప్పాలిఅనుకుంటున్నాము.నువ్వుమా బడి తోటలో పూలచెట్లనుకాపాడేతోటమాలివి మాత్రమే కాదు,నీ జీవితపు తోటలో పూసిన పూబాలను కాపాడుతున్న ఒక చక్కటి తోటమాలివి!

## ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన డి ఆర్ డి ఎ....



సత్య మేవ జయతే వికారాబాద్ టౌన్. వికారాబాద్ మండలం నారాయణపూర్ గ్రామం ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ మరణించిన విషయం తెలుసుకొని వారి స్వగృహం లో మరణానికి గల కారణాలు తెలుసుకొని వారి భౌతికకాయానికి నివాళులు అర్పించి డి ఆర్ డి ఎ కార్యలయం తరపున అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం 20,000/– ల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది

సత్యమేవ జయతే



## ఎడిటోరియల్

# పెట్టుబడుల పేరిట ఓట్లకు గాలం

ఈశాన్య ప్రాంతంలోని రాష్ట్రాల వ్యాప్తంగా ఒక వైపు సామాజిక కల్లోలాలు, జాతుల మధ్య దౌర్జన్యకాండలు, తిరుగుబాటు వర్గాలు, అధ్వాన మౌలిక వసతులు, కమ్యూనికేషన్, రో డ్డు పరిస్థితులను, మరొక వైపు ఈ ప్రాంతానికి అనేక కోట్ల రూపాయలు విలువ చేసే పెట్టుబడులు తీసుకురావడం ద్వారా అభివృద్ధి చెందిన ఈశాన్య ప్రాంతం గురించి వచ్చే ప్రకటనలను పరిశీలించినప్పుడు ఈశాన్య భారతంలో అస్సాం, ఇతర రాష్ట్రాలకు సంబంధించిన రెండు పరస్పర విరుద్ధ దృశ్యాలు మనకు గోచరిస్తా యి. అస్సాంలోకి మరింతగా పెట్టుబడులు తీసుకువచ్చేందుకు ఏడు సంవత్సరాల కాలంలోనే 'అద్వాంజ్ అస్సాం 1.0, అడ్వాంజ్ అస్సాం 2.0' పేరిట రెండు మెగా పెట్టుబడుల శిఖరాగ్ర సదస్సులు నిర్వహించారు.అడ్వాంజ్ 1.0 శిఖరాగ్ర సదస్సును 2018లో నిర్వహించారు. మీడియా లో భారీ ఎత్తున ప్రచారంతో రాష్ట్రంలో పెట్టుబడుల కోసం అనేక ఎంఒయులపై సంతకాలు చేశారు. అయితే, ఎన్ని ఎంఒయులు రాష్ట్రంలో చివరకు పెట్టుబడులు తీసుకువచ్చాయో మనకు తెలియదు. కొత్తగా భారీ పరిశ్రమలు, తయారీ ప్రాజెక్టులు మొదలైనవి ఏర్పాటు వంటి ప్రధాన పరిణామం ఏదీ మనకు కానరాలేదు. అందుకు భిన్నంగా ఇప్పటికే ఉన్న అనేక పరిశ్రమలు మూతపడడమో లేక మూసివేతకు సిద్ధంగా ఉండడ మో జరిగింది. మోడీ ప్రభుత్వం కింద భారతీయ ఆర్థి క వ్యవస్థ పరిస్థితి గడచిన 14 ఏళ్లలో మెరుగుపడలే దు. భారతీయ ఆర్థిక వ్యవస్థ నిరాశాజనక స్థితిలో ఉం దని వివిధ నివేదికలు సూచిస్తున్నాయి. భారతదేశంలోని టాప్ 10 శాతం మంది 1990 లో జాతీయ ఆదాయంలో 34 శాతంపై ఆధిపత్యం వహించారని బ్లూమ్ వెంచర్స్ రూపొందించిన 'సింధు లోయ వార్షి క నివేదిక 2025' వెల్లడించింది. ఆ సంఖ్య 2025 నాటికి 57.7 శాతానికి పెరిగింది. వెంచర్ క్యాపిటల్ సంస్థ బ్లూమ్ వెంచర్స్ అధ్యయనాన్ని ఉటంకిస్తున్న మీడియా వార్తల ప్రకారం, దేశ జనాభాలో 90 శాతం మంది సుమా రు 100కోట్ల మంది భారతీయులకు వస్తువు లు లేదా సేవల కొనుగోలుకు విచక్షణాధికార వ్యయ శక్తి లేదు. ఆ నివేదికపై బిబిసి విశ్లేషణ ప్రకారం, ఆసియాలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థలో 'వినియోగ వర్గం' పరిమాణంలో పెరగడం లేదు, కానీ, మరింతగా ధనవంతు లు అవుతున్నారు.సంపన్నులు మరింత సంపన్నులు అవుతున్నారని, ధనవంతుల మొత్తం సంఖ్య స్తంభన స్థితిలో ఉందని విదితం అవుతోంది. తాజా వినియోగం క్షీణత తీవ్రతరమైందని, ఇందుకు కొనుగోలు శక్తి తగ్గడమే కా కుండా, ఆర్థిక పొదుపు మొత్తాల్లో తగ్గుదల, సామూహిక రుణభారం పెరుగుదల కారణమని నివేదిక తెలిపింది. అటువంటి పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోడీ అస్సాంను, ఈశాన్య ప్రాంతాన్ని చైతన్యమంతమైన ఆర్థిక వ్యవస్థగా ఎలా అభివృద్ధి చేస్తారో చూడవలసి ఉంటుంది. దేశంలోని అదానీ, అంబానీ, జిందాల్, చంద్రశేఖరన్ వంటి బడా పారిశ్రామికవేత్తలు భారీ పెట్టుబడులపై వాగ్దా నం చేయడానికి శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు.అ స్సాంను వర్ధమాన పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దే కృషి లో భాగంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూప్, వేదాం త, టాటా గ్రూప్ వచ్చే కొన్ని సంవత్సరాల్లో రాష్ట్రంలో అనేక వేల కోట్ల రూపాయలు విలువ చేసే పెట్టుబడులకు వాగ్దానం చేశాయి.వారు అస్సాం ప్రభుత్వ మెగా పెట్టుబడి సమ్మిట్ 'అద్వాంజ్ అస్సాం 2.0'లో భారీగా వాగ్దా నం చేసిన పారిశ్రామికవేత్తలు. చైనా, దక్షిణ కొరియా, తైవాన్, ఇండోనేషియా, సింగపూర్, మలేషియా నుంచి మదుపరుల ప్రతినిధులు కూడా సమ్మిట్‌లో పాల్గొన్నారు. అయితే, రాష్ట్రంలో అటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అదే మొదటి సారి కాదు.దేశంలోని మెట్రోల్లో, విదేశాల్లోను ప్రభుత్వం అటువంటి సమ్మిట్‌లు పెక్కింటిని నిర్వహించింది. అటువంటి స మ్మిట్‌ల విజయాన్ని సూచించే ఎటువంటి గణాంకాలనూ ప్రభుత్వం బహిరంగ వేదికల్లో పొం దుపరచలేదు.'ఇప్పుడు, అస్సాం ఆగ్నేయ ఆసియా కు, భారత్‌కు ప్రవేశమార్గం (గేట్‌వే)గా ఆవిర్భవిస్తోంది. సామర్థ్యా న్ని మరింతగా పెంచడానికి ప్రభుత్వం 'ఉన్నతి' (అభివృద్ధి)గా కూడా పేర్కొంటున్న ఈశాన్య పరివర్తనాత్మక పారిశ్రామికీకరణ పథకం' ను ప్రారంభించింది. ఈ పథకం అస్సాం సహా ఈశాన్య ప్రాంతం వ్యాప్తంగా పరిశ్రమలు, పెట్టుబడులను, పర్యాటకాన్ని పెంపొందిస్తుంది. ఈ పథకాన్ని, అస్సాం అపరిమిత అవకాశాలను ఉపయోగించుకోలసిందిగా ఇక్కడి పరిశ్రమ పెద్దలు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నాను. అస్సాం సహజ వనరులు, వ్యూహాత్మక స్థానం దీనిని ఇష్టపడే పెట్టుబడి గమ్యస్థానంగా చేస్తున్నా యి' అని ప్రధాని సమ్మిట్‌లో చెప్పారు.అస్సాం ప్రభుత్వ పెట్టుబడి సమ్మిట్ 'అద్వాంజ్ అస్సాం 2.0'కు ముందు ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ మాట్లాడుతూ.. భారత ఈశాన్య ప్రాంతానికి వ్యతిరేకంగా జారీ చేసిన పర్యాటక సలహా పత్రాలను సమీక్షించవలసిందిగా దేశాలకు నచ్చజెప్పేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని తెలియజేశారు. అస్సాంను భారతదేశంలోని ఇతర ఈశాన్య రాష్ట్రాలతో 'కలపరాదు' అని, రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించడానికి ఆ సలహా పత్రాలు అవరోధాలు అని హిమంత శర్మ శనివారం వాదించారు. 'పర్యాటక వ్యతిరేక సలహా పత్రాన్ని ఉపసంహరించనిదే విదేశీ పెట్టుబడులు సాధ్యం కావు. ఎవరైనా రాష్ట్రానికి స్వేచ్ఛగా రాలేకపోతే వారు ఇక్కడ ఎలా మదుపు చేస్తారు? విదేశాంగ శాఖ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ చొరవలు, నా వ్యక్తిగత చర్చల ద్వారా జపాన్, ఆస్ట్రేలియా దౌత్య కార్యాలయాలు ఇప్పటికే చర్యలు తీసుకున్నాయి' అని అస్సాం ముఖ్యమంత్రి పేర్కొన్నారు.కల్లోలిత సాంఘిక, రాజకీయ పరిస్థితులు, తిరుగుబాటు వర్గాల చర్యలు మొదలైనవాటి కారణంగా భారత ఈశాన్య ప్రాంత రాష్ట్రాలను సందర్శించవద్దని యునైటెడ్ స్టేట్స్, యూరోపియన్ దేశాలతో సహా అనేక పాశ్చాత్య దేశాలు సలహా పత్రాలు విడుదల చేశాయి.

# ఇదా అగ్రరాజ్య పెద్దరికం?



%రష్యా భూతాన్ని చూపించి భయపెట్టి ఉక్రెయిన్ మెడలు వంచి అక్కడి ఖనిజసంపదను కొల్లగొట్టడానికి శాంతి చర్చల ముసుగులో అమెరికా చేసిన తొలి విడత భేటీ చివరకు బెడిసికొట్టింది. శాంతియుత దౌత్య చర్చలకు వేదికగా నిలిచే ఓవల్ కార్యాలయంలో శుక్రవారం చోటుచేసుకున్న అనూహ్య పరిణామాలు ఒక్కసారి ఉలికిపాటు కలిగించాయి. భేటీలో మొదట కొంతసేపు సామరస్యంగా సాగినా, భవిష్యత్తులో తమపై రష్యా ఏదైనా దురాక్రమణకు పాల్పడితే రక్షణ కల్పించాలని జెలెన్ స్కీ ఒత్తిడి చేయడం అమెరికా అధ్యక్ష, ఉపాధ్యక్షులకు నచ్చలేదు. వారి దృష్టిలో పుతిన్ నియంతకాదని, జెలెన్‌స్కీయే నియంత అన్న అభిప్రాయం నాటుకుంది. తరువాత శాంతి చర్చలకు సంబంధించి తాము చేసిన ప్రతిపాదనలను అంగీకరించాలని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీవాన్స్ డిమాండ్ చేసిన తరువాతనే చర్చలు వేడెక్కడం ప్రారంభించాయి.భేటీ మొదట్లో ఉక్రెయిన్‌కు ఆయుధాల సరఫరా కొనసాగిస్తామని, అయితే ఆయుధాల సరఫరా కన్నా యుద్ధాన్ని ముగింప చేయడానికి, ఇతర అంశాలపై దృష్టి కేంద్రీకరించడానికే ప్రయత్నిస్తున్నామని ట్రంప్ వెల్లడించినా భేటీ బెడిసికొట్టిన తరువాత ఆ ఆలోచనలు మారుతున్నట్టు కనిపిస్తోంది. ఉక్రెయిన్ అస్తిత్వానికి భంగం కలిగించే అమెరికా ఆంక్షలకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ ఎక్కడా రాజీపడలేదు. ఓవెల్ ఆఫీసులో అమెరికా అధ్యక్షుడు, మరో దేశాధ్యక్షుడి మధ్య జరిగిన అతిపెద్ద వాగ్వాదం ఇదే కావడం విశేషం. ఈ చర్చల తీరు పరిశీలిస్తే ఉక్రెయిన్, రష్యాల మధ్య వైరాన్ని మాపడానికి మధ్యవర్తిత్వం వహించే అగ్రరాజ్యం ఏకపక్షంగా రష్యాకే వత్తాసు పలుకుతూ ఉక్రెయిన్‌ను బెదిరించడం, హెచ్చరించడం కనిపించింది. అయితే ట్రంప్ హెచ్చరికలకు ఏమాత్రం బెదరకుండా జెలెన్ స్కీ గట్టిగానే సమాధానం ఇచ్చారు. రష్యా అధ్యక్షుడు పుతిన్ ఓ హంతకుడని, ఆయనతో రాజీపడే ప్రసక్తే లేదని జెలెన్ స్కీ నిర్భయంగా చెప్పారు.

అయితే జెలెన్ స్కీ వాదనకు అవకాశం సరిగ్గా ఇవ్వలేదు. ఆయనపై ఎదురు దాడి కనిపించింది. ఉక్రెయిన్‌కు అమెరికా చేసిన సాయానికి కూడా కృతజ్ఞతలు చెప్పడం లేదని జెలెన్ స్కీపై అమెరికా నేతలు ఆక్షేపించారు. వాస్తవాలను పరిశీలిస్తే 2022 నుంచి రష్యాతో యుద్ధం మొదలైనప్పటి నుంచి ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ అమెరికా తమకు సాయం చేస్తున్నందుకు కనీసం 33 సార్లయినా అమెరికాకు, ఇదివరకటి అధ్యక్షుడు జో బైడెన్‌కు కృతజ్ఞతలు తెలిపిన సంఘటనలు ఉన్నాయి. అవన్నీ పరిగణనలోకి తీసుకోకుండా ట్రంప్ ప్రభుత్వం ఏదో ఒకసాకు చూపించి జెలెన్ స్కీని అవమానించడమే అన్నట్టు ఈ భేటీ సాగింది. భేటీ నుంచి మధ్యలోనే జెలెన్ స్కీ బయటకు వెళ్లిపోయారు.అర్ధాంతరంగా భేటీ ముగిసాక జెలెన్ స్కీ ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్‌నకు క్షమాపణ చెప్పాల్సిన అవసరం లేదని వ్యాఖ్యానించారు. ట్రంప్, పుతిన్ మధ్య సంబంధం పైనా జెలెన్ స్కీ స్పందిస్తూ ట్రంప్ తటస్థంగా ఉండాలని, తమ వైపే ఉండాలని తాను కోరుకుంటున్నట్టు చెప్పారు. అమెరికా సాయం లేనిదే రష్యా సైన్యాలను ఢీకొనడం సాధ్యం కాదన్న అభిప్రాయంతో ఉన్నారు. కానీ ట్రంప్ మాత్రం జెలెన్ స్కీపై వ్యతిరేక భావంతోనే ఉన్నారు. శాంతి చర్చలకు జెలెన్ స్కీ తిరిగి వచ్చినప్పటికీ అందుకు తాను సిద్ధంగా లేనని, పైగా జెలెన్ స్కీ శాంతిని కోరుకోకుండా మరేదో ఆశిస్తున్నారని ట్రంప్ తెలిపారు. ఈ భేటీ అర్ధాంతరంగా ముగిసిపోవడాన్ని రష్యా ఎద్దేవా చేసింది. అమెరికా పట్ల అమర్యాదగా ఉన్న ఉక్రెయిన్‌కు ఈ పరిణామం గట్టిదెబ్బ అని, జెలెన్ స్కీకి ఇలా జరగాల్సిందే అని దుయ్యబట్టింది. శుక్రవారం నాటి భేటీ తరువాత ఐరోపా దేశాల్లో ప్రకంపనలు కనిపించాయి. ఫ్రాన్స్, జర్మనీ, బ్రిటన్ తదితర ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌కు తమ అండదండలను పునరుద్ఘాటించాయి.

ఐరోపా దేశాలకు, అమెరికాకు మధ్య కొనసాగుతున్న అట్లాంటిక్ కూటమి విషయంలో అమెరికా రష్యా మైత్రి వల్ల వివాదాస్పద పరిస్థితి ఏర్పడవచ్చని, అందుకనే ఐరోపా దేశాలన్నీ ఉక్రెయిన్‌కు మద్దతు ఇచ్చే విషయంలో సమైక్యంగా, పటిష్టంగా ఉండాలని ఐరోపా యూనియన్ విదేశాంగ విధానం చీఫ్ కజా కల్లాస్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఇప్పుడు స్వేచ్ఛా ప్రపంచానికి కొత్త నాయకత్వం అవసరమని ఆమె పిలుపునిచ్చారు. ఐరోపా యూనియన్ దీన్ని ఒక సవాలుగా తీసుకోవాలని హెచ్చరించారు. ఉక్రెయిన్‌పై యుద్ధం విషయంలో భవితవ్యంపై చర్చించడానికి లండన్‌లో ఐరోపా దేశాల నాయకులు సమావేశం అవుతున్నారు. ఇదే విధంగా ప్రత్యేక ఐరోపా సదస్సు కూడా మార్చి 6న యూరోపియన్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ఆంటోనియో కోస్టా నేతృత్వంలో ఏర్పాటవుతోంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీకి భరోసా ఇస్తూ యూరోపియన్ నేతలు సందేశాలు పంపిస్తున్నారు.

'మీరు ఒంటరివారు కాదు, మీ వెంట మేం ఉన్నాం' అని పోలేండ్ ప్రధాని డొనాల్డ్ టస్క్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్ వెల్లడించారు. జర్మనీ, ఇటలీ, స్వీడన్, న్యూజిల్యాండ్ ఈ విధంగా ఐరోపా దేశాలన్నీ తమ ఎక్స్ ద్వారా సందేశాలు పంపించడం విశేషం. దీనికి జెలెన్ స్కీ స్పందిస్తూ అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఇదిలా ఉండగా బైడెన్ ప్రభుత్వ కాలంలో ఉక్రెయిన్‌కు బిలియన్ల డాలర్ల కొద్దీ ఆర్థికసాయం అందించడానికి, అలాగే నౌకల ద్వారా ఆయుధాలను సరఫరా చేయడానికి తీసుకున్న నిర్ణయాలు ఇప్పుడు రద్దయ్యే పరిస్థితి ఏర్పడుతుందని ఉక్రెయిన్ రాజకీయ విశ్లేషకులు వొలొడిమీర్ ఫెసెంకో తన అభిప్రాయం వెల్లడించడం గమనార్హం.

# కేజ్రీ వ్యూహం మారితేనే మునుపటి క్రేజ్!



ఈ ఎన్నికలలో ఓడించినంత మాత్రాన జాతీయ రాజకీయాలలో కేజ్రీవాల్ ఉనికిని ధ్వంసం చేశామనుకొంటే పొరపాటే కాగలదు. భారత రాజకీయ చరిత్రలోనే కుల బలం లేదా రాజకీయ వారసత్వ అండదండలు లేదా సినీ గ్లామర్ లేకుండా సామాన్య వ్యక్తిగా ఢిల్లీ మురికివాడల నుండి తన ప్రజాజీవనం ప్రారంభించి పుష్కరకాలం పాటు ఢిల్లీలో అధికారంలో ఉండటం ద్వారా కేజ్రీవాల్ ఓ చరిత్ర సృష్టించారని చెప్పవచ్చు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఒక సామెత చెబుతుండేవారు. పీవీజీ రాజు అధికారంలో ఉంటే, మర్రి చెన్నారెడ్డి ప్రతిపక్షంలో ఉంటె ప్రమాదమని కాంగ్రెస్ అదిష్టా నం భావించేది. అందుకనే పీవీజీ రాజు నాటి ప్రధాని పండిట్ నెహ్రూతో తలపడగల నేత అయినప్పటికీ పీవీజీ రాజును పదవులకు చాలావరకు దూరంగా ఉంచేవారు. కేంద్రం లో కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మా త్రం చెన్నారెడ్డిని ముఖ్యమంత్రిగా చేసేవారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి పదవి నుంచి దించి నా గవర్నర్ పదవిలో ఉంచేవారు గానీ ఖాళీగా ఉండనిచ్చేవారు కాదు. అదేవిధంగా ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్‌కు పార్లమెంటులో ఉన్న సంఖ్యాబలం చెప్పుకోదగినది కానప్పటికీ అయన ఉనికి చూస్తేనే ప్రధాన జాతీ య పక్షాలైన బిజెపి, కాంగ్రెస్ భయపడుతున్నాయి.ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తిరుగులేదనుకున్న కేజ్రీవాల్ ను పట్టుబట్టి ఈ రెండు పక్షాలు ఓడించాయి. అందుకోసం 27 ఏళ్ళ తర్వాత బిజెపి అధికారంలోకి వచ్చేందుకు పరోక్షంగా కాంగ్రెస్ సహకరించింది. వరుసగా మూడోసారి ఒక్క ఎమ్మెల్యే సీటు గెలవలేక పోయినా ఆప్‌కు అధికారం దక్కక పోవడంతో కాంగ్రెస్ సంబరాలు చేసుకున్నట్లు కనిపిస్తున్నది. ఓ కార్పొరేషన్ మేయర్‌కు మించిన అధికారాలు లేని అలంకారప్రాయమైన ఢిల్లీ ముఖ్యమంత్రి పదవిలో ఆప్ ప్రతినిధి ఉండడాన్ని ఈ రెండు పార్టీలు సహించలేక పోవడం చూస్తుంటే కేజ్రీవాల్ ఉనికి పట్ల వారిలో నెలకొన్న భయాందోళనలు వెల్లడి అవుతున్నాయి. అయితే ఈ ఎన్నికలలో ఓడించినంత మాత్రాన జాతీయ రాజకీయాలలో కేజ్రీవాల్ ఉనికిని ధ్వంసం చేశామనుకొంటే పొరపాటే కాగలదు. భారత రాజకీయ చరిత్రలోనే కుల బలం లేదా రాజకీయ వారసత్వ అండదండలు లేదా సినీ గ్లా మర్ లేకుండా సామాన్య వ్యక్తిగా ఢిల్లీ మురికివాడల నుండి తన ప్రజాజీవనం ప్రారంభించి పుష్కరకాలం పాటు ఢిల్లీలో అధికారంలో ఉండటం ద్వారా కేజ్రీవాల్ ఓ చరిత్ర సృష్టించారని చెప్పవచ్చు.పైగా గుర్తింపు పొందిన ఆరు జాతీయ పార్టీలలో ఒకటిగా ఆప్‌కు గుర్తిం పు తెచ్చుకోగలిగారు. మమతా బెనర్జీ, అఖిలేష్ యాదవ్ వం టి నేతలతో పాటు వందేళ్ల చరిత్ర గల సిపిఐ సహితం ఈ విషయంలో విఫలమయ్యాయి. సాంప్రదాయకంగా ఢిల్లీ ద్విముఖ రాజకీయ చిత్రాన్ని త్రిముఖంగా మార్చడం ద్వారా కేజ్రీవాల్ రాజధాని రాజకీయాల గతిశీలతను మార్చారు. ఢిల్లీ ప్రయోగాన్ని ఇతరత్రా పునరావృతం చేసే ప్రయత్నాలు చేస్తున్నారు. పంజాబ్‌లో విజ యం సాధించారు. గత వారంలోనే గుజరాత్ లో ఆప్ 30 మునిసిపల్ సీట్లను గెలుచుకుంది. సాంప్రదాయ పార్టీలు, స్వార్థ ప్రయోజనాల నుండి మార్పు కోరుకునే వారికి ప్రత్యామ్నాయ వేదికగా ఆప్‌ను మార్చగలిగారు. నిజానికి, కేజ్రీవాల్ ఎదుర్కొన్న ప్రభుత్వ వ్యతిరేకత, ఇతర లోపాలను పరిగణనలోకి తీసుకుంటే, ఢిల్లీ ఎన్నికలలో ఆప్ పనితీరు కొట్టిపారవేయగలిగింది కాదు. ఆప్ 22 సీట్లతో పోలి స్తే బీజేపీ 48 సీట్లతో ముందంజలో ఉన్నప్పటికీ, ఓట్ల శాతంలో తేడా కేవలం 2.06% మాత్రమే. 14 నియోజకవర్గాల్లో, బీజేపీ విజయంలో స్వల్ప తేడా కాంగ్రెస్ అభ్యర్థులు పోలైన ఓట్ల కంటే తక్కువగా ఉంది. సమాజంలోని అత్యంత పేద వర్గాలలో, తక్కువ ఆదాయ మహిళా ఓటర్లలో ఆప్ తన పట్టును నిలుపుకుందని సీఎస్ డీఎస్ సర్వే సూ చించింది.

ఆ పార్టీ సాధారణ కుల కార్డును కాకుండా ఉచితాల తో అణగారిన ఓటర్లను ఆకర్షించడంపై దృష్టి పెట్టింది. ఉదాహరణ కు, కేజ్రీవాల్ తన సామాజిక వర్గం కారణంగా రాజకీయం గా పెద్దగా ప్రయోజనం పొందలేదు. ఢిల్లీలో కేజ్రీవాల్ అపూర్వమైన పెరుగుదల భారత రాజకీయాల్లో అపూర్వమైనది. బీహార్‌లో కొత్త పార్టీని స్థాపించిన పోల్‌స్టర్ ప్రశాం త్ కిషోర్‌తో సహా ఆశావహ రాజకీయ నాయకులకు స్ఫూర్తిదాయకం. పెద్దగా ఎవ్వరికీ తెలియని ఓ చిన్న ఎన్జీ ఓ కార్యకర్త అయిన కేజ్రీవాల్ కొత్త పార్టీని స్థాపించడం, కేవలం 13 నెలల్లోనే ముఖ్యమంత్రిగా కావడం విచిత్రమే. పైగా, మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన షీలా దీక్షిత్‌ను ఓడించారు. ఎన్టీ రామారావు, ఎంజీ రామచంద్రన్ వంటి వారు రాత్రికి రాత్రే కీలక రాజకీయ నాయకులుగా మారినా వారికి ఘనమైన పూర్వరంగం, ప్రజలలో పలుకుబడి ఉన్నాయి.అవేమీ లేకుండా 2011లో, యుపిఎ ప్రభుత్వం లో పెద్ద అవినీతి కుంభకోణాలను, 2012లో దిగ్భ్రాంతికరమై న నిర్భయ అత్యాచార కేసు సందర్భంగా పెల్లుబికిన ప్రజాగ్రహావేశాలను అదనుగా మార్చుకున్నారు. వాస్తవానికి ఢిల్లీలో ప్రారంభమైన అవినీతి వ్యతిరేక ఉద్యమాన్ని పనిచేస్తూ, ఆర్‌ఎస్‌ఎస్ రామ్‌దేవ్‌ను ఆసరాగా చేసుకుని, జంతర్ మంతర్ వద్ద జనసమూహా న్ని పెంచే ప్రయత్నం చేసింది. ఆ సమయంలో మహారాష్ట్రకు పరిమితమైన అన్నాహజారేను తీసుకొచ్చి అవినీతి వ్యతిరేక జాతీయ ఉద్యమంగా మలచిన ఘనత కేజ్రీవాల్‌కే దక్కుతుంది. ఈ ఉద్యమంలో ప్రశాంత్ భూషణ్, యోగేంద్ర యాదవ్, కిరణ్ బేడీ వంటివారు చేరినా వారెవ్వరికి ప్రజలను సమీకరించే సామర్థ్యం లేదు. చివరికి ఈ ఉద్యమాన్ని ఓ రాజకీయ పార్టీగా మలచి రాజకీయాల పట్ల విసుగుచెందుతున్న ప్రజలకు ఓ నూతన ఆశాజ్యోతిగా కేజ్రీవాల్ నిలిచారు. ఇక్కడ విచిత్రం ఏమిటంటే మొదటిసారి ఢిల్లీ అసెంబ్లీలో పెద్ద పార్టీగా అవతరించిన ఆప్ కు కేజ్రీవాల్ ను ముఖ్యమంత్రిగా చేసేందుకు బిజెపిని అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని కాంగ్రెస్ మద్దతు ఇచ్చింది.

ఇప్పుడు అదే కాంగ్రెస్ కేజ్రీవాల్‌ను అధికారంపై దూరం చేసేందుకు పరోక్షంగా బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు దోహదపడింది. ఈ విధంగా చేయడం ద్వారా ఢిల్లీ రాజకీయాల్లో కాంగ్రెస్ తనను తాను బలహీన పరుచుకునేందుకు కారణమైంది. యాదృచ్ఛికంగా, కాంగ్రెస్ గతం లో ఉత్తరప్రదేశ్‌లో కూడా అదే తప్పు చేసింది. మాయావతికి మద్దతు ఇవ్వడం తో ఆమె కాంగ్రెస్ ఎస్సీ ఓటు బ్యాంకును మింగేసింది. ఇప్పుడు ఢిల్లీలో కేజ్రీవాల్‌కు బలమైన ఓట్లు ఎక్కువగా గతంలో కాంగ్రెస్ ఓట్లు కావడం గమనార్హం. పార్టీ కోసం అంకితభావంతో పని చేస్తున్న విశ్వాసపాత్రులకు ప్రతిఫలమివ్వడానికి బదులుగా, ధనవంతులకు, వ్యాపారవేత్తలకు రాజ్యసభ సీట్లు ఇవ్వడం ఆయన చెప్పే రాజకీయాలకు, ఆచరణకు మధ్య అంతులేని అగాధం ఏర్పడినట్లు అయింది.దాదాపు కీలక నేతలు అందరూ ఢిల్లీ మద్యం కుంభకోణంలో నిందితులుగా మారడంతో అవినీతి వ్యతిరేక ఉద్యమకారుడుగా ఆయన మరిక ప్రజల ముందు నిలబడలేని పరిస్థితులు నెలకొన్నాయి. పంజాబ్‌లో ఏర్పడిన ఆప్ ప్రభుత్వాన్ని ఢిల్లీ నుండి నియంత్రించేందుకు మొద టి నుండి చేస్తున్న ప్రయత్నాలు సహితం అక్కడ సొంత పార్టీలో అస్థిరత్వంకు దారితీసే పరిస్థితులు నెలకొంటున్నాయి. ఢిల్లీ, పంజాబ్ తర్వాత ఇప్పటికే హర్యానా, గుజరాత్, గోవాలలో కొంత ప్రభావం చూపుతున్న ఆయన ప్రస్తు తం రాజస్థాన్, మధ్య ప్రదేశ్ వంటి రాష్ట్రాలకు విస్తరించే ప్రయత్నాలు చేస్తున్నా రు. రాబోయే రోజులలో కేజ్రీవాల్ వేసే ఎత్తుగడలను బిజెపి, కాంగ్రెస్, ఇతర ప్రాంతీయ పార్టీలు ఆసక్తితో గమనించాల్సిన అవసరం ఉంది. అన్నింటికీ మిం చి కాంగ్రెస్ లేకుండా బిజెపి వ్యతిరేక కూటమి ఏర్పాటుకు ప్రాంతీయ పార్టీలు చేసే ప్రయత్నాలకు కేజ్రీవాల్ ఓ బలమైన అండగా మారే అవకాశం ఉంది.

## నాణ్యమైన విద్య అందించడమే ఉపాధ్యాయుల ధ్యేయం







సత్యమేవ జయతే ఉమ్మడి -వరంగల్ జిల్లాధర్మసాగర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు కె.బి.ధర్మప్రకాశ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రాంధన్ “ది క్రియేటివ్ నెక్సస్” అనే పాఠశాల దృశ్యమాలికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాలల్లో నిర్వహిస్తున్న సృజనాత్మక కార్యక్రమాలు, విద్యార్థుల నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సంఖ్యతో సంబంధం లేకుండా ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించడానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది ఉపాధ్యాయుల ప్రస్తుత తక్షణ కర్తవ్యం అని స్పష్టం చేశారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురళి మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉమా, భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు కవిత, సురేష్, పద్మజ, రాజమ్మ, కిరణ్మయి, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ టికెట్ నాగా సీతారాములు కు ఇవ్వాల్సిందే



సత్యమేవ జయతే ఉమ్మడి -ఖమ్మంఆయనకు టికెట్ ఇవ్వడం ద్వారానే సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది దాటుతున్నా బీసీ లకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకపోవడం పట్ల పలువురు పెదవి విరుస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు ముఖ్యంగా కాంగ్రెస్ కార్యకర్తలకు సుపరిచితులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, 2018, 2023 కొత్తగూడెం అసెంబ్లీ ఎమ్మెల్యే, ఖమ్మం పార్లమెంట్ ఆస్పిరంట్, నాగా సీతారాములు కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం ద్వారా యాదవులకు, బీసీ లకు సామాజిక న్యాయం చేసినట్టు అవుతుందనే వాదన బలంగా వినిపిస్తుంది. ప్రత్యక్ష ఎన్నికల్లో ఓడిపోయిన వారికి టికెట్ ఇవ్వడం, వేరే పార్టీల నుంచి వచ్చిన వారికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా ఇప్పటికే పార్టీ శ్రేణుల్లో తీవ్ర వ్యతిరేకత కనపడుతుందని గత 35 సంవత్సరాలుగా పార్టీనే నమ్ముకుని జిల్లాలో కార్యకర్తలకు అండగా ఉంటూ అన్న అంటే నేనున్నా అంటూ తన ట్రస్ట్ ద్వారా ఆదుకుంటున్న నాగా సీతారాములు కు ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఇవ్వాలనే డిమాండ్ పెరుగుతుంది. ఎమ్మెల్సీ నామినేషన్ ప్రక్రియ మొదలవుతున్న తరుణంలో అధిష్టానం నిర్ణయం ఎలా ఉండబోతుందోనన్న నిరీక్షణకు త్వరగా తెర వేసి నాగా సీతారాములుకు టికెట్ ఇవ్వాలని పలువురు సోషల్ మీడియా వేదికగా డిమాండ్ చేస్తున్నారు...

## ఇంటర్ పరీక్షల్లో ఏడుగురు డీబార్




సత్యమేవ జయతే- కర్నూల్కర్నూలు జిల్లా వ్యాప్తంగా మంగళవారం జరిగిన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలో చూచిరాతకు పాల్పడిన ఏడుగురు విద్యార్థులను డీబార్ చేసినట్లు ఆరౌవో గురువయ్య శెట్టి తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 23,979 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా.. 654 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. కోసిగిలో ఐదుగురు, కర్నూలులో ఇద్దరు చొప్పున డీబార్ అయ్యారని తెలిపారు,




## పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి




సత్యమేవ జయతే -నల్గొండ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్లు కల్పించేందుకు ముందుకు రాని చేయి పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తీరును నిరసిస్తూ నల్గొండ జిల్లా చండూరులో చెప్పుల దండలు మెడలో వేసుకుని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ బృందం వినూత్న నిరసన పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ కల్పించేంతవరకు కాంగ్రెస్ ప్రభుత్వం పై తమ పోరాటం ఆగబోదని స్పష్టీకరణపంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించేందుకు ముందుకు రాని చేయి పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన తీరును నిరసిస్తూ నల్గొండ జిల్లా చండూరులో చెప్పుల దండలు మెడలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ ఆధ్వర్యంలో మంగళవారం వికలాంగులు వినూత్న నిరసన తెలిపారు ఈ సందర్భంగా నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు గిద్దె రాజేష్ తెలంగాణ రాష్ట్రంలో 30 లక్షల మంది వికలాంగులు అనేక సమస్యలతో అల్లాడిపోతుంటే వికలాంగుల ఓట్లతో ముఖ్యమంత్రిగా గద్దెనెక్కిన చేయి పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగుల సంక్షేమాన్ని అడుగడుగున విస్మరిస్తున్నారని ముఖ్యంగా తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు పిసిసి అధ్యక్షుని హోదాలో తమ పార్టీ అధికారంలోకి వస్తే అదే నెల నుంచి వికలాంగుల పింఛన్లు 6000 పెంచుతామని ఆర్టీసీలో వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని వికలాంగుల సంక్షేమ శాఖను మహిళా శిశు సంక్షేమ శాఖ నుంచి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగించడంతోపాటు ప్రత్యేక అధికారులను నియమిస్తామని రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని ముఖ్యంగా తెలంగాణ పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని అనేక హామీలు ఇచ్చి తెలంగాణలో బలమైన శక్తిగా ఉన్న వికలాంగుల ఓట్లను కొల్లగొట్టి అధికారంలోకి వచ్చిన చేయి పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి 14 నెలలు గడుస్తున్న ఎన్నికల ముందు వికలాంగులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా వికలాంగుల సమాజంపై వివక్షను ప్రదర్శిస్తున్నారు ముఖ్యంగా తమ వికలాంగుల సామాజిక వర్గం ఓట్లను ఎన్నికల సమయంలో వేయించుకొని ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా జిల్లా పరిషత్ చైర్మన్లుగా మండల పరిషత్ అధ్యక్షులుగా ఎంపీటీసీలుగా జడ్పిటిసిలుగా సర్పంచులుగా వార్డు నెంబర్లు గా ఎన్నికవుతున్న సకలాంగుల ప్రజాప్రతినిధులు తమ వికలాంగుల సంక్షేమం గురించి తమ అభివృద్ధి గురించి విసుమంత అయినా ఆలోచన చేయకుండా చట్టసభల్లో తమ సమస్యలపై చర్చించకుండా ఉంటున్న తీరు కారణంగానే తాము చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్ సాధనకై ఉద్యమించవలసిన పరిస్థితులు దాపరిచాయని ముఖ్యంగా 78 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో రాజ్యాధికారానికి దూరమై సకలాంగుల పాలకుల చేతుల్లో సంక్షేమం కుంటుబడిన ఏకైక సామాజిక వర్గం తమ వికలాంగుల సామాజిక వర్గమని అలాంటి మా వికలాంగుల సామాజిక వర్గానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయి పార్టీ ఏఐసీసీఎన్నికల మేనిఫెస్టోలో పంచాయతీ ఎన్నికల్లో వికలాంగులకు రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తామని హామీ ఇచ్చి నేడు ఆ హామీని నెరవేర్చకుండానే పంచాయతీ ఎన్నికలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న చేయి పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనా తీరును నిరసిస్తూ పంచాయతీ ఎన్నికల్లో తమ వికలాంగుల రిజర్వేషన్ తేల్చాలని అసెంబ్లీ ఎన్నికల్లో తమ వికలాంగుల సమాజానికి హామీ ఇచ్చిన మేరకు వెంటనే 6000 పెన్షన్ ఇవ్వాలని ఆర్టీసీలో 100% ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ముందు వికలాంగుల సమాజానికి ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈరోజు చండూరులో చెప్పులు మెడలో వేసుకొని తమ భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి నిరసన వ్యక్తం చేసింది తెలిపిన ఆయన పంచాయతీ ఎన్నికల్లో వికలాంగుల రిజర్వేషన్ తేల్చేంతవరకు చేయి పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తమ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు సంఘం చెండూరు మండలం అధ్యక్షులు ఆకారపు వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర మహిళా నాయకురాలు గుడిపల్లి సుమతి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు చిన్నపాక మత్స్యగిరి సంఘం జిల్లా మహిళా నాయకురాలు గుండెబోయిన అలివేలు సంఘం మండల మహిళా అధ్యక్షురాలు కారంగుల రేణుక సంఘం చండూరు మండలం ఉపాధ్యక్షులు పల్లగొని రవి సంఘం చండూరు మండలం యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ సంఘం మునుగోడు మండల అధ్యక్షులు తలారి సహదేవుడు మునుగోడు మండల ఉపాధ్యక్షులు ఒంటెపాక ముత్తయ్య సంఘం నాయకులు సిద్దు శివకుమార్ కృష్ణయ్య శైలజ కళావతి నాగమణి నాగమ్మ గోవర్ధన్ రెడ్డి ఈదా పరమేష్ తదితరులు పాల్గొన్నారు

## నల్గొండ జిల్లాలో ఇంటర్ మీడియట్ పరీక్ష కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ (144 సెక్షన్) అమలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్




సత్యమేవ జయతే- నల్గొండఈ నెల 05 వ తేది నుండి 25 వరకు జరగనున్న ఇంటర్ పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి గారు ఒక ప్రకటనలో తెలిపారు.నల్గొండ జిల్లాలో 57 పరీక్షా కేంద్రాలలో 28722 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, మరియు చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

## మార్చి 5 నుంచి 25 వరకు ఇంటర్ ఎగ్జామ్స్.. 5 నిమిషాలు లేటైనా ఓకే..!!బి

**-నిర్ణీత టైమ్కు ఆలస్యమైనా సెంటర్లోకి అనుమతి**

**-1,532 కేంద్రాల్లో పరీక్ష రాయనున్న 9,96,971 మంది**

**ప్రతి సెంటర్లో సీసీ కెమెరాల ఏర్పాటు**

**-వివరాలు వెల్లడించిన ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య**



**సత్యమేవ జయతే -తెలంగాణ** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎగ్జామ్స్ జరగనున్నాయి. ఈ నేపథ్యంలో స్టూడెంట్స్కు 5 నిమిషాల గ్రేస్ టైమ్ ఇస్తున్నామని, పరీక్షల నిర్ణీత సమయానికి 5 నిమిషాలు ఆలస్యంగా వచ్చినా సెంటర్లోకి అనుమతిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ప్రకటించారు. అయితే, 15 నిమిషాల ముందే ఎగ్జామ్ సెంటర్కు చేరుకునేలా ప్లాన్ చేసుకోవాలని స్టూడెంట్లకు సూచించారు.సోమవారం హైదరాబాద్లోని ఇంటర్ బోర్డు కార్యాలయంలో ఎగ్జామినేషన్ కంట్రోలర్ జయప్రదబాయితో కలిసి కృష్ణ ఆదిత్య పరీక్షలకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 5 నుంచి 25వ తేదీ వరకు ఇంటర్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ఈ పరీక్షలకు మొత్తం 9,96,971 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, వారికోసం 1,532 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు. ఫస్టియర్ లో 4,88,448 మంది, సెకండియర్ లో 5,08,523 మంది విద్యార్థులు ఎగ్జామ్స్ రాయబోతున్నారని తెలిపారు. పరీక్షల నిర్వహణకు 1,532 మంది చీఫ్ సూపరింటెండెంట్లను, అంతే మొత్తంలో డిపార్ట్ మెంట్ ఆఫీసర్లను నియమించినట్టు చెప్పారు. అలాగే మొత్తం 29,992 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్టు ఆయన వివరించారు.

సీసీకెమెరాల నిఘాలోనే..

రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 1,532 కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని కృష్ణ ఆదిత్య తెలిపారు. వీటన్నింటినీ కమాండ్ కంట్రోల్ సెంటర్ కు అనుసంధానం చేసినట్లు చెప్పారు. ప్రతి 45 సెంటర్లకు ఇంటర్ బోర్డులో ఒక స్క్రీన్ ఏర్పాటు చేశామని, మొత్తంగా 31 స్క్రీన్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటిని పర్యవేక్షించేందుకు ప్రత్యేకంగా సిబ్బందిని నియమించామన్నారు. ప్రతి ప్రశ్నాపత్రంపై యూనిక్ కోడ్ ప్రింట్ చేశామని, ఏ ప్రశ్న పత్రం ఎవరికి వెళ్తుందో ఈజీగా తెలిసిపోతుందని చెప్పారు.

ధైర్యంగా పరీక్షలు రాయండి

విద్యార్థులు ఆత్మ విశ్వాసంతో, ధైర్యంగా పరీక్షలు రాయాలని కృష్ణ ఆదిత్య తెలిపారు. ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంతంగా ఎగ్జామ్స్ రాయాలని సూచించారు. అయితే, ఇంటర్ పరీక్షలకు టీజీపీఎస్సీ గైడ్ లైన్స్ ను అమలు చేయబోతున్నట్టు ఆయన వివరించారు. ప్రభుత్వ కాలేజీ విద్యార్థుల పాస్ పర్సంటేజీ పెంచేందుకు ప్రత్యేక క్లాసులు, స్లిప్ టెస్టులు నిర్వహించామని, ఈ సారి ప్రభుత్వ కాలేజీల్లో పర్సంటేజీ పెరుగుతుందని ధీమా వ్యక్తంచేశారు. జవాబు పత్రాల మూల్యంకనం ఆఫ్ లైన్ లో.. మ్యాన్యువల్ పద్ధతిలోనే చేపడుతున్నట్లు తెలిపారు. ఆన్ లైన్ ఎవాల్యుయేషన్ చేయడం లేదని స్పష్టంచేశారు.

చేతిరాతతోనే ఆ పరీక్షలు..

ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఇంటర్ బోర్డు అధికారుల తీరు మారడం లేదు. విద్యార్థులు తక్కువగా ఉన్నారనే సాకుతో మరాఠీ, కన్నడ మీడియం పేపర్లను ప్రింట్ చేయించలేదు. చేతిరాతతోనే ప్రశ్నాపత్రాలను అందిస్తామని ఇంటర్ బోర్డు సెక్రెటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. వచ్చే ఏడాది ఈ సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు

**ఉడుతా ఉడుతా ఏం చేసావ్ అమ్మ అంటే**

**కొండాపూర్ మండల కేంద్రానికి సప్లై నిచ్చే కరెంటు ట్రాన్స్ఫార్మాన్ని కాలపెట్టాను.**

**సత్యమేవ జయతే- కొండాపూర్. ఉడుతా ఉడుతా ఏం చేసావ్ అమ్మ అంటే**

**కొండాపూర్ మండల కేంద్రానికి సప్లై నిచ్చే కరెంటు ట్రాన్స్ఫార్మాన్ని కాలపెట్టాను.**





మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు కరెంటు లేకుండా చేసి ఉక్కిరిబిక్కిరి చేశాను కరెంటు విలువ ప్రతి ఒక్కరికి తెలిసేలా చేశాను ఈ ప్రక్రియలో నేను కూడా చనిపోయాను. ఈ సంఘటన కొండాపూర్ మండల కేంద్రంలో మంగళవారం ఉదయం జరిగింది. ఒక ఉడుత పశువుల దావకాన పక్కన ఉన్నటువంటి కొండాపూర్ మండల కేంద్రానికి సప్లై చేసే కరెంటు ట్రాన్స్ఫార్మర్ దగ్గరికి వెళ్లి మూడు ఫ్యూజ్ వైర్లను దగ్గరకు చేయడం వలన ట్రాన్స్ఫార్మర్ను కాలిపోయేలా చేసింది. దీంతో కొండాపూర్ మండల కేంద్రంలో ప్రతి ఇంటిలో కరెంటు లేకుండా చాలామంది కుటుంబీకులు వ్యాపారస్తులు ప్రజలు నానా అవస్థలు పడ్డారు స్కూల్ పిల్లల సైతం తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఈ చిట్టి ఉడత ఇంత మందిని ఇబ్బంది పెట్టి తాను కూడా అకాల మరణం చెందింది. చివరకు విద్యుత్ అధికారులకు కూడా చుక్కలు చూపించింది ఈ చిట్టి ఉడత విద్యుత్ అధికారులు సుమారుగా5 నుంచి 6 గంటలపాటు ఎండలో రిపేర్ చేద్దామని శ్రమించినా సాధ్యం కాకపోవడంతో ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా కాలిపోయింది అని తెలిసి మళ్ళీ దాన్ని తీసివేసి కొత్త ట్రాన్స్ఫార్మర్ ఫిట్టింగ్ చేయించారని సమాచారం

**జాదాపూర్ యూనివర్సిటీ విద్యార్థుల పై దాడికి పాల్పడిన టిఎంసి గుండాలపైన కఠిన చర్యలు తీసుకోవాలిలి....**

**పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మంత్రి బ్రత్య బస్సు తన పదవికి రాజీనామా చెయ్యాలి.**

**-ఎస్ఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్**




ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్యదర్శి ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ.. పశ్చిమబెంగాల్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బ్రత్య బసు మరియు అతని అనుచరులు విద్యార్థులపై దాడి చేయడం సిగ్గు మాలిన చర్య అని వారన్నారు. టీఎంసీ యూనివర్సిటీ టీచర్స్ ఏర్పాటు చేసిన సమావేశానికి వచ్చిన విద్యాశాఖ మంత్రి కి విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలియజేసి వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నించినప్పుడు వారిని హింసించారు. 2017 నుండి జాదవ్ యూనివర్సిటీలో ఎన్నికలు జరగడం లేదు చివరి ఎన్నికలు 2020లో ముగిశాయి.. దానితో విద్యార్థులు ఎన్నికలు నిర్వహించాలి అని కోరుతే. ఇలా రక్షణ సప్తంగా వివరించడం ఏమాత్రం సమంజసం కాదని వారు ప్రశ్నించారు. ప్రశ్నిస్తే అక్రమంగా అరెస్టు చేయడం విద్యార్థులపై నేరుగా వాహనాన్ని ఎక్కించి తొక్కుకుంటూ విద్యార్థులను చంపివేసే ప్రయత్నమే అక్కడ జరిగింది. విద్యాశాఖ మంత్రి తప్పుడు కేసు లు విద్యార్థులపై పెడితే అసలు సహించబోము అని అన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి. అక్రమ కేసులు ఎత్తివేయాలని దేశవ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థి సంఘ ఎన్నికలు జరుగుతున్నాయి. జాదవ్ యూనివర్సిటీలో కూడా ఎన్నికలు జరగాలి అని డిమాండ్ చేశారు. వెంటనే పశ్చిమ బెంగాల్ విద్యాశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేసి విద్యార్థులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. విద్యార్థులకు ఇలాంటి దాడులు నిర్వహిస్తే దేశ వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలకు విద్యార్థులు కదం తొక్కుతారని తెలియజేశారు..... ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, సురేష్, రాజేష్, తరుణ్, వంశీ, తదితరులు పాల్గొన్నారు..

## నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి .:

**-ప్రతీ పరీక్ష కేంద్రం లో సీసీ కెమెరాలు ఏర్పాటు:**

**-విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాల కు చేరుకోవాలి:**

**-అరగంట కొకసారి బెల్ :**

**-పరీక్ష కేంద్రాలకు సెల్ ఫోన్లు, ఎలాంటి పరికరాలు అనుమతి లేదు .**

**-గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు:**

**-ఉదయం 9.00 గంటల నుండి**

**మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్ష:**

**-31 పరీక్షా కేంద్రాలు, 18,880 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారు.**

**-ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి:**

**టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.**



సత్యమేవ జయతే- అదిలాబాద్విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలి:విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపిన కలెక్టర్. .....

ఈ నెల మార్చి 5వ తేదీ నుంచి ప్రారంభం కానున్న ఇంటర్ పరీక్షలకు సంబంధించి మంగళవారం సంబంధిత అధికారులతో జిల్లా పాలనాధికారి రాజర్షి షా టెలికాన్ఫరెన్స్ నిర్వహించి ఏర్పాట్ల పై దిశా నిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 5 వ తేదీ నుండి 25 వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు జరుగుతాయని ,

ఇంటర్ పరీక్షలకు మొత్తం 18, 880 మంది విద్యార్థులు హాజరు కానుండగా, 31 పరీక్షా కేంద్రాలలో, ప్రథమ సంవత్సరం 9106. ద్వితీయ సంవత్సరం 9774

మొత్తం 18, 880 విద్యార్థులు పరీక్షలు వ్రాయనున్నారని, ఇందుకు 23 మంది చీఫ్ సూపరెండెంట్లు, 23 మంది ఆయా శాఖల అధికారులు, ఫ్లయింగ్ , సిట్టింగ్ స్క్వాడ్స్ లను నియమించడం జరిగిందన్నారు.

పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని , గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు

సమయానుకూలంగా రవాణా సదుపాయం అందుబాటులో ఉండేలా బస్సులు నడిపించాలని, నిరంతర విద్యుత్ సరఫరా కు అంతరాయం కలగకుండా చూడాలని నిర్ణీత సమయానికి సకాలంలో ప్రశ్నపత్రాలు కేంద్రాలకు చేరేలా చర్యలు చేపట్టాలని,

పోస్టల్ అధికారులు

ప్రశ్నా పత్రాలను జాగ్రత్తగా తరలించాలని, పరీక్షలు ప్రారంభం అయ్యే సమయానికి ముందే విద్యార్థులు తమకు కేటాయించబడిన పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, సెల్ ఫోన్లు , ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్షా కేంద్రాల లో అనుమతి లేదని స్పష్టం చేశారు.

పరీక్ష వ్రాసే సమయం లో అరగంట కొకసారి బెల్ మోగుతుందని,


పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్ లను మూసి వేయించాలని, 144 సెక్షన్ అమలు, పోలీస్ బందోబస్తు, తదితర ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడం , ప్రతి పరీక్షా కేంద్రంలోనూ తప్పనిసరిగా తాగునీటి వసతి , ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలను నియమిస్తూ ఫస్ట్ ఎయిడ్ కిట్ తో అందుబాటులో ఉండాలని, కాపీయింగ్ కు ఆస్కారం లేకుండా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని, ప్రశాంత వాతావరణంలో సజావుగా పరీక్షలు జరిగేలా ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలనీ అన్నారు.

ఈ సందర్భంగా విద్యార్థులు ఒత్తిడి కి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు వ్రాయాలని, అల్ ది బెస్ట్ తెలిపారు.

ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్, డిఐఈఓగణేష్, , జిల్లా విద్యాశాఖ అధికారి ప్రణీత, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించాలి.





**ు వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి.**

**ు పంచాయతీలలో 100% పనులు వసూలు చేయాలి.**

**ప్రతినెల జిల్లా స్థాయి అధికారులు ఎంపీడీవోలు విధిగా సంక్షేమ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలో తనిఖీ చేయాలి.**

**ు-ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి.**

**ు-జిల్లా అధికారులు,మండల అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష.**

సత్యమేవ జయతే -సంగారెడ్డిజిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు వెంటనే ప్రారంభించేలా మార్కింగ్ చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు ,పంచాయతీ కార్యదర్శులతో, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం 136821 మంది అర్హులుగా గుర్తించినట్లు కలెక్టర్ తెలిపారు. మంజూరు ఇచ్చిన ఇండ్లకు వెంటనే మార్కింగ్ చేసి ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో ఎల్ఆర్ఎస్ డబ్బుల బ్యాలెన్స్ త్వరగా వసూలు చేయాలన్నారు. అన్ని గ్రామాలలో ఇంటి పన్నులు 100% వసూలు చేయాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని గ్రామాలలో ముందస్తు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లా గ్రామీణ మంచినీటి సరఫరా, మిషన్ భగీరథ పంచాయతీరాజ్ అధికారులు సమన్వయంతో పనిచేసి తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని గ్రామాలలో ప్రతిరోజు కనీసం 60 మందికి కొత్తపనులు ఉపాధి కల్పించేలా ఉపాధి పనులు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. గ్రామాలలో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు ,పంచాయతీ సెక్రెటరీ అవసరమైన పనులు గుర్తించాలని ప్రజలకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ సిసి రోడ్లు అనుమతులు ఉన్న ఇతర రోడ్లు వేగవంతంగా పూర్తి చేయాలని ,పాఠశాలలకు ,ఎంపీడీవో కార్యాలయాలకు, ఆసుపత్రులకు ,మండలాల్లోని కమ్యూనిటీ అవసరాలకు గుర్తించిన మంజూరైన రోడ్లను వేగవర్ధంగా పూర్తి చేయాలని అన్నారు.మండల స్థాయిలో ఎంపీడీవోలు ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులతో మిషన్ భగీరథ గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరా పైప్లైన్లు డ్యామేజ్ అయితే ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవాలన్నారు. అన్ని హ్యాబిటేషన్లలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని. అన్ని గ్రామపంచాయతీలో మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పశువుల నీటి తొట్టెలలో తాగునీరు ఏర్పాటు చేయాలన్నారు. ఈసారి ఎండలు ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఎంపీడీవోలు , ప్రత్యేక అధికారులు గురుకులాలలో సంక్షేమ వసతి గ్రహాలలో ప్రతినెల తప్పనిసరి తనిఖీలు చేయాలని ,మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందాల చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వసతి గృహాలు, గురుకులాలలో కూరగాయల స్టోరేజ్ పై పరిశీలించి తగిన సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు చేపట్టాలని పంచాయతీ సెక్రటరీలు ఈ విషయంలో గురుకులాలు వసతి గృహాల సిబ్బందిని సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో

అదనపు కలెక్టర్ మాధురి , ట్రైనీ కలెక్టర్ మనోజ్ , జడ్పీసీఈఓ జానకిరెడ్డి , డిపిఓ సాయిబాబా ,పి డి హౌజింగ్ చలపతి రావు , జిల్లాలోని ఎంపీడీవోలు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జీవితం ఓ బహుమానం - స్వీకరించండి


జీవితం ఓ సవాల్ - ఎదుర్కోండి
జీవితం ఓ సాహసం - ధైర్యం చేయండి
జీవితం ఓ దుఃఖం - భరించండిలి
జీవితం ఓ రహస్యం - చేధించండి జీవితం ఓ ఆట - ఆడండి
జీవితం ఓ పాట - పాడండి
జీవితం ఓ అవకాశం - తీసుకోండి
జీవితం ఓ శూన్యం - పూరించండి
జీవితం ఓ ప్రమాణం - నెరవేర్చండి
జీవితం ఓ అందం - ప్రేమించండి
జీవితం ఓ పోరాటం - గెలవండి
జీవితం ఓ లక్ష్యం - సాధించండి
జీవితం ఓ గందరగోళం - పరిష్కరించండి

జివితం ఓ ప్రశ్న - జవాబు ఇవ్వండిలి
జీవితం ఓ ప్రయాణం - సాగించండి
జీవితం ఎంతో అనుకుంటే - ఎంతో వుంది
జీవితం ఇంతే అనుకుంటే - ఏమీ లేదులి
జీవితం ఓ బహుమానం - స్వీకరించండిలి
జీవితం ఓ సవాల్ - ఎ.. దుర్కోండి
జీవితం ఓ సాహసం - ధైర్యం చేయండి
జీవితం ఓ దుఃఖం - భరించండి
జీవితం ఓ రహమస్యం - చేధించండి
జీవితం ఓ ఆట - ఆడండి
అజీవితం ఓ పాట - పాడండి
జీవితం ఓ అవకాశం - తీసుకోండి
జీవితం ఓ శూన్యం - పూరించండిలి హ

జీవితం ఓ ప్రమాణం - నెరవేర్చండి
జీవితం ఓ అందం -లి ప్రేమించండిలి హ
జీవితం ఓ పోరాటం - గెలవండి
జీవితం ఓ లక్ష్యం - సాధించండి
జీవితం గందరగోళం - పరిష్కరించండి.
జీవితం ఓ ప్రశ్న - జవాబు ఇవ్వండి.
జీవితం ఓ ప్రయాణం - సాగించండిలి.
జీవితం ఎంతో అనుకుంటే - ఎంతో వుందిలి.
జీవితం ఇంతే అనుకుంటే - ఏమీ లేదులి
బజి

ఝమీ ఉల్లిగడ్డల శివకుమార్ సీనియర్ జర్నలిస్ట్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు

# నల్లమలలో జంగిల్ సఫారీ.. అందమైన అడవులు, వన్యమృగాలు.. ఇంకెన్నో అద్భుతాలు






నల్లమల అడవి సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృష్ణా -పెన్నా నదుల మధ్య ప్రాంతంలో విస్థరించి ఉంటుంది.తూర్పు కనుమలలో నల్లమల అడవులు ఒక భాగం. పల్నాడు జిల్లా లోని గుత్తికొండ నుండి నల్లమల అడవులు ప్రారంభమౌ తాయి. నల్లమల మధ్యభాగం లోని నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద పులుల అభ్యయారణ్యం. దీనిపరిధి సుమారు 3 వేల ఐదు వందల చదరపు కిలోమీటర్లు. ఇక్కడ దాదాపుగా 73 వరకు పులులు వందల సంఖ్యలో చిరుత పులులు,ఎలుగుబంట్లు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. నల్లమలమరోవైపు నల్లమల అభయారణ్యంలో జీవ వైవిధ్యంపై శాస్త్రవేత్తల పరిశోధనలు జరుపుతున్నారు. సున్నిపెంటలోని బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. గత కొంత కాలంగా నల్లమలలో వన్యప్రాణుల సంతతి పెరుగుతూ వస్తోంది. దట్టమైన అడవులు కూడా విస్తరిస్తున్నాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం లో మరెక్కడా లేనటువంటిది,కేవలం నల్లమల అడవులలో మాత్రమే కనిపించే అరుదైన మూషిక జింక నల్లమల అడవుల ప్రత్యేకం.ఇవి మూడు సెంటీమీటర్ల నుండి ఎనిమిది సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి.రెండు నుండి మూడు కిలోలు మాత్రమే బరువు పెరుగుతాయి.వీటిని అధికారులు అంతరించిపోయిన జాతిగా నమోదు చేశారు.ఐతే అనూహ్యంగా గడచిన ఐదేళ్ళలో తొలిసారి మూషిక జింకలను మళ్ళీ గుర్తించారు.ఇంకా జింకలు ,కణితి లు, సాంబార్ డీర్ లు ,దుప్పులు ,కొండగొర్రెలు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకొన్నాయి. నల్లమలలో అత్యంత అరుదైన శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, అరుదైన జాతికి చెందిన గద్ద లను ,వందలాది రకాల సాలీడు లను మరెన్నో రకాల అరుదైన కీటకాలను శాస్త్రవేత్తలు నల్లమల అభయారణ్యంలో కనుగొన్నారు.వీటిలో మెటోక్రొమాస్టిస్ నైగ్రోఫి యొరేటో, మారస్ శ్రీశైల యెన్సిస్(సాలీడు), నాగార్జునసాగర్ రేజర్(పాము), స్లెండర్ కోరల్ స్నేక్ (పాము), ఫ్రీనికస్ ఆంధ్రాయెన్సిస్(సాలీడు), పోయిసిలోథీరియా నల్లమలైయెన్సిస్(సాలీడు), సిరాప్టిరస్ లాటిప్స్ (కీటకాలు), డారిస్తీన్స్ రోస్ట్రాటస్(గొల్లభామ), శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, టు స్పాటెడ్‌బార్బ్ అనే అరుదైన చేప, నీటి పిల్లులు, కొండ గొర్రెలు ముఖ్యమైనవి. నల్లమలలో మొత్తం సుమారు 55 క్షీరద జాతులు,200 పైగా పక్షుల రకాలు, 18 రకాల ఉభయచర జీవులు, సరీసృపాలు, లక్షకు పైగా కీటక జాతులు ఉన్నాయి.ఇంతటి సుందరమైన నల్లమలలో విహరించి సందర్శకులకు అడవుల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకోవడం తో పాటు వారికి వినోదం , విజ్ఞానం కూడా అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎకో టూరిజం సంయుక్తంగా ఏర్పాటు చేసిందే తుమ్మలబయలు లోని జంగిల్ సఫారీ. జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు. ఆరుగురికి కలిపి ప్యాకేజీ ధర రూ.2400గా ఉంది. సందర్శకులు ఆన్ లైన్ లో గానీ,ఆఫ్ లైన్ లో గానీ టికెట్లు పొందవచ్చు.

జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు.నల్లమల లో జంగిల్ సఫారి.అడవులు,అడవి జంతువుల గురించి వినడమే తప్ప ప్రత్యక్షంగా చూడాలని కలలు కనే వారి కోసం ఏ.పి ఫారెస్ట్ అండ్ ఏ.పి ఎకో టూరిజం శాఖలు సంయుక్తంగా దోర్నాల-శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబయలు వద్ద జంగిల్ సఫారీని ప్రారంభించింది.

రెండు గంటల పాటు సాగే ఈ సఫారీలో ఎన్నో మధురస్మృతులు మీ సొంతం చేసుకోవచ్చు.పెద్ద పులి మీ ప్రక్కనుండే వెళ్ళొచ్చు, చిరుత పులి మీ వాహనం పై దూకవచ్చు, ఎలుగు బంటి వెక్కిరించవచ్చు,మూషిక జింక మురిపించవచ్చు. అంతటి అద్భుత అవకాశాన్ని మీకు కల్పిస్తుంది తుమ్మలబయలు లోని నల్లమల అడవులు జీవవైవిధ్యానికి చిరునామ. ఎత్తైన కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు ,మహావృక్షాలు, ఔషద మొక్కలు,పచ్చికబయళ్ళు, పారే శెలయేళ్ళు, వన్యప్రాణులు, కరమృగాలు, పక్షులు ,కీటకాల తో పాటు వేలాది జీవజాతులతో అలరారే అందమైన అడవి.

## మెదక్ కోట చరిత్ర ప్రసిద్ధమైనవి



మెదక్ కోట ఒక వారసత్వ నిర్మాణం మరియు మెదక్ పట్టణం యొక్క ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. ఈ కోట తెలంగాణ ప్రాంతంలో చారిత్రక మరియు నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మెదక్ కోట ఒక కొండ పైభాగంలో గూడు కట్టుకునే భారీ నిర్మాణం.ఈ అపారమైన కోట సుమారు 800 సంవత్సరాల క్రితం మెదక్ లో నిర్మించబడింది, ఇది అప్పటి జిల్లాకు ప్రధాన కార్యాలయంగా ఉంది. ఈ కోట దాని విలక్షణ నిర్మాణంతో ఒకరి దృష్టిని కలిగి ఉంది .12 వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపా రుద్ర హయాంలో ఈ కోట నిర్మించబడింది మరియు దీనిని మొదట తెలుగులో 'మెతుకుదుర్గం' అని పిలిచేవారు. ఇది కాకతీయులకు మరియు తరువాత కుతుబ్ షాహిలకు కమాండ్ పోస్టుగా పనిచేసింది. ఈ కోటలో కుతుబ్ షాహిస్ నిర్మించిన ప్రాంగణంలో 17 వ శతాబ్దపు మసీదు, అలాగే ధాన్యాగారాలు ఉన్నాయి.

### ముఖ్యాంశాలు

మీరు ఈ అందమైన కోట పైభాగానికి చేరుకోవాలనుకుంటే, 500 కంటే ఎక్కువ మెట్లు మీ కోసం ఎదురుచూస్తున్నందున మీరు మీ శక్తిని పెంచుకోవాలి. ఇది భూమట్టం నుండి సుమారు 90 మీటర్ల ఎత్తులో మరియు కొండ ప్రాంతంలో 100 ఎకరాలలో విస్తరించి ఉంది.మెదక్ కోటలో మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి, అవి "ప్రథమ ద్వారం", "సింహా ద్వారం", ఈ ప్రవేశ ద్వారాల పైభాగంలో రెండు స్నార్లింగ్ సింహాలను కలిగి ఉంది, అయితే "గజద్వరం" లేదా ఎలిఫెంట్స్ ప్రవేశంలో రెండు ఏనుగులు గంభీరంగా ఇంటర్‌లాక్ చేయబడిన శిల్పం ఉన్నాయి.

ప్రధాన ద్వారం గొప్ప పాలకుడు శ్రీకృష్ణ దేవరాయ నిర్మించిన విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం అయిన డబుల్ హెడ్ "గండభేరుండం" ను కలిగి ఉంది. ఇక్కడ, ఒక 17 వ శతాబ్దపు ఫిరంగిని గుర్తించవచ్చు, ఇది 3.2 మీటర్ల పొడవు, దానిపై త్రిశూలం చెక్కబడి ఉంటుంది.ఈ కోట సహజ స్థలాకృతిని ఉపయోగించుకుంటుంది, ఎందుకంటే రాతి ఉపరితలం సహజ రక్షణను అందిస్తుంది. పురాతన మెదక్ కోటలో ఒక చిన్న సరస్సు, బారక్(సిపాయిలు ఉండే శాల)మరియు గిడ్డంగి కూడా ఉన్నాయి.


### ఎలా చేరుకోవాలి

మెదక్ కోట మెదక్ పట్టణంలో ఉంది, ఇది హైదరాబాద్ నుండి రహదారి ద్వారా చేరుకోవచ్చు, ఇది దాదాపు 96 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది హైదరాబాద్ నగరం నుండి ఒకటిన్నర గంటల ప్రయాణంలో చేరుకోవచ్చు.

### ఎక్కడ ఉండాలి


మెదక్ వద్ద హరితా వసతి గదులు మెదక్ కోట గోడలకు దగ్గరగా నిర్మించబడ్డాయి, అద్భుతమైన వారసత్వ నేపథ్యం మధ్య అసమానమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడ చక్కగా నిర్వహించబడుతున్న హరితా హెరిటేజ్ హోటల్ సూట్లు వసతి కోసం ఈ హోటల్‌ను ఎంచుకునే పర్యాటకులకు గరిష్ట సౌకర్యాన్ని అందిస్తాయి.

# హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!









కొత్తగా పెళ్లైన జంటలు సమ్మర్లో హనీమూన్ వెళ్లాలనుకుంటున్నారా? విదేశాల్లో విహరించాలని ప్లాన్ చేస్తున్నారా.. అయితే ప్రపంచంలోనే ఈ సుందర ప్రదేశాల్లో మీకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోండి.. మీ పార్ట్నర్‌తో రిలేషన్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకోండి..

వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!

నూతన వధూవరులు లేదా జంటలు వేసవిలో విదేశీ టూర్ ప్లాన్ చేస్తున్నట్లయితే ఇక్కడ పేర్కొన్న దేశాలను ఒకసారి పరిశీలించండి. ఈ దేశాల్లో మీ ఏకాంతానికి లోటుండదు. అలాగే అవి మీ ప్రియమైనవారితో పాటు మిమ్మల్నీ మంత్రముగ్ధులను చేస్తాయనడంలో సందేహం లేదు. అక్కడి సందర్శనా స్థలాలు, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలు, రోమన్ ఆర్కిటెక్చర్, శృంగారభరితమైన ప్రదేశాలు మిమ్మల్ని మరింత రెచ్చగొడతాయి. ఆ దేశాలేవో ఇక్కడ చూద్దాంపదండి.

ఇటలీ..ప్రపంచంలోని అత్యంత శృంగారభరితమైన గమ్యస్థానాల్లో ఇటలీ ఒకటి. ఇది ఐరోపాలోని అద్భుతమైన దేశం కూడా. ఇది నూతన జంటల ఏకాంతానికి తగిన ప్రదేశంగా చెప్పవచ్చు. ఇటలీలోని వెనిస్, మిలన్, ఫ్లోరెన్స్ వంటి అద్భుతమైన నగరాలు శృంగారభరితమైన గమ్యస్థానాలను కలిగి ఉంది.

మీరు భారతదేశం వెలుపల హనీమూన్ గురించి ఆలోచిస్తుంటే తప్పకుండా ఇటలీని ఎంచుకోవచ్చు. అలాగే, మే నుండి సెప్టెంబర్ వరకు ఇటలీని సందర్శించడానికి ఉత్తమ సమయం. దిల్లీ లేదా ముంబై నుండి ఇటలీకి నేరుగా వెళ్లొచ్చు.

గ్రీస్..గ్రీస్..గ్రీస్‌లో సుమారు 6 వేల వరకు అద్భుతమైన దీవులు ఉన్నాయి. వాటిల్లో 227 మాత్రమే నివాసయోగ్యమైనవి. అక్కడి క్రిస్టల్ క్లియర్ బీచ్‌లు, ఎత్తైన పర్వతాలు, బహుసుందరమైన రిసార్టులు, పురాతన శిధిలాలు తప్పకుండా ఆకట్టుకుంటాయి.

దీంతో ఈ ప్రదేశం కొత్త దంపతులకు విహరించడానికి చెప్పుకోదగ్గ విధంగా ఉంటుంది. ఇక్కడ ప్రైవసీ కోరుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇది కూడా మే నుండి సెప్టెంబర్ వరకు సందర్శించడానికి ఉత్తమంగా ఉంటుంది. అక్కడ ఏథెన్స్, పార్థినాన్, మెటియోరా, మ్యూజియాలు, ప్లాకా, టెంపుల్ ఆఫ్ హెఫెస్టస్ ప్రధాన ఆకర్షణలు.

### స్పెయిన్..

స్పెయిన్..స్పెయిన్ అన్యదేశ బీచ్‌లు, మంచు పర్వతాలు, ఆహ్లాదకరమైన రాత్రులకు ప్రసిద్ధి చెందింది. అక్కడ అనేక సందర్శనీయ ప్రదేశాలను చూడొచ్చు. స్పెయిన్‌లో మీ ప్రియమైనవారితో కలిసి లగ్జరీ హోటళ్లు లేదా రిసార్ట్‌ల్లో విడిది చేస్తే జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణాలు సొంతం చేసుకోవచ్చు. అవి జంటల విడిదికి సరైనవి. స్పెయిన్‌లోని ప్రతి టూరిస్ట్ స్పాట్ అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్‌లు కలిగి ఉంటాయి. ఇది మే నుండి జూలై వరకు సందర్శించవచ్చు. అక్కడ టెనెరిఫే, కానరీ ఐలాండ్, మాడ్రిడ్, టోలెడో, కోస్టా గలీసియా, అలికాంటే ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వాటిని తప్పక సందర్శించండి. (

### స్విట్జర్లాండ్..

స్విట్జర్లాండ్..ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన విదేశీ గమ్యస్థానాల్లో స్విట్జర్లాండ్ ముందువరుసలో ఉంటుంది. అది అద్భుతమైన ప్రకృతి దృశ్యాలకు, మైమరపించే హిమాలయ పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ హనీమూన్ చేసుకోవాలనుకునే జంటలు చాలా మంది ఉంటారు. అలాగే స్విట్జర్లాండ్ అద్భుతమైన సాహసయాత్రలకు కూడా పేరుగాంచింది. అక్కడ ట్రెక్కింగ్, మౌంటెనింగ్, బైకింగ్ వంటి సాహసాలు చేయొచ్చు.ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు గొప్ప వీక్షణలను కలిగి ఉంటుంది. చూడాల్సినవాటిల్లో లూసర్న్ మ్యూజిక్ ఫెస్టివల్, జెనీవా, జ్యూరిచ్, లౌసాన్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు.

### లండన్..

లండన్..ఇంగ్లండ్ రాజధాని లండన్ కొత్త దంపతులకే కాకుండా ఎవరికైనా ఇట్టే నచ్చుతుంది. ఈ నగరం ప్రధానంగా అనేక రోమన్ శైలి భవనాలను కలిగి ఉండటంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇది ఏటా 15.3 మిలియన్ల అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తుంది. దీంతో ఇది విదేశీ గమ్యస్థానాల్లో ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోవచ్చు. లండన్‌ను సందర్శించడానికి మే నుండి అక్టోబర్ వరకు బాగుంటుంది. లండన్‌ను సందర్శించినప్పుడు లండన్ ఐ, టవర్ ఆఫ్ లండన్, బ్రిటిష్ మ్యూజియం, క్రిస్టల్ పార్క్, గోల్డర్స్ హిల్స్ పార్క్ వంటివి చూసి తీరాల్సిందే. ఇవన్నీ కొత్త జంటలకు మంచి వెకేషన్ అందించడమే కాకుండా వారు ఏకాంతంగా గడపడానికి గొప్ప పర్యాటక ప్రదేశాలుగా నిలుస్తాయి

# బంగారం ధరలు

| | | |
|---|---|---|
| హైదరాబాద్ | 87,800.0 | 87,700.0 |
| ముంబయి | 87,490.00 | 87,390.00 |
| న్యూఢిల్లీ | 87,670.00 | 87570.00 |



# వ్యాపారం

## ఎఫ్‌డీ పెట్టుబడిదారులకు ఆర్‌బీఐ ఊరట.. అకాల ఉపసంహరణ పరిమితి పెంపు




బ్యాంకులు దేశీయ టర్మ్ డిపాజిట్లు (టీడీలు) లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను (ఎఫ్‌డీలు) అకాల ఉపసంహరణ ఎంపిక లేకుండా అందించడానికి అనుమతించాయి. అయితే వ్యక్తుల నుంచి రూ. 15 లక్షలు అంతకంటే తక్కువ మొత్తంలో ఆమోదించిన అన్ని టీడీలు అకాల ఉపసంహరణ సౌకర్యాన్ని కలిగి ఉంటాయి. అంతేకాకుండా డిపాజిట్ల కాలవ్యవధి, డిపాజిట్ల పరిమాణానికి అదనంగా డిపాజిట్‌ల కాల్‌బిలిటీ ఆధారంగా టీడీలపై వడ్డీపై ప్రత్యేక రేట్లు అందించడానికి బ్యాంకులను అనుమతించింది. ఎఫ్‌డీలపై ఆర్‌బీఐ తాజా నియమాల గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) బ్యాంకు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై ముందస్తు ఉపసంహరణలకు సంబంధించిన నియమాన్ని మార్చింది. ప్రస్తుతం బ్యాంకులు రూ. 15 లక్షల వరకు ఎఫ్‌డీలపై ముందస్తు విత్‌డ్రాయల్ సౌకర్యాన్ని అందిస్తున్నాయి. ఇప్పుడు ఆర్‌బీఐ తక్షణం అమలులోకి వచ్చేలా ఈ మొత్తాన్ని రూ.1 కోటికి పెంచింది. ఇప్పటి వరకు బ్యాంకులు దేశీయ టర్మ్ డిపాజిట్లు (టీడీలు) లేదా ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను (ఎఫ్‌డీలు) అకాల ఉపసంహరణ ఎంపిక లేకుండా అందించడానికి అనుమతించాయి. అయితే వ్యక్తుల నుంచి రూ. 15 లక్షలు అంతకంటే తక్కువ మొత్తంలో ఆమోదించిన అన్ని టీడీలు అకాల ఉపసంహరణ సౌకర్యాన్ని కలిగి ఉంటాయి. అంతేకాకుండా డిపాజిట్ల కాలవ్యవధి, డిపాజిట్ల పరిమాణానికి అదనంగా డిపాజిట్‌ల కాల్‌బిలిటీ ఆధారంగా టీడీలపై వడ్డీపై ప్రత్యేక రేట్లు అందించడానికి బ్యాంకులను అనుమతించింది. ఎఫ్‌డీలపై ఆర్‌బీఐ తాజా నియమాల గురించి మరిన్ని వివరాలు తెలుసుకుందాం.

ఆర్‌బీఐ ఇటీవల నిర్వహించిన సమీక్షలో నాన్ కాల్ చేయని టీడీలను అందించడానికి కనీస మొత్తం పదిహేను లక్షల రూపాయల నుంచి ఒక కోటి రూపాయలకు పెంచాలని నిర్ణయించింది. అంటే ఒక కోటి రూపాయలు, అంతకంటే తక్కువ మొత్తంలో వ్యక్తుల నుంచి స్వీకరించబడిన అన్ని దేశీయ టర్మ్ డిపాజిట్లు ముందస్తుగా ఉపసంహరించుకునే సౌకర్యం ఉంటుంది. ఈ మేరకు ఆర్‌బీఐ ఓ సర్క్యూలర్‌ను రిలీజ్‌చేసింది. ఈ సూచనలు ఎన్‌ఆర్‌ఈ, ఎన్‌ఆర్‌ఓ ఖాతాలకు కూడా వర్తిస్తాయని పేర్కొంది. దేశంలోని అన్ని వాణిజ్య బ్యాంకులు, సహకార బ్యాంకులకు ఆర్‌బీఐ తాజా నియమాలను పాటించాల్సి ఉంటుంది. సాధారణంగా బ్యాంకులు రెండు రకాల ఫిక్స్‌డ్ డిపాజిట్లను అందిస్తాయి. కాల్ చేయదగినవి రెండోది కాల్ చేయదగినవి కానివి. కాల్ చేయగల ఎఫ్‌డీల్లో అకాల ఉపసంహరణ అనుమతిస్తారు. కాల్ చేయని ఎఫ్‌డీల్లో ఇది అనుమతించబడదు. బ్యాంకులు అకాల ఉపసంహరణ ఎంపిక లేకుండా ఎన్‌ఆర్‌ఈ/ ఎన్‌ఆర్‌ఓ టర్మ్ డిపాజిట్లను అందించే స్వేచ్ఛను కలిగి ఉంటాయి. కానీ ప్రస్తుతం ఒక కోటి రూపాయలు, అంతకంటే తక్కువ మొత్తంలో వ్యక్తుల నుంచి అన్ని ఎన్‌ఆర్‌ఈ/ఎన్‌ఆర్‌ఓ టర్మ్ డిపాజిట్లు అకాల ఉపసంహరణ సదుపాయాన్ని కలిగి ఉంటాయి. మే 2022 నుంచి ఆర్‌బీబిఐ నిరంతర రేట్ల పెంపుదల తర్వాత ఇప్పుడు బ్యాంకులు ఎఫ్‌డీలపై ఆకర్షణీయమైన వడ్డీ రేట్లను అందజేస్తున్నాయి.

## అత్యవసరంగా లోన్ కావాలా.? ఇలా సింపుల్‌గా పొందొచ్చు..



లోన్ పొందాలంటే ఎన్నో రకాల డ్యాక్యుమెంట్స్, నెలవారీ ఆదాయం వంటివి ఉండాలి. సిబిల్ స్కోర్, అంతకుముందు తీసుకున్న లోన్ చెల్లించిన తీరు ఆధారంగా మనం రుణం పొందొచ్చు. అయితే ఇవేవి లేకుండా అత్యవసర సమయంలో రుణం పొందడానికి కూడా కొన్ని మార్గాలు అందుబాటులో ఉన్నాయి. ఇంతకీ ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండా సింపుల్‌గా రుణం...

%ఏదో ఒక సమయంలో ప్రతీ ఒక్కరికి రుణం అవసరం పడుతుంది. అయితే లోన్ పొందాలంటే ఎన్నో రకాల డ్యాక్యుమెంట్స్, నెలవారీ ఆదాయం వంటివి ఉండాలి. సిబిల్ స్కోర్, అంతకుముందు తీసుకున్న లోన్ చెల్లించిన తీరు ఆధారంగా మనం రుణం పొందొచ్చు. అయితే ఇవేవి లేకుండా అత్యవసర సమయంలో రుణం పొందడానికి కూడా కొన్ని మార్గాలు అందుబాటులో ఉన్నాయి. ఇంతకీ ఎలాంటి డాక్యుమెంట్స్ లేకుండా సింపుల్‌గా రుణం ఎలా పొందాలో ఇప్పుడు తెలుసుకుందాం..

మీకు ఒకవేళ కారు ఉన్నట్లైతే కారును కుదువ పెట్టి లోన్ తీసుకోవచ్చు. మీరు కారు విలువలో 50 శాతం నుంచి 200 శాతం వరకు లోన్ పొందొచ్చు. కారు లోన్ తీసుకుంటే 10 నుంచి 22 శాతం వరకు వడ్డీరేటు లభిస్తుంది. కారు లోన్ తీసుకుంటే పెద్దగా సిబిల్ స్కోర్‌ను కూడా పరిగణలోకి తీసుకోరు. మీ కారు మంచి బ్రాండ్‌కు చెందినది అయితే, రీసేల్ వాల్యూ ఎక్కువగా ఉంటే ఎక్కువ మొత్తం లోన్ పొందొచ్చు.

ఒకవేళ మీకు బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్లు ఉన్నా ఈజీగా రుణం పొందొచ్చు. ఫిక్స్‌డ్ డిపాజిట్‌లపై కూడా సులభంగా లోన్ తీసుకోవచ్చు. ఇలా తీసుకున్న రుణాలపై వడ్డీ రేటు 50 నుంచి 200 బేసిస్ పాయింట్లు అధికంగా ఉంటుంది. మీరు డిపాజిట్ చేసిన మొత్తం 70 నుంచి 90 శాతం వరకు లోన్ పొందొచ్చు. ఎలాంటి క్రెడిట్ హిస్టరీ, ఎలాంటి డ్యాక్యుమెంట్స్ లేకుండానే రుణం పొందొచ్చు.

బంగారం కుదువ పెట్టుకొని కూడా లోన్ పొందొచ్చు. దీనిపై బ్యాంకులు 8 నుంచి 24 శాతం మేర వార్షిక వడ్డీ వసూలు చేస్తుంటాయి. బంగారంపై గరిష్టంగా రూ. కోటిన్న వరకు లోన్ పొందొచ్చు. లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీతో కూడా లోన్ పొందొచ్చు. మీ పాలసీ సరెండర్ విలువలో 85 నుంచి 90 శాతం వరకు లోన్ పొందొచ్చు. బ్యాంకులు, ఇన్సూరెన్స్ కంపెనీలు ఇలాంటి రుణాలు అందిస్తాయి. అయితే పాలసీ ఆధారంగానే రుణాలు ఇస్తారు. ఇక భూములను కుదువ పెట్టి కూడా లోన్ పొందొచ్చు. దీనిపై వార్షిక వడ్డీ రేటు 8.50 నుంచి 18 శాతం వరకు ఉంటుంది. మీ ఆస్తి విలువలో 60 నుంచి 70 శాతం మేర రుణాన్ని పొందొచ్చు. హోమ్ లోన్ మాదిరిగానే డాక్యుమెంటేషన్ ఉంటుంది, కానీ ప్రాసెసింగ్ సమయం తక్కువగా ఉంటుంది.

# క్రీడలు

## యూనివర్సల్ బాస్‌కి ఇచ్చిపడేసిన రోహిత్.. ఐసీసీ వన్డే ఈవెంట్లలో తొలి ప్లేయర్‌గా భారీ రికార్డ్



రోహిత్ శర్మ 29 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 28 పరుగులతో ధనా ధన్ ఇన్నింగ్స్ ఆడాడు. భారీ ఇన్నింగ్స్ ఆడే సూచనలు ఇచ్చాడు. కానీ, ఆసీస్ స్పిన్నర్ కూపర్ కనోలీ బౌలింగ్‌లో రోహిత్ శర్మ ఎల్బీడబ్ల్యూగా పెవిలియన్ చేరాడు. ఈ క్రమంలో రోహిత్ శర్మ ఈ చిన్న ఇన్నింగ్స్‌లో ఓ భారీ రికార్డ్ తన ఖాతాలో వేసుకున్నాడు. నాథన్ ఎల్లిస్ వేసిన ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో రెండో బంతిని సిక్సర్‌గా మార్చిన రోహిత్.. క్రిస్ గేల్ ప్రపంచ రికార్డును బ్రేక్ చేసేశాడు.ఆస్ట్రేలియాతో జరుగుతోన్న ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాట్ నిశ్శబ్దంగా ఉంది. ఈ మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. ఈ కీలక సెమీఫైనల్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ 29 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్‌తో 28 పరుగులు చేశాడు. ఆస్ట్రేలియాతో జరుగుతోన్న ఛాంపియన్స్ ట్రోఫీ సెమీ-ఫైనల్ మ్యాచ్‌లో భారత కెప్టెన్ రోహిత్ శర్మ బ్యాట్ నిశ్శబ్దంగా ఉంది. ఈ మ్యాచ్‌లో భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోయాడు. ఈ కీలక సెమీఫైనల్ మ్యాచ్‌లో రోహిత్ శర్మ 29 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్సర్‌తో 28 పరుగులు చేశాడు.ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ విఫలమై ఉండవచ్చు. కానీ, ఈ చిన్న ఇన్నింగ్స్‌లో కూడా అతను తన పేరు మీద ఒక భారీ రికార్డును సృష్టించాడు. సిక్సర్ల పరంగా క్రిస్ గేల్ పేరిట ఉన్న ప్రత్యేక రికార్డును రోహిత్ శర్మ బద్దలు కొట్టాడు.ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ విఫలమై ఉండవచ్చు. కానీ, ఈ చిన్న ఇన్నింగ్స్‌లో కూడా అతను తన పేరు మీద ఒక భారీ రికార్డును సృష్టించాడు. సిక్సర్ల పరంగా క్రిస్ గేల్ పేరిట ఉన్న ప్రత్యేక రికార్డును రోహిత్ శర్మ బద్దలు కొట్టాడు.ఐసీసీ వన్డే ఈవెంట్లలో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్‌గా రోహిత్ శర్మ నిలిచాడు. వన్డే ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీలో కలిపి అతను మొత్తం 65 సిక్సర్లు కొట్టాడు. రోహిత్ శర్మ కేవలం 42 ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించాడు. గతంలో ఈ రికార్డు వెస్టిండీస్ మాజీ లెజెండ్ క్రిస్ గేల్ పేరిట ఉండేది.

## 97 ఏళ్ల క్రికెట్ చరిత్రలో తొలిసారి ఇలా.. టీమిండియా అరుదైన ఘనత




ఇదే వేదికపై న్యూజిలాండ్‌తో జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో మొత్తం నలుగురు స్పిన్ బౌలర్లతో బరిలోకి దిగిన భారత జట్టు విజయాన్ని నమోదు చేసింది. కొత్త పిచ్‌పై జరుగుతున్న మ్యాచ్‌లో పలువురు పేసర్లు లేకపోవడం విమర్శలకు దారితీసినప్పటికీ, ఆస్ట్రేలియాను 49.3 ఓవర్లలో 264 పరుగులకు ఆలౌట్ చేయడం ద్వారా భారత్ తమ ఎంపికను దాదాపుగా సమర్థించుకుంది.ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో తొలి సెమీఫైనల్, భారత్ నాకౌట్ మ్యాచ్‌లో ఒకే ఒక్క ఫాస్ట్ బౌలర్‌తో మైదానంలోకి అడుగుపెట్టింది. దీంతో 97 సంవత్సరాల అంతర్జాతీయ క్రికెట్‌లో, ఐసీసీ ఈవెంట్‌లో సెమీఫైనల్ లేదా ఫైనల్‌లో ఇటువంటి కలయికతో టీమిండియా బరిలోకి దిగడం ఇదే మొదటిసారి.ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో తొలి సెమీఫైనల్, భారత్ నాకౌట్ మ్యాచ్‌లో ఒకే ఒక్క ఫాస్ట్ బౌలర్‌తో మైదానంలోకి అడుగుపెట్టింది. దీంతో 97 సంవత్సరాల అంతర్జాతీయ క్రికెట్‌లో, ఐసీసీ ఈవెంట్‌లో సెమీఫైనల్ లేదా ఫైనల్‌లో ఇటువంటి కలయికతో టీమిండియా బరిలోకి దిగడం ఇదే మొదటిసారి.ముఖ్యంగా ఐసీసీ వన్డే సెమీ-ఫైనల్స్ లేదా ఫైనల్స్ గురించి మాట్లాడుకుంటే, ఒక జట్టు ఒకటి కంటే ఎక్కువ పేసర్లను ఆడించకపోవడం ఇది నాల్గవసారి మాత్రమే. ఆసక్తికరంగా, మొదటి రెండు సంఘటనలు వరుసగా 1998, 2000లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ మొదటి రెండు ఎడిషన్లలో చోటు చేసుకున్నాయి.ముఖ్యంగా ఐసీసీ వన్డే సెమీ-ఫైనల్స్ లేదా ఫైనల్స్ గురించి మాట్లాడుకుంటే, ఒక జట్టు ఒకటి కంటే ఎక్కువ పేసర్లను ఆడించకపోవడం ఇది నాల్గవసారి మాత్రమే. ఆసక్తికరంగా, మొదటి రెండు సంఘటనలు వరుసగా 1998, 2000లో జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ మొదటి రెండు ఎడిషన్లలో చోటు చేసుకున్నాయి.

ఢాకా, నైరోబీలలో జరిగిన అరుదైన కాంబినేషన్ల తర్వాత దశాబ్దం పాటు, శ్రీలంక ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో ఇటువంటి కాంబినేషన్‌ను అమలు చేసిన మొదటి జట్టుగా నిలిచింది. కొలంబోలో తమ ప్లేయింగ్ %శ×%లో లసిత్ మలింగతో న్యూజిలాండ్‌ను ఎదుర్కొంది. ఒక జట్టు ఒక స్పెషలిస్ట్ ఫాస్ట్ బౌలర్‌తో ప్రపంచ కప్ సెమీఫైనల్ లేదా ఫైనల్ ఆడటానికి ధైర్యం చేసిన జట్టుగా శ్రీలంక నిలిచింది. అయితే, ఇటువంటి కలయికను గత రెండు ఐసీసీ టీ20 ప్రపంచ కప్‌లలో ఏడు సార్లు ప్రయత్నించారు.ఢాకా, నైరోబీలలో జరిగిన అరుదైన కాంబినేషన్ల తర్వాత దశాబ్దం పాటు, శ్రీలంక ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ సెమీఫైనల్‌లో ఇటువంటి కాంబినేషన్‌ను అమలు చేసిన మొదటి జట్టుగా నిలిచింది.

# జయహెూ భారత్.. మన గడ్డపై ఇటాలియన్ కంపెనీలు భారీగా పెట్టుబడులు...



**వాషింగ్టన్:** ఎడ్యుకేషన్ సర్వీసెస్ ఫోకస్డ్ కంపెనీ దశాబ్ద కాలంగా భారతదేశంలోని భారతీయ విద్యార్థులకు శిక్షణ ఇస్తోందని, ఇటాలియన్ కంపెనీలు ఉద్యోగాలు కల్పిస్తున్నాయని చెప్పారు. ద్వైపాక్షిక సంబంధాలకు విద్యా సంబంధాలు చాలా..జయహెూ భారత్.. మన గడ్డపై ఇటాలియన్ కంపెనీలు వేగంగా వృద్ధి చెందుతున్న పెట్టుబడిగా ఇటాలియన్ కంపెనీలు భారతదేశంలో 6.5 బిలియన్ల పెట్టుబడులు పెట్టాయని 'ది యూరోపియన్ హౌస్ అంబ్రోసెట్టి' ( గ్రూప్ సీనియర్ భాగస్వామి లోరెంజో తవాజ్జీ తెలిపారు. ప్రధాన ఆర్థిక వ్యవస్థకు ఇచ్చిన ప్రాముఖ్యతను ప్రతిబింబిస్తుంది. అలాగే ఇక్కడ అభివృద్ధికి అవకాశాలు మెండుగా ఉన్నాయని ఆయన ఉద్ఘాటించారు.శుక్రవారం ముంబైలో 'విలేజియో ఇటాలియా' ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన అనంతరం తవాజీ మాట్లాడారు. ఇటాలియన్ నేవీకి చెందిన శిక్షణా నౌక 'అమెరిగో వెస్పూచీ' ఐదు రోజుల బస సందర్భంగా ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నారు. టెక్నాలజీ విషయంలో ఇటలీ, భారత్ మధ్య బంధం మరింతగా పెరుగుతుందన్నారు. రెండు దేశాల వంటకాలు సుగంధ ద్రవ్యాల వాడకంపై దృష్టి సారిస్తాయని ఆయన అన్నారు.ఎడ్యుకేషన్ సర్వీసెస్ ఫోకస్డ్ కంపెనీ దశాబ్ద కాలంగా భారతదేశంలోని భారతీయ విద్యార్థులకు శిక్షణ ఇస్తోందని, ఇటాలియన్ కంపెనీలు ఉద్యోగాలు కల్పిస్తున్నాయని చెప్పారు. ద్వైపాక్షిక సంబంధాలకు విద్యా సంబంధాలు చాలా ముఖ్యమని ముంబయికి చెందిన మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్ 'ఎస్‌డిఎ బొకోని ఆసియా సెంటర్'కు చెందిన అలెశాండ్రో గిలియాని అన్నారు. టెక్నికల్ స్కిల్స్‌లో భారతదేశం అగ్రగామిగా ఉందని, అయితే "సాఫ్ట్ స్కిల్స్"లో మరింత నైపుణ్యం సాధించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

చర్చలో 'ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా' చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఎడిటర్-ఇన్-చీఫ్ విజయ్ జోషి మాట్లాడుతూ, భారతదేశం, ఇటలీ మధ్య చాలా ప్రాముఖ్యతలు ఉన్నాయని, రెండు దేశాల ప్రజలు ఒకరి గురించి ఒకరు తెలుసుకోవాలని అన్నారు. తాను ఇటలీకి పెద్ద అభిమానినని, మరే ఇతర యూరోపియన్ నగరాల కంటే రోమ్‌ను ఎక్కువ సార్లు సందర్శించానని జోషి చెప్పారు. భారత పౌరులు ఇటలీ గురించి మరింత తెలుసుకోవాలని, ఇటాలియన్ ప్రజలు భారతదేశం గురించి మరింత తెలుసుకోవాలని కోరుకుంటున్నానని అన్నారు. భారతదేశంలో ప్రాముఖ్యత ఇస్తున్నట్లే ఇటలీలోని ప్రజలు కూడా కుటుంబ సంబంధాలకు చాలా ప్రాముఖ్యతనిస్తారని అన్నారు. ఇటలీతో తనకున్న అనుబంధం తన చిన్ననాటి నాటిదని, తన తండ్రికి ఇటాలియన్ కంపెనీ 'లాంబ్రెట్టా' స్కూటర్ ఉండేదని చెప్పారు.

# ప్రతి రూపాయి తిరిగి రాబడతాం..



**అమెరికా:** 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా-తానా'. లక్ష్యం-ఆశయం-ఉద్దేశం గొప్పవే అయినా.. ఘనమైన కీర్తి ఉన్నా.. ఇప్పుడు 'తానా' అంటే అర్థం మారుతోంది. 'తానా ఫౌండేషన్'లో రూ.30 కోట్ల రూపాయల స్కామ్ ప్రకంపనలు రేపుతోంది.అమెరికాలో మాత్రమే కాదు తెలుగు రాష్ట్రాల్లో కూడా (తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఫౌండేషన్ స్కామ్) ఫౌండేషన్ స్కామ్ ప్రకంపనలు రేపుతోంది. ఫౌండేషన్ పేరుతో పెద్దలు 30 కోట్లు కొట్టేసిన ఘటనపై లోతుగా దర్యాప్తు జరుగుతోంది.. శ్రీకాంత్ పోలవరపు అనే కోశాధికారి, విరాళాలుగా వచ్చిన సొమ్మును తన సొంత కంపెనీకి మళ్లించుకున్నాడు. రెండేళ్ల పాటు విచ్చలవిడిగా జరిగిన ఈ స్కామ్ ఇప్పుడు వెలుగుచూడడంతో మొత్తం తానా వ్యవస్థే అవాక్కయ్యింది. ఈ స్కామ్ పై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి.. ఈ తరుణంలో ఈ స్కామ్ పై %ూాచీూ -% తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఫౌండేషన్ తాజాగా స్పందించింది.. దోచుకున్న ప్రతీ రూపాయిని వసూలు చేస్తామని ప్రకటించింది.తెలుగు నేల 'పుట్టినిల్లు'.. తెలుగు జాతికి ఉత్తర అమెరికా 'మెట్టినిల్లు'.. అని అంటుంటారు ప్రవాస తెలుగువారు. ఈ అభిమానం ఎంతలా చొచ్చుకెళ్లిందంటే.. ఇదీ మనదేశమే అని ఓన్ చేసుకునేంతలా. ఎంతైనా దేశం కాని దేశమేగా అది. కష్టం వస్తే ఎవరికి చెప్పుకోవాలి? ఏదైనా ఇబ్బందొస్తే చేదోడు వాదోడుగా ఉండేదెవరు? అనుకోని పరిస్థితుల్లో చనిపోతే.. ఆఖరి చూపుకు నోచుకోనంత కష్టం వస్తే.. సాయం చేసేదెవరు? అమెరికాలో తెలుగు సంస్కృతి-సంప్రదాయాలను కాపాడేదెవరు? తెలుగు భాషను పరిరక్షించేవాళ్లెవరు? వీటన్నిటికీ సమాధానం 'తెలుగు అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా-తానా'. లక్ష్యం-ఆశయం-ఉద్దేశం గొప్పవే అయినా.. ఘనమైన కీర్తి ఉన్నా.. ఇప్పుడు 'తానా' అంటే అర్థం మారుతోంది. 'తానా ఫౌండేషన్'లో రూ.30 కోట్ల రూపాయల స్కామ్ ప్రకంపనలు రేపుతోంది.అమెరికాలో మాత్రమే కాదు తెలుగు రాష్ట్రాల్లో కూడా %ూాచీూ% ఫౌండేషన్ స్కామ్ ప్రకంపనలు రేపుతోంది. ఫౌండేషన్ పేరుతో పెద్దలు 30 కోట్లు కొట్టేసిన వైనంపై లోతుగా దర్యాప్తు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. శ్రీకాంత్ పోలవరపు అనే కోశాధికారి, విరాళాలుగా వచ్చిన సొమ్మును తన సొంత కంపెనీకి మళ్లించుకున్నాడు. రెండేళ్ల పాటు విచ్చలవిడిగా జరిగిన ఈ స్కామ్ ఇప్పుడు వెలుగుచూడడంతో మొత్తం తానా వ్యవస్థే అవాక్కయ్యింది. సోమవారం సర్వసభ్య సమావేశం పెడితే.. తిరిగి ఇచ్చేస్తా, వదిలేయండి అంటూ శ్రీకాంత్ పోలవరపు ఒకమాట చెప్పి ఆఫ్‌లైన్ అయిపోయాడు. అంతేకాదు.. ఉన్నపళంగా లక్షడాలర్లు తానా అకౌంట్‌కి రివర్స్ పంపేశాడు. మిగతాదీ డిసెంబర్ చివరి నాటికి ఇచ్చేస్తానని ప్రాధేయపడ్డాడు. కానీ కుదరదు.. ! అతనికి నోటీసులు, ఫైనాన్షియల్ ఫ్రాడ్‌కి సంబంధించిన సెక్షన్లు అప్లై చెయ్యాలని తానా సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# ఆదివారమే సెలవు దినంగా ఎందుకు ప్రకటించారు? దీని వెనుక చరిత్ర ఏమిటి?






భారతదేశంలో బ్రిటిష్ పాలనలో కార్మికులను ప్రతిరోజూ పని చేసేవారు. వారానికి సెలవులు అంటూ ఏమి ఉండేవి కావు. ఒక రోజు సెలవు కోసం ఉద్యమం కూడా జరిగింది. ఆదివారం సెలవుదినం క్రెడిట్ రోమన్ అంపైర్‌కు ఇవ్వబడుతుంది. అది యూరప్‌లో వ్యాపించింది.. మనిషి జీవించడానికి వారంలో ఆరు రోజులు కష్టపడతాడు. ఇక వారంలో విశ్రాంతి తీసుకోవడానికి ఆదివారం ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ ఉంటాడు. పని చేసే వ్యక్తి ఆదివారం కోసం వారం మొత్తం వేచి ఉంటాడు. ఎందుకంటే చాలా మందికి సాధారణంగా ఈ రోజున సెలవు ఉంటుంది. కానీ వారపు సెలవు ఆదివారం మాత్రమే ఎందుకు అని మీరు ఎప్పుడైనా ఆలోచించారా? దీని వెనుక కథ ఏమిటి?

అయితే పూర్వ కాలంలో పని చేసేవారికి సెలవు అంటూ ఉండేది కాదు. దీనికి ప్రధాన కారణం పూర్వం మనదేశంలో వ్యవసాయం చేసేవారు ఎక్కువగా ఉండేవారు. కానీ బ్రిటిష్ వారు మన దేశాన్ని ఆక్రమించిన తరువాత మన దేశంలో వారు చేసే కార్యకలాపాలకు మన భారతీయులను కూలీలుగా తీసుకోవడం మొదలుపెట్టారు. రోజుకు ఎంతో కొంత ధనం రావడం వల్ల చాలా మంది ప్రజలు ప్రతిరోజు బ్రిటిష్ వారి వద్దకు వెళ్లి పని చేసే వాళ్ళు క్రమంలో సంఘంలో జరిగే సమస్యలు పరిష్కరించడానికి ఎవరు సరిగ్గా సమయాన్ని కేటాయించేవారు కాదు.భారతదేశంలో బ్రిటిష్ పాలనలో కార్మికులను ప్రతిరోజూ పని చేసేవారు. వారానికి సెలవులు అంటూ ఏమి ఉండేవి కావు. ఒక రోజు సెలవు కోసం ఉద్యమం కూడా జరిగింది. ఆదివారం సెలవుదినం క్రెడిట్ రోమన్ అంపైర్‌కు ఇవ్వబడుతుంది. అది యూరప్‌లో వ్యాపించింది. క్రమంగా ఆదివారం మొత్తం ప్రపంచానికి సెలవుదినంగా ప్రకటించారు.అన్ని ప్రాచీన నాగరికతలలో సూర్య భగవానుడు ఆదివారం నాడు పూజలందుకున్నాడట. ప్రజలు ఒక నిర్ణీత రోజున దేవుణ్ణి పూజించేవారు అందుకే ఈ రోజును 'ఆదివారం' అంటే సూర్యుని రోజుగా ప్రకటించారు. చర్చిల్లో కూడా ప్రజలు ఈ రోజున ప్రార్థనల కోసం అక్కడికి వెళ్లడం ప్రారంభించారు. అందువల్ల ప్రజల మనోభావాలను గౌరవిస్తూ 'ఆదివారం'ను సెలవు దినంగా ప్రకటించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.

క్రీ.శ.321లో, కాన్స్టాంటైన్ చక్రవర్తి ఆదివారాన్ని సెలవు దినంగా ప్రకటించాడు. ఏడు రోజుల అధికారిక రోమన్ వారంలో ఆదివారం సెలవు దినంగా ఉండాలని ఆయన ఆదేశించారు. దీని కోసం అతను మొదటి పౌర చట్టాన్ని ప్రవేశపెట్టాడు. అయితే రైతులు పని చేసుకోవచ్చని కూడా చెప్పారు. దీని తరువాత ఈ భావన ఐరోపాలో వ్యాపించింది. యూరప్, అమెరికా జనాభాలో ఎక్కువ మంది క్రైస్తవులుగా మారినప్పుడు, వారు ఈ రోజున చర్చికి వెళ్లి అక్కడ ప్రార్థనలు చేయడం ప్రారంభించారు.భారతదేశంలో ఆదివారం సెలవు దినంగా ప్రకటించిన ఘనత మహారాష్ట్ర కార్మిక నాయకుడు నారాయణ్ మేఘాజీ లోఖండే. బ్రిటిష్ వారు వచ్చిన తర్వాత భారతదేశంలోని కార్మికులు వారంలో ఏడు రోజులు పని చేయాల్సి వచ్చింది. అతనికి సెలవు లేదు. అయితే బ్రిటిష్ పాలకుడు, అతని సిబ్బంది ఆదివారం సెలవు దినంగా జరుపుకునేవారు. కానీ భారతదేశంలో ట్రేడ్ యూనియన్ల వంటి సంస్థలు ఉనికిలోకి రావడం ప్రారంభించినప్పుడు, వారు కార్మికులకు ఒక రోజు సెలవు ఇవ్వాలని బ్రిటిష్ వారి ముందు తమ గొంతును పెంచారు. దీని తరువాత ఈ సమస్యపై 7 సంవత్సరాలు ఉద్యమం నడిచింది. చివరగా, జూన్ 10, 1890 న, బ్రిటిష్ ప్రభుత్వం ఆదివారం కూలీలకు, ఇతరులకు సెలవు దినంగా ప్రకటించింది. ఏదీ ఏమైనా కొన్ని సంవత్సరాల ఉద్యమం తర్వాత ఆదివారం సెలవు దినంగా ప్రకటించారు.

## బాబోయ్.. గోల్డ్ టీ గురించి ఎప్పుడైనా విన్నారా..? దీని ధర ఎంతో తెలిస్తే కళ్లు బైర్లు కమ్మాల్సిందే..




**అమెరికా:** ఈ వీడియోకి ఇప్పటివరకు 90000 కంటే ఎక్కువ వ్యూస్ వచ్చాయి. ఈ వీడియోపై చాలా మంది ఫన్నీ కామెంట్స్ చేశారు. బ్రదర్ ఈ టీ తాగడానికి ఈఎంఐ సదుపాయం అందుబాటులో ఉందా అంటూ ఒకరు అడిగితే, బాబోయ్ ఇంత ఖరీదైన ఛాయ్ నేను కలలో కూడా ఊహించలేదని మరొక వినియోగదారు వ్యాఖ్యానించారు.ఉదయం లేవగానే చాలా మందికి కామన్ గా ఉండే అలవాటు టీ తాగడం లేదంటే%ొ% కాఫీ తాగడం లాంటివి చేస్తారు. ఈ రెండు పనులు చేయకుండా చాలా మందికి వారి రోజు మొదలుకాదు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అందుకే భారతదేశానికి టీ తో ఒక ప్రత్యేకమైన సంబంధం ఉందని చెప్పాలి. ఎందుకంటే ఇది కేవలం టీ మాత్రమే కాదు, సామాజిక పరస్పర చర్య, సంబంధాలను బలోపేతం చేసే సాధనం. మన ఇంటికి ఎవరైనా వచ్చినా లేదా మనం ఎవరి ఇంటికి వెళ్లినా ముందుగా మనల్ని ఆహ్వానించేది టీ. మనదేశంలో రూ.5, 10 రూపాయలు మొదలుకొని వందలు వేల ధరల్లో కూడా ఈ టీ లభిస్తుంది. అత్యంత ఖరీదైన టీ తాజ్ ప్యాలెస్ హెూటల్‌లో అందుబాటులో ఉంటుంది. ఇక్కడ టీ ధర రూ.700 నుండి రూ.750 వరకు ఉంటుందని తెలిస్తే నోరెళ్ల బెట్టాల్సిందే.. అయితే దుబాయ్‌లో ఒక టీ ఖరీదు తెలిస్తే మీ కళ్లు బైర్లు కమ్మాల్సిందే..! దాని ధర అక్షరాల లక్ష రూపాయలట.. అలాంటి ఛాయ్ స్పెషల్ ఏంటో ఇక్కడ తెలుసుకుందాం..దుబాయ్‌లోని ఓ కేఫ్‌లో 24 క్యారెట్ల గోల్డ్ టీ లభిస్తుంది. %ణ×ఖీజ%లోని ఎమిరేట్స్ ఫైనాన్షియల్ టవర్స్‌లో ఉన్న బోహెూ కేఫ్‌లో ఇంత ఖరీదైన టీ విక్రయిస్తున్నారు. దీనిని భారతీయ సంతతికి చెందిన సుచేతా శర్మ అనే మహిళ నడుపుతున్నారు. ఈ కేఫ్‌లో 24 క్యారెట్ల గోల్డ్ లీఫ్‌తో అందించే 'గోల్డ్ కడక్' టీతో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

ఇంటర్‌నెట్‌లో ఇటీవల ఒక వైరల్ వీడియో కనిపించింది. దీనిలో ఫుడ్ వ్లాగర్ కేఫ్-రెస్టారెంట్, దాని అత్యంత ఖరీదైన టీ గురించి చెబుతోంది. బంగారు పౌడర్, బంగారు రేకులతో కవర్ చేసి ఉంచిన స్వచ్ఛమైన వెండి కప్పుసాసర్‌లో ఈ టీ ని సర్వ్ చేస్తారని వ్లాగర్ వివరించాడు.

ఇకపోతే, ఈ వీడియోపై నెటిజన్లు పెద్ద సంఖ్యలో స్పందించారు. ఈ వీడియోకి ఇప్పటివరకు 90000 కంటే ఎక్కువ వ్యూస్ వచ్చాయి. ఈ వీడియోపై చాలా మంది ఫన్నీ కామెంట్స్ చేశారు. బ్రదర్ ఈ టీ తాగడానికి ఈఎంఐ సదుపాయం అందుబాటులో ఉందా అంటూ ఒకరు అడిగితే, బాబోయ్ ఇంత ఖరీదైన ఛాయ్ నేను కలలో కూడా ఊహించలేదని మరొక వినియోగదారు వ్యాఖ్యానించారు.

## ఎర్ర సముద్రంలో మునిగిపోయిన టూరిస్ట్ బోటు..16 మంది గల్లంతు.. అందరూ విదేశీయులే..



**అమెరికా:** బోటు సముద్రంలో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా వచ్చిన భారీ అల బోటును గట్టిగా ఢీకొట్టిందని అందువల్లే బోటు మునిగిపోయిందని అధికారులు వివరించారు. అల తాకిన సమయంలో కొంతమంది ప్రయాణికులు తమ క్యాబిన్లలో ఉండటం వల్ల బయటకు వచ్చే అవకాశం లేకుండా చిక్కుకుపోయారని సమాచారం.ఎర్ర సముద్రంలో టూరిస్టు బోటు ప్రమాదవశాత్తు మునిగిపోయిన సంఘటన కలకలం రేపింది. బోటు ప్రమాదంలో విదేశీయులు సహా 18 మంది గల్లంతయ్యారు. బోటులో మొత్తం 44 మంది ప్రయాణికులు ఉన్నట్టు సమాచారం. వీరిలో 31 మంది పర్యాటకులు కాగా, 13 మంది సిబ్బంది అని అధికారులు తెలిపారు. మునిగిపోయిన పర్యాటక బోటు ప్రమాదంలో గల్లైంత వారిలో నుంచి 28 మందిని రక్షించారు. రంతా స్వల్ప గాయాలతో బయటపడ్డారని వెల్లడించారు. గల్లంతైన పడవలో అమెరికా, జర్మనీ, బ్రిటన్, పోలాండ్, బెల్జియం, ఫిన్లాండ్, చైనా, స్లోవేకియా, స్పెయిన్, ఐర్లాండ్ దేశాలకు చెందిన 31 మంది విదేశీయులు ఉన్నాట్టుగా అధికారులు వెల్లడించారు.ఈజిప్ట్ తీరానికి సమీపంలో జరిగిన ఈ ఘటనలో 16 మంది గల్లంతయ్యారు. 13 మంది సిబ్బందితో సహా 44 మందితో ఉన్న లగ్జరీ యాచ్ ఎర్ర సముద్రంలో మునిగిపోయింది. నవంబర్ 25 సోమవారం సాయంత్రం ప్రమాదం జరిగింది. 'సీ స్టోరీ' బోట్‌లో ఎలాంటి సాంకేతిక సమస్యలు లేవని, వారి ప్రయాణానికి ముందు అవసరమైన అన్ని అనుమతులు లభించాయని అధికారులు తెలిపారు. నావిగేషనల్ భద్రతకు సంబంధించి కూడా పూర్తి చర్యలు తీసుకున్నట్టుగా చెప్పారు. అయితే, బోటు సముద్రంలో ప్రయాణిస్తుండగా ఒక్కసారిగా వచ్చిన భారీ అల బోటును గట్టిగా ఢీకొట్టిందని అందువల్లే బోటు మునిగిపోయిందని అధికారులు వివరించారు. అల తాకిన సమయంలో కొంతమంది ప్రయాణికులు తమ క్యాబిన్లలో ఉండటం వల్ల బయటకు వచ్చే అవకాశం లేకుండా చిక్కుకుపోయారని సమాచారం. గల్లంతైన వారి కోసం రెస్క్యూ బృందాలు విస్తృతంగా గాలింపు చర్యలు చేపడుతున్నాయని తెలిపారు.

## అంతరిక్ష పరిశోధనా సంస్థలో అగ్ని ప్రమాదం.. లాంచ్‌ప్యాడ్ పైనే పేలిపోయిన రాకెట్..!

**జపాన్:** కొండ చాటున భారీ పేలుడు చోటుచేసుకొని మంటలు ఎగసిపడుతున్నట్లు వీడియోలో కనిపిస్తుంది. అయితే, ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. ఘోరమైన పేలుడు, దానికి తోడు మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందరిలో కలకలం రేపాయి.ప్రపంచంలో అతి భారీ అంతరిక్ష ప్రయోగాలు చేసే దేశాల్లో ఒకటైన జపాన్‌కు మరోసారి అపజయమే ఎదురైంది. జపాన్ స్పేస్ ఏజెన్సీ చేపట్టిన రాకెట్ ఇంజిన్ పరీక్ష ఘోరంగా విఫలమైంది. ఎప్సిలాన్ ఎస్ రాకెట్ ఇంజిన్ పేలిపోయి పూర్తిగా దహనమైంది. ఈ ఘటన మంగళవారం ఉదయం నైరుతి జపాన్‌లోని తనెగాషిమా స్పేస్ సెంటర్‌లో జరిగింది. మంగళవారం ఉదయం ఎప్సిలాన్ ఎస్ రాకెట్ ఇంజిన్ పేలి దహనమైపోయింది. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.నైరుతి జపాన్‌లోని తనెగాషిమా స్పేస్ సెంటర్‌లో చోటుచేసుకొన్న ఈ ప్రమాదంలో ప్రాణనష్టానికి సంబంధించి ఎటువంటి సమాచారం లేదు. కొండ చాటున భారీ పేలుడు చోటుచేసుకొని మంటలు ఎగసిపడుతున్నట్లు వీడియోలో కనిపిస్తుంది. అయితే, ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ఇంటర్నెట్‌లో వైరల్ అయ్యాయి. ఘోరమైన పేలుడు, దానికి తోడు మంటలు ఎగిసిపడుతున్న దృశ్యాలు అందరిలో కలకలం రేపాయి.గత రెండేళ్ల కాలంలో రెండు సార్లు ఇలాంటి ఫెయిల్యూర్‌నే చవి చూసింది జపాన్. 2022 అక్టోబర్‌లో ఘన ఇంధనం ఆధారంగా పనిచేసే ఎప్సిలాన్ రాకెట్‌ను జపాన్ ప్రయోగించింది. అప్పట్లో ఆ ప్రయోగం విఫలమైంది. 2023 జులైలోనూ జపాన్ ఏరోస్పేస్ సంస్థ అభివృద్ధి చేసిన ఎప్సిలాన్ రాకెట్ ఇంజిన్ పరీక్షల సమయంలోనే పేలిపోయింది.